# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, ఫిబ్రవరి 24, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- II నంబరు -- 2

శక సంవత్సరము - 1926, ఫాల్గుణం - 5

**THURSDAY, THE 24th FEBRUARY, 2005**

**12 L.A. III S. VOL-- II No. - 2**

**5 - Phalgun , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్<br>శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( మూడవ సమావేశము : ఎనిమిదవ రోజు )
గురువారము, ఫిబ్రవరి 24, 2005
సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

24-2-2005

విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. ప్రకటన

జనరల్ పర్పస్ కమిటీ సభ్యుల ఎంపిక

4. 3o4వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

శ్రీ పరిటాల రవీంద్ర హత్య అనంతరం జరిగిన ప్రభుత్వ ప్రైవేటు ఆస్థుల విధ్వంసం గురించి

(కొనసాగింపు)

5. హోం శాఖ వివరణ

నల్గొండ జిల్లా, పనగల్ గ్రామంలో అలకుంట్ల అరుణ ఆత్మహత్య గురించి

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: I have received Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and others regarding suicide of a dalith girl due to harassment of Excise officials in Panagal Village, Nalgonda District and it is disallowed.

The Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding harassment of innocent people by Excise officials in the name of raids leading to suicide of an innocent girl in Nalgonda District on 23.02.2005 is disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding suicide of Kumari Aruna, a student of 9th Class in Panagal Village of Nalgonda District on 23.02.2005 due to harassment and misbehavior of Excise officials is disallowed.

The Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding scarcity of drinking water in all villages of Metpalli Constituency is disallowed.

We will go to Question-Hour.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): సార్, దళిత అమ్మాయి సార్. చనిపోయింది సార్.

మిస్టర్ స్పీకర్: అవునండీ. అది ఇంపార్టెంటే!

శ్రీ నోముల నర్సింహయ్య: సార్, సార్ ..

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): దయచేసి, స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

MR. SPEAKER: You can come in a different form. We will examine. Please resume your seat.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): పదిహేను సంవత్సరాల బాలిక అధ్యక్షా! ఎక్సైజ్ అధికారులు మానసిక వేధింపులకు గురి చేశారు.

MR. SPEAKER: Yes. It is important. I will ask the Minister for Legislative Affairs.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నిన్న నల్గొండలో జరిగినటువంటి సంఘటన చాలా దారుణమైన సంఘటన. గవర్నమెంట్ కూడా చాలా సీరియస్‌గా ఆలోచిస్తుంది. మేము కూడా సమాధానం తెప్పించుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. క్వశ్చన్ అవర్ అయిన తరువాత హోమ్ మినిస్టర్ గారి పర్మిషన్ తీసుకొని .. he will make a statement.

శ్రీ నోముల నర్సింహయ్య: ఎక్స్‌గ్రేషియా కొంత ఇవ్వండి.

MR. SPEAKER: The Government has agreed to make a statement. We go into the Question-Hour. Now. Q.No. 2211

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### అసంఘటిత కార్మికవర్గం క్రిందకు ఆటోరిక్షా వర్కర్లు

ప్రశ్న నెం.51(2211)

Sri M.A. Gafoor (Kurnool), J. Ranga Reddy (Miryalguda), Nomula Narasimhaiah, P. Ramaiah(Nidumolu), T. Veerabhadram (Khammam), Sunnam Rajaiah(Bhadrachalam), K. Lashmana Murthy(Nagur), M. Narsimha (Ibrahimpatnam), K. Venkatanarasaiah(Madhira) - Will the Miniser for Labour and Employment be pleased to state:

a) Whether there is any proposal to bring the auto-rickshaw workers within the purview of all enactments made for unorganized workers and extend all the benefits as in Kerala and Tamil Nadu; and
b) If so, the details thereof?

**MINISTER FOR LABOUR AND EMPLOYMENT (SRI G. VINOD):**

a) No, Sir
b) Does not arise.

శ్రీ ఎం.ఎ. గఫూర్: అధ్యక్షా, కొత్త ప్రభుత్వ వాతావరణంలో మార్పు వస్తుందని, ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ప్రజలు నమ్మారు. ఇప్పుడు నెగటీవ్ ఆన్సర్ చూసిన తరువాత ఏ రాజ్యంలో ఉన్నామని అనుకోవాలో! ఎందుకంటే, పోయిన ప్రభుత్వం కార్మికుల పట్ల సానుభూతి చూపలేదని మేము బయట ఆందోళన చేసాము. ఆటో వర్కర్స్ ఈ రాష్ట్రంలో 5 లక్షల మంది ఉన్నారు. మనము వారికి ఎంప్లాయిమెంట్ క్రియేట్ చెయ్యలేకపోతున్నాము. స్వయం ఉపాధి పథకాల్లో చాలా మంది ఈ వృత్తిలో పనిచేస్తున్నారు. పి.జి చదివి, ఆటో డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. పి.జి. చదివినా కూడా ఉద్యోగాలు లేకుండా ఉన్నారు. పేదరికం వల్ల స్వంత ఆటోలు పెట్టుకోలేకపోతున్నారు. మినిమమ్ వేజెస్ క్వశ్చన్ అయితే అరైజ్ కాదు, అది మేము అడగడం లేదు. ఎందుకంటే, ఎంప్లాయి, ఎంప్లాయర్ రిలేషన్ లేదు. ప్రభుత్వాన్ని మేము ఏమి అడుగుతున్నామంటే, వాళ్ల జీవితాలకు సంబంధించి, ఏదైనా మనం తోడ్పడే పద్ధతిలో చర్యతీసుకోవాలి. ఎందుకంటే యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. చాలా మంది చనిపోతున్నారు. 5 లక్షల మంది లారీలు, ట్రాలీస్‌లలో పనిచేసే వృత్తిలో ఉన్నారు. ఇది చాలా ప్రమాదకరమైన వృత్తి . చాలా యాక్సిడెంట్స్ అయి కాళ్లు, చేతులు పోతున్నాయి. ఎంతో మంది మనుష్యులు చనిపోతున్నారు. అటువంటి వాళ్లకు ప్రమాద బీమా చేయించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఇరవై, ముప్పై సంవత్సరాలు ఈ వృత్తిలో ఉండి, రిటైర్డ్ అయిన తరువాత .. కొంత డబ్బు సంపాదించుకున్న వాళ్ల పని పరవా లేదు. సంపాదించుకోలేని వాళ్లు, చాలా దయనీయ పరిస్థితులలో ఉన్నారు. వాళ్లకు సాంఘిక బీమా కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. తమిళనాడు గవర్నమెంట్ కమ్యూనిస్ట్ గవర్నమెంట్ కాదు. ఈ ఆటో వర్కర్స్ సంక్షేమం కోసం తమిళ నాడు ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన స్కీమ్ పెట్టింది. ఆటో వర్కర్ కొంత షేర్ చేసుకుంటాడు, యజమాని కొంత షేర్ చేసుకుంటాడు అదే విధంగా గవర్నమెంట్ కూడా కొంత షేర్ చేసుకుంటుంది. కేరళలో కూడా ఇదే స్కీమ్ ఉంది. పదిహేను లక్షల మంది వర్కర్స్‌కి సంబంధించిన విషయం ఇది. ప్రభుత్వం పాజిటివ్‌గా ఉంటే మేము మాట్లాడే అవకాశం లేకపోయేది. ప్రభుత్వం చేతులు ముడుచుకొని కూర్చుంటే ఎట్లా ? పదిహేను లక్షల మందికి సంబంధించి, లేదు, ఉత్పన్నం కాదంటే ఎట్లా? వీరు చాలా ప్రమాదకరమైన వృత్తులలో ఉన్నారు, సమాజానికి సేవ చేస్తున్నారు. వాళ్లకు ఉద్యోగాలు మనం ఇవ్వలేకపోతున్నాము. అటువంటి వాళ్లకు ఒక సంక్షేమ స్కీమ్ తయారుచేద్దాము. టాక్సెస్‌లో, టాక్సేషన్ పేరుతో వందల రూపాయలు ప్రతి ఆటో డ్రైవర్ చెల్లిస్తున్నాడు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడర కోసం రు. 450 /- చెలిస్తున్నాడు. అదే విధంగా సి సర్టిఫికెట్స్ కోసం, పర్మిట్స్ కోసం ఇంత డబ్బు వారి నుండి తిసుకుంటున్నప్పుడు దాంట్లో నుండి కొంత షేర్ చెయ్యండి. పదిహేను లక్షల మంది వర్కర్స్‌ని ఆదుకోడం కోసం మంచి సందేశం పంపించండి. దీనికి ప్రభుత్వం నుండి భారం పడదు. ఆల్‌రెడీ జనశ్రీ బీమా యోజన పథకం పోయిన ప్రభుత్వం ఎలక్షన్స్ కోసం పెట్టింది. ఎలక్షన్స్ అయిపోయాయి, డిస్ కంటిన్యూ అయ్యింది. ఎలక్షన్స్ వచ్చినప్పుడు స్కీమ్ ప్రకటించింది. ఒక పర్మినెంట్ స్కీమ్ పెట్టండి. Whether the Government headed by the Congress Party or the Government headed by Telugu Desam Party or any other Government. వీరికి ఎలాంటి చట్టబద్ధమైన రక్షణ లేదు. ఇ.ఎస్.ఐ, పి.ఎఫ్ ఏమి లేవు. పట్టించుకునే నాథుడు లేడు. అటువంటి

కార్మికుల కోసం దయచేసి, ప్రభుత్వం స్పందించాలి. తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో ఎటువంటి స్కీమ్స్ ఉన్నాయో స్టడీ చెయ్యండి. గవర్నమెంట్ నుండి కొంత షేర్ చెయ్యాలని, పాజిటీవ్‌గా స్పందించాలని కోరుతున్నాను.

SRI G. VINOD: Sir, there is insurance scheme for auto drivers already established. ఒక లక్ష మంది ఆల్‌రెడీ రిజిస్టర్డ్ అయి ఉన్నారు. ఆటో రిక్షా డ్రైవర్స్‌కు ఈ ఇన్సూరెన్స్ స్కీమ్ ఆల్‌రెడీ అడాప్ట్ అవుతోంది. It is under practice in Andhra Pradesh. కేరళ, తమిళనాడు రాష్ట్రాల నుండి మీరు చెప్పిన ప్రకారం .. ఇది వాళ్లను అన్ ఆర్గనైజ్డ్ లేబర్‌గా ... అడాప్ట్ చేసేది కూడా .. We are trying to put auto drivers in unorganized sector. ఒక యాక్ట్ కూడా the Central Government is considering it and it is under review. ఇప్పుడు ప్రస్తుతానికి ఒక లక్ష మందికి ఇన్సూరెన్స్ స్కీమ్ already in use. స్కాలర్‌షిప్స్ కూడా ఇస్తున్నారు, ఇన్సూరెన్స్ బెనిఫిట్స్ ఇస్తున్నారు. ఇంకా రిజిస్టర్ అయిన ఆటో రిక్షా డ్రైవర్స్ లక్ష మంది ఉన్నారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, ఇది ఆటో డ్రైవర్స్‌కు సంబంధించి ప్రశ్న. అన్ ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో వాళ్లను చేరుస్తారా అంటే, చేర్చమని మినిస్టర్ గారు జవాబు ఇవ్వడం జరిగింది. చేర్చిన దాని వల్ల గవర్నమెంట్ మీద భారం పడుతుందా? ఎక్స్‌ట్రా పేమెంట్ చేయవలసి వస్తుందా? లక్ష మందికి ఇన్సూరెన్స్ అన్నారు,ఏమి ఇన్సూరెన్స్ ఇస్తున్నారు? ఏ బెనిఫిట్స్ ఇస్తున్నారు? స్కాలర్‌షిప్స్ అన్నారు, ఏ ఫండ్స్ నుండి ఇస్తున్నారు? ఆటోలు నడిపించే కార్మికుల జీవితాలు చాలా అయోమయంగా ఉన్నాయి. ఆటోలు ఎక్కినప్పుడు రాత్రి పూట తీసుకెళ్లి, అద్దె అడిగితే వాళ్లను కొట్టి చంపేసిన రోజులున్నాయి. వాళ్లకు సెక్యూరిటీ లేదు. ఇప్పుడు 7 సీటర్స్‌ను బ్యాన్ చేశారు. ఈరోజుల్లో ఉద్యోగాలు దొరకడం చాలా కష్టంగా ఉంది. స్వంత డబ్బు పెట్టి, లోన్లు తీసుకొచ్చి ఆటోలు నడిపిస్తామంటే, ఎలవ్ చెయ్యకపోతే ఎట్లా? కాబట్టి కొన్ని రెస్ట్రిక్షన్స్ తగ్గించాలని కోరుతున్నాను. బస్సులకన్నా ఎక్కువ 7 సీటర్స్ ఉండి ప్రజలను తీసుకొస్తున్నారు.

ఉ.8.40

మరి వారు ప్రజలకు ఈజీగా ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పిస్తున్నారు. కాబట్టి నేను మనవి చేసేదేమిటంటే అసంఘటిత కార్మికుల్లో వారిని కూడా చేరిస్తే, ప్రభుత్వం మీద ఏదైనా అదనంగా భారం పడుతుందా? భారం పడకపోయినట్లయితే, ఎందుకు వారిని చేర్చడం లేదు అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ షేక్ నాజర్ వలీ (విజయవాడ పశ్చిమ) : అధ్యక్షా, అనేక లక్షల మంది ఆటో కార్మికులు ప్రభుత్వం మీద ఆధారపడకుండా స్వయంగా బ్రతుకుతున్నారు. కాబట్టి వారికి అనేక రాయితీలు కల్పించవలసిన అవసరం ఉంది. విజయవాడ, హైదరాబాద్ నగరాల్లో అనేక పద్ధతుల్లో ఆటో డ్రైవర్ల జరిమానాలు కడుతున్నారు. ఆ రూపంలో ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు వస్తున్నాయి. కాబట్టి అందులో నుండే కొంత మొత్తాన్ని ప్రభుత్వం లైఫ్ ఇన్స్యూరెన్స్ స్కీమ్ కింద వారందరినీ కవర్ చేసి, వారికి రక్షణ చర్యలు చేపట్టాలి. ఇటువంటి స్కీమ్‌ను అమలుచేస్తున్న తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు మన అధికారుల బృందాన్ని పంపించి, సర్వే చేయించి, మన రాష్ట్రంలోని ఆటో కార్మికులకు కూడా అటువంటి పథకం వర్తింప చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పేర్ని వెంకట రామయ్య (బందరు) : అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో రెండు లక్షల మంది రిక్షా కార్మికులకు, ఆటో కార్మికులకు ఇన్స్యూరెన్స్ స్కీమ్ అమలుచేశారు. అది మొన్న పదో నెలతో అయిపోయింది. దానిని రెన్యూవల్ చేయమని ఇప్పటికే గౌ.ముఖ్యమంత్రిగారిని కోరాము. వారు దానికి అంగీకరించారు. దయచేసి ఏ నెల నుండి రెన్యూవల్ చేస్తారో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) : సార్, గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఉన్నటువంటి రిక్షా కార్మికులందరికీ ప్రత్యేకంగా ఒక బీమా పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడు 15 లక్షల మంది ఆటో కార్మికులు ఉంటే, వారిలో ఒక లక్ష మందికే చేస్తున్నామని మంత్రిగారు చెపుతున్నారు. దీనిని అందరికీ వర్తింప చేయడానికి ఒక ప్రత్యేక బీమా పథకం ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. రెండవది, చాలా మంది నిరుద్యోగ యువకులు ఆటోల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, ఎన్.హెచ్.5 మీద ఆటోలను తిప్పడాన్ని నిషేధించింది. దీనిని ఆసరాగా తీసుకుని పోలీసులు ఎన్.హెచ్. మీద ఆటోలను నడిపే వారిని చాలా వేధింపులకు గురి చేస్తున్నారు. కాబట్టి ఎన్.హెచ్. మీద ఆటోలను తిప్పుకునే అవకాశాన్ని కల్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, అసంఘటిత కార్మికులు అయిన ఆటో డ్రైవర్లు, రిక్షా నడిపే వారు, క్లీనర్లు, డ్రైవర్లు అనేక మంది ప్రమాదాలకు గురయి, చనిపోతున్నారు. వీరిలో ఎక్కువగా చాల మంది నిరుపేదలు, గిరిజనులు, దళిత, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు. మొన్ననే నా నియోజకవర్గంలోని మోతుగూడెంకు చెందిన ఒక లారీ డ్రైవరు, క్లీనర్ ప్రమాదంలో చనిపోయారు. వారికి ఇంతవరకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదు. కాబట్టి రాష్ట్రంలో అసంఘటిత రంగంలో ఉన్న ఆటో డ్రైవర్లును, రిక్షా కార్మికులను కూడా ఇన్స్యూరెన్స్ స్కీమ్ కింద చేరుస్తారా లేదా?

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజున ఆటోరిక్షా కార్మికులు చాలా దయనీయమైన పరిస్థితుల్లో ఉన్నారు. ప్రతి వారం పెట్రోల్ ధరలు పెంచడం వల్ల గాని, పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు వారిని అనేక రకాలుగా వేధింపులకు గురి చేయడం వల్ల కాని జరిమానాలు కట్టడం వల్ల కాని, ఆటో రెంట్ కట్టిన తరువాత సాయంత్రానికి ఇంటికి వస్తే తాను సంపాదించిన దాంట్లో ఏ మాత్రం మిగలక, కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితులో ఉన్నారు. ఇప్పుడే మంత్రిగారు చెప్పారు. రిక్షా కార్మికులను ఇన్స్యూరెన్స్ స్కీమ్ పరిధిలోకి తీసుకుని వచ్చామన్నారు. దయచేసి ఆటో కార్మికులను కూడా అసంఘటిత కార్మికుల పరిధిలోకి తీసుకొని వచ్చి, వెల్ఫేర్ యాక్టివిటీస్ తీసుకోవలసిన అవసరం ఉందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ.పి.రామయ్య : సార్, ప్రభుత్వంలో ఉన్నవారు ఎప్పుడు మాట్లాడినా హ్యూమన్ ఫేస్ అంటున్నారండీ ! హ్యూమన్ ఫేస్ ఎవరి కోసమండీ? కనీసం ఆటో రిక్షా కార్మికులపైన అయినా దృష్టి సారించవలసిన అవసరం ఉంది. హ్యూమన్ ఫేస్ చూపించవలసింది అట్టడుగున ఉన్న ఈ ఆటో , రిక్షా కార్మికులకే నండీ. అందుకే వారి పట్ల హ్యూమన్ ఫేస్ చేసి, కొన్ని రాయితీలు ఏమైనా ఇస్తారా లేదా? నేను ఈ మధ్య శ్రీకాకుళం జిల్లా పర్యటించాను. ఆటో కార్మికులు ఒక మాట చెప్పారు. నేషనల్ హైవే మీద వారిని పర్మిట్ చేయడం లేదని, వెళ్లితే తమ మీద కేసులు పెడుతున్నారని చెప్పారు. తామంతా ఎస్.సి., బి.సి. కార్పోరేషన్ల నుండి అప్పులు తీసుకుని ఆటోలు కొనుక్కొన్నామని, ఇప్పుడు నేషనల్ హైవే మీద తిప్పవద్దంటే తాము ఎట్లా అప్పులు తీర్చాలి, ఎట్లా కుటుంబాల్ని పోషించాలని అడిగారు. ఎన్.హెచ్. మీద పోకపోతే ఎట్లాండీ? నేషనల్ హైవే మీద ఒక గ్రామానికి మరో గ్రామానికి రెండేసి కిలో మీటర్ల దూరం ఉంటుంది. అటువంటప్పుడు ప్రజలు ఎట్లా వెళ్లాలి? ఆటోలు కూడా ఒక ఊరులోనే తిప్పితే ఆదాయం ఎట్లా వస్తుందండీ? కాబట్టి అటువంటి ఉత్తర్వులు ఏమైనా ఉంటే వాటిని రద్దు చేయవలసిందిగా కోరుతున్నాను. ఎన్.హెచ్. మీద ఆటోలు తిప్పుకునే అవకాశం కల్పిస్తారా లేదా మంత్రిగారు చెప్పాలి.

శ్రీ జి. వినోద్ : సార్, సభ్యులు చెప్పిన దాంట్లో కొన్ని వ్యాలీడ్ పాయింట్స్ ఉన్నాయి. There is certainly deep concern for this. Auto-rickshaw and rickshwa pullers వాళ్ల కోసం ప్రత్యేకంగా ఒక ఇన్స్యూరెన్స్ స్కీమ్ is already there and it is valid upto September, 2005 and there is no break. .దీంట్లో బ్రేక్ ఏమీ లేదు. ఆటో కార్మికులకు కూడా సోషల్ సెక్యూరిటీ యాక్టను వర్తింప చేసే విషయం సీరియస్ కన్సిడరేషన్‌లో ఉంది. ఈ విషయంలో సెంట్రల్ గవర్నమెంట్‌కు కూడా వ్రాశాము. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో అడాప్ట్ చేస్తున్న సోషల్ సెక్యూరిటీ మెజర్స్‌ను మనం కూడా అమలు చేయాలనే కార్యక్రమం పెట్టుకున్నాము. కొంత మందికి స్కాలర్‌షిప్స్ చెల్లించాము. ఇది దాదాపు రూ. 44 లక్షలు to the children of auto-rickshaw drivers. అదే విధంగా ఇన్స్యూరెన్స్ స్కీమ్‌లో డెత్ క్లెయిమ్స్ కింద దాదాపు 65 లక్షల రూ.లను మేము ఆల్‌రెడీ చెల్లించాము. ఇక్కడ ఉన్న ఇన్స్యూరెన్స్ స్కీమ్ కింద 2005 సం.లో మేము 50 లక్షల రూ.లు ఇప్పటికే చెల్లించాము. అదే విధంగా సోషల్ సెక్యూరిటీ ఇన్స్యూరెన్స్ స్కీమ్ మరియు ఎల్.ఐ.సి. కింద జనశ్రీ బీమా యోజన కింద దాదాపు రెండు కోట్ల రూ.లను ప్రభుత్వం ఖర్చు చేసింది. It is under active use.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : మేము అడుగుతున్నది ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో ఉన్న వర్కర్స్‌కు కొన్ని రైట్స్ ఉన్నాయి. అయితే ఆటో వర్కర్స్‌కు కాని, డ్రైవర్లుకు కాని అటువంటి స్కీమ్స్ కాని, చట్టాలు కాని అమలు కావడం లేదు. కాబట్టి, తమిళనాడు, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలు మానవత్వంతో వారు స్పందించి, లక్షలాది మంది కార్మికులను కవర్ చేస్తూ కొన్ని స్కీమ్‌లను తయారుచేశారు. మేము అడుగుతున్నది ఏమిటంటే, అటువంటి స్కీమ్‌లనే ఈ రాష్ట్రంలో కూడా ఇంప్లిమెంట్ చేస్తారా లేదా? అని. ఎలక్షన్ టైమ్‌లో జనశ్రీ బీమా పథకం పెట్టారు. అది ఈ గవర్నమెంట్ పెట్టిందా చెప్పమనండి. ఎవరు పెట్టారు? పోయిన గవర్నమెంట్ పెట్టింది. అది కంటిన్యూ అవుతున్నది. సెప్టెంబరు 2005 వరకు కంటిన్యూ అవుతుంది. దాని తరువాత కూడా అది కంటిన్యూ అవుతుందో లేదో గ్యారంటీ లేదు. మేము ఏమడుగుతున్నామంటే, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో మాదిరిగా చేయండి. దీని వల్ల గవర్నమెంట్‌కు ఎక్కువ బర్డన్ పడదు. ఎందుకంటే ఇందులో వర్కర్ కొంత షేర్ చేసుకుంటాడు, ఓనర్ కొంత షేర్ చేసుకుంటాడు, గవర్నమెంట్ కొంత షేర్ చేసుకుంటుంది. కాబట్టి ఆటో కార్మికులు సోషల్ సెక్యూరిటీ యాక్ట్ కింద కవర్ అయ్యేటట్లు చూడమని కోరుతున్నాము. అది తప్పించి, మినిస్టర్‌గారు మేము స్కాలర్‌షిప్స్ ఇచ్చాము, అది చేశాము, ఇది చేశామని చెపుతున్నారు.

శ్రీ జి. వినోద్ : గౌరవ సభ్యులు చెప్పినట్లుగా We are taking decision to put auto drivers in the scheme. స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేసేందుకు మేము ఒక కార్యక్రమం పెట్టుకున్నాము. It is in pipeline. రెండు, మూడు నెలలో వస్తుంది. తమిళనాడు, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలతో మేము మాట్లాడాము. ఆటో కార్మికులను కూడా ఆటోమేటిక్‌గా ఈ స్కీమ్ కింద కవర్ చేయాలనే కార్యక్రమాన్ని పెట్టుకున్నాము.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : సార్ నేను అడిగిన దానికి జవాబు రాలేదు.

మిస్టర్ స్పీకర్ : ఆల్‌రెడీ 20 నిమిషాలయిపోయింది. కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇవ్వాళ క్వశ్చన్ అవర్‌కు శుభదినం. అందుకోసం మైక్ కాస్త ఇబ్బంది పడుతున్నది. అంతకంటే ఏమి లేదు. అధ్యక్షా, మంత్రిగారి సమాధానం మంచిగా ఉంటుందని ఆలోచించాము. కాని ఆకుకు అందక, పోకకు పొందకుండా, ఎటూ కాకుండా ఉంది ఆన్సర్. నేను తమరి ద్వారా కోరేది, ఇది కేవలం మంత్రిగారికి ఒక్కరికే సంబంధించిన అంశం కాదు, కొత్తగా వచ్చిన మొత్తం ప్రభుత్వం ఆలోచించవలసిన సంక్షేమ కార్యక్రమానికి సంబంధించిన అంశం.

ఎన్.హెచ్. మీద ఆటోలు తిప్పడం వల్ల ఆర్‌టిసి యొక్క ఆక్యుపేషన్ రేషియా తగ్గిపోతుంది అన్నది ఒక పాయింట్. నేను అనేది తమరి ద్వారా అడుగుతున్నది, పెద్దలకు సంబంధించి ఎన్ని బస్సులు నడుస్తున్నాయండీ? ఎంత ఆక్యుపేషన్ రేషియో నాశనం అవుతున్నదండీ? ఆర్‌టిసి ఎంత నాశనం అవుతున్నదండీ? అంటే పెద్దల్ని అలా చేస్తారా, చిన్న వాళ్లను ప్రక్కన పెడతారా? ఈ స్కీమ్ కింద మీరు డబ్బుల్ని పెట్టనక్కర్లేదు. ఆటో డ్రైవరు వడ్డీలు కడుతున్నాడు. అదే మాదిరిగా కొంత ఎంప్లాయిమెంట్ సంపాదించుకుంటున్నాడు. జరిమానా రూపంలో ప్రభుత్వానికి డబ్బులు కడుతున్నాడు. అనేక రకాలైన లంచాలు ఇస్తున్నాడు. ఆ డబ్బు ఎంతో లెక్క తీసి, కనీసం వారి షేర్ అయినా వారికి ఇవ్వండి. మన ప్రభుత్వం నుండి ఇచ్చే అవసరం లేదు. మనం వారిని కొల్లగొట్టి తినడం కుదరదు. గత ప్రభుత్వానికి ఆ రోజులు వచ్చాయి కాబట్టి వారు చేశారు. వారు ఎంతసేపూ ప్రపంచబ్యాంక్ జపమే చేశారు. వారిది దేనా కాదు లేనా . కాని మీరు దేనా అనే పద్ధతిలో అధికారంలోకి వచ్చారు కాబట్టి లేనా అంటే కుదరదు. రెండవది, ఆటో డ్రైవర్లకు, కార్మికులకు కనీస భద్రత, ఇన్స్యూరెన్స్, ఇండ్ల స్థలాలు, కార్డులు, పి.ఎఫ్. మొదలైన వాటిని, తమిళనాడు, కేరళ రాష్ట్రాలు ఏ విధంగా అయితే ఇస్తున్నాయో, ఆ ప్రకారం ఈ అసంఘటిత కార్మికులకు కూడా ఒక చట్టాన్ని ప్రత్యేకంగా తీసుకుని వచ్చి, వారిని అందులో చేరిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. గత ప్రభుత్వానికి అయితే కొన్ని conditionalities ఉన్నాయి, వారు ఆ దిశగా పోలేదు. మీకు కూడా అటువంటి conditionalities ఉంటే పోకండీ, లేకపోతే ముందుకు రండి.

ఉ.8.50

శ్రీ పి. జనార్దన రెడ్డి : ఆటో వాళ్లను అసంఘటిత కార్మికుల జాబితాలో చేర్చినట్లయితే ప్రభుత్వం మీద భారం పడదు. యజమాని పి.ఎఫ్. కొంత కడతారు, ఆటో డ్రైవర్ కొంత కడతాడు. ట్యాక్స్ కడతాడు. అన్నీ కడతాడు. అన్నీ కట్టిన తరువాత కూడా అతని లైఫ్ డేంజర్‌గానే ఉంటుంది. రాత్రిపూట వారిని ఎక్కడకో తీసుకునిపోతున్నారు, చంపుతున్నారు. యాక్సిడెంట్‌లో కూడా చనిపోతుంటారు. కాబట్టి నేను మనవి చేసేదేమిటంటే, వారిని కూడా సోషల్ సెక్యూరిటీ యాక్ట్ కిందకు తీసుకుని వస్తారా లేదా? మినిస్టర్‌గారు స్కాలర్‌షిప్స్ ఇచ్చామని చెప్పారు. వాటిని ఏ సంవత్సరంలో శాంక్షన్ చేశారో చెప్పమనండి. ప్రస్తుతం ఏమి చేస్తున్నారో చెప్పమనండి.

శ్రీ జి. వినోద్ : సోషల్ సెక్యూరిటీ స్కీమ్ అన్నది ప్రత్యేకంగాit is for the benefit of auto workers and rickshaw pullers. అనార్గనైజ్డ్ సెక్టార్‌లోని ఈ కార్మికుల నుండి , నరసింహయ్యగారు చెప్పినట్లుగా, టాక్స్ వసూలు చేస్తున్నాము, కాబట్టి వారి కొరకు వెల్ఫేర్ స్కీమ్‌ను ఒక దానిని ఆల్‌రెడీ ప్రపోజ్ చేశాము. Already we want to adopt it. తమిళనాడు బోర్డులో Welfare Board is literally handling. Andhra Pradesh is taking certain suggestions from these two Governments. ఈ రెండింటి నుండి తీసుకుని ఈ స్కీమ్‌ను త్వరగా అమలు చేయాలనే కార్యక్రమాన్ని పెట్టుకున్నాము. జనార్దనరెడ్డిగారు స్కాలర్‌షిప్స్ ఎప్పుడు ఇచ్చారు అని అడిగారు. 2003-04 సంవత్సరంలో ఇచ్చాము. ఈ సంవత్సరంలో కూడా they are doing it in 2004-05. There is a Budget provision. Almost about Rs.1.32 crores is available for scholarships to be given for the children of auto workers and rickshaw pullers.

MR.SPEAKER: Question No.2111 has been postponed at the request of the member.

## బషీర్‌బాగ్ జి.ఎం.సి. ప్రాంగణంలో వాణిజ్య సముదాయం

**ప్రశ్న నెం.53(2039)**

శ్రీ జి. కిషన్ రెడ్డి – గౌ. ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ)గాంధీ వైద్యకళాశాలను హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ నుండి సికింద్రాబాదులోని గాంధీ ఆసుపత్రి ఆవరణకు మార్చిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, బషీర్‌బాగ్‌లోని ఆవరణను ఏ ప్రయోజనం కోసం ఉపయోగించడమవుతుంది?

(ఇ) సదరు ఆవరణలో కమర్షియల్ కాంప్లెక్‌ను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**ముఖ్యమంత్రి తరఫున ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య):**

(అ)అవునండీ.

(ఆ)(ఇ) ఆ స్థలాన్ని అభివృద్ధి పరచేందుకు విధి విధానాలను రూపొందించడానికి గాను పర్యాటక శాఖ కార్యదర్శి అధ్యక్షతన ఒక కమిటిని ఏర్పాటు చేయడమయింది. ఆ నివేదిక ఇంకా అందవలసి ఉంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, గాంధీ మెడికల్ కాలేజ్‌ను బషీర్‌బాగ్ నుండి షిఫ్ట్ చేశారు. ఆ స్థలాన్ని టూరిజం డిపార్టుమెంట్ తరఫున మాల్స్ కట్టేందుకు, షాపింగు కాంప్లెక్స్ కట్టేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా తెలుస్తున్నది. ఈ రోజున హైదరాబాద్‌లో ఇప్పటికే విపరీతంగా మాల్స్ వస్తున్నాయి. విపరీతంగా అనేక రకాలైన షాపింగ్ కాంప్లెక్సులు వస్తున్నాయి. అడుగు తీస్తే అడుగు వేయడానికి వీల్లేని విధంగా హైదరాబాద్‌లో ఇప్పటికే ట్రాఫిక్ ఇబ్బందులున్నాయి. పెద్ద పెద్ద కార్లు హైదరాబాద్‌కు వచ్చి పడుతున్నాయి. పొల్యూషన్ కంట్రోల్ చేయలేని పరిస్థితిలో ఉన్నాము. ఇటీవలనే హోమ్ మినిస్టర్ కూడా హైదరాబాద్ నగర ట్రాఫిక్ విషయంలో ప్రత్యేకంగా ఒక సమావేశాన్ని నిర్వహించి, చర్చించారు. అటువంటి సమయంలో ఇప్పుడు బషీర్‌బాగ్‌లోని ఆ అయిదు ఎకరాల స్థలంలో టూరిజం శాఖ తరఫున షాపింగ్ కాంప్లెక్స్ కట్టినట్లయితే ట్రాఫిక్ రద్దీ మరీ పెరిగిపోతుంది. మరో ప్రక్క హైదరాబాద్ సిటీకి సంబంధించి, స్టేట్‌కు సంబంధించినవి కాకుండా, 25 ప్రభుత్వ కార్యాలయాలను ప్రయివేట్ బిల్డింగుల్లో పెట్టి, నెలకు 30 లక్షల రూ.లను రెంట్ కింద కడుతున్నారు. అటువంటప్పుడు ఈ ప్రభుత్వ కార్యాలయాలనే పాత గాంధీ మెడికల్ కాలేజీలో అకామడేట్ చేసినట్లయితే ప్రస్తుతం చెల్లిస్తున్న రెంట్ ప్రభుత్వానికి మిగిలిపోతుంది కదా ! ప్రభుత్వ కార్యాలయాలను ప్రయివేట్ బిల్డింగుల్లో ఉంచి, మరో ప్రక్క ప్రభుత్వ స్థలాన్ని అమ్మడం ఎంతవరకు సమంజసం? కాబట్టి అక్కడ ఉన్న బిల్డింగ్‌ను కూలగొట్టి, షాపింగ్ కాంప్లెక్స్ కట్టడం సమంజసం కాదు.

హైదరాబాద్ జిల్లా కలెక్టరు కార్యాలయం ఆబిడ్స్‌లో ఉంది. అక్కడ వన్ వే ఉంది. ఆ కార్యాలయం చాలా ఇరుకైన బిల్డింగులో ఉంది. పట్టుమని పది కార్లు కూడా అక్కడ పట్టవు. ఎప్పుడైనా డిడిఆర్‌సి మీటింగ్ కాని, ప్రజలు ఆందోళన కార్యక్రమాలు చేసినపుడు కాని చాలా ఇబ్బందిగా ఉంటున్నది. మేము ఇంతకు ముందు, పార్లమెంట్ సభ్యులతో కలిసి గౌ.ముఖ్యమంత్రి గారి దృష్టికి ఈ విషయాన్నీ తీసుకుని వెళ్లాము. అనంతపురం, గుంటూరు జిల్లాల కలెక్టరు కార్యాలయాలు ఈ రోజున చాలా మంచిగా కట్టారు. మా దురదృష్టం ఏమిటో హైదరాబాద్ రాజధాని అయిన ఆ జిల్లా కలెక్టరు కార్యాలయమే చాలా ఇరుకైన ప్రాంగణంలో నిర్వహించబడుతున్నది. కాబట్టి జిల్లా కలెక్టరు కార్యాలయంతోపాటు, సిటీకి సంబంధించిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలను బషీర్‌బాగ్‌లోని గాంధీ మెడికల్ కాలేజ్ ఆవరణలోకి షిఫ్ట్ చేస్తే బాగుంటుంది. ఆ బిల్డింగ్‌కు కోటి రూపాయలు

వెచ్చించి రెన్నోవేషన్ చేయించినట్లయితే చాలా కార్యాలయాలను అందులోకి షిఫ్ట్ చేయవచ్చు. ఇప్పుడున్న కలెక్టరు కార్యాలయం బిల్డింగ్‌ను అమ్ముకోండి, మాకేమి అభ్యంతరం లేదు, కాని విశాలమైన మెడికల్ కాలేజీ బిల్డింగ్‌ను పడగొట్టి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ఆబిడ్స్‌లో ఉన్న కలెక్టరు కార్యాలయంతోపాటు, అందులో ఉన్న అనేక సంక్షేమ కార్యాలయాలు చాలా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో నిర్వహించబడుతున్నాయి. అందువల్ల బషీర్‌బాగ్‌లో ఉన్న మెడికల్ కాలేజ్ బిల్డింగ్‌లోకి వాటిని షిఫ్ట్ చేస్తే బాగుంటుంది. ఎందుకంటే అక్కడ సుమారు అయిదు ఎకరాల స్థలం ఉంది. అనేక జిల్లాల్లో కలెక్టరు కార్యాలయాల సముదాయాలు చాల విశాలంగా నిర్మించారు. కాని రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ జిల్లా కలెక్టరు కార్యాలయం మాత్రం ఏ మాత్రం అనుకూలంగా లేదు. కాబట్టి ప్రభుత్వం ఆ వైపు ఆలోచన చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

డా. కె. నగేష్ (ఆలేరు): అధ్యక్షా, మంచి ప్రపోజల్ పెట్టారు. అయితే ఇక్కడ మా స్వార్థం కొంత ఉంది. గాంధీ మెడికల్ కాలేజీను షిఫ్ట్ చేశారు. అయితే మెడికల్ యూనివర్సిటీ విజయవాడలో ఉంది, వాళ్ల డిపార్టుమెంట్ ఒకటి ఇక్కడ ఒక చిన్న రూమ్‌లో నిర్వహించబడుతున్నది. ఎటూ మెడికల్ కాలేజ్ అక్కడి నుండి షిఫ్ట్ చేయబడింది కాబట్టి మెడికల్ యూనివర్సిటీకి అనుబంధమైన స్ట్రక్చర్స్‌ను అక్కడ ఏర్పాటు చేసినట్లయితే మెడికల్ డిపార్టుమెంట్‌కు అనుకూలంగా ఉంటుంది. ఇక్కడే ఆలోపతి, హోమియోపతి, యునాని మొదలైన అన్ని సిస్టమ్స్ ఉన్నాయి కాబట్టి, బషీర్‌బాగ్‌లో వాటికి సంబంధించిన స్ట్రక్చర్స్‌ను నిర్మించేందుకు ఆ స్థలాన్ని మెడికల్ డిపార్టుమెంట్‌కు ఇస్తే బాగుంటుంది.
ఉ. 9.00

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, వారు చెప్పినట్లుగా 4 ఎకరాల 91 సెంట్ల విస్తీర్ణంలో ఉంది. చాలా కూడలి అయిన ప్రదేశంలో ఉంది. 2001లో ఆ నాటి ప్రభుత్వం ఇక్కడ ఉన్నటువంటి మెడికల్ కాలేజీని, సికింద్రాబాదు రైల్వే స్టేషన్‌కు దగ్గరలో గల గాంధీ హాస్పటల్‌ను రెండిటినీ కలిపి ముషీరాబాదు వద్దకు మార్చి, నూతనంగా అక్కడ పెట్టాలని నిర్ణయం తీసుకుని, హాస్పటల్, మెడికల్ కాలేజీ నిర్మించడం కూడా పూర్తయింది. రు. 180 కోట్ల ఖర్చు. ఇంకా పేమెంట్స్ అయ్యేవి కూడా ఉన్నాయి. అయితే 2001లో ఆ నాడు గల ప్రభుత్వం డెసిషన్ తీసుకుంది. ఇక్కడ నుంచి షిఫ్ట్ చేసిన తరువాత, ఆ స్థలాన్ని టూరిజం డిపార్ట్‌మెంట్‌కు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. దానికి అనుగుణంగా టూరిజం డిపార్ట్‌మెంట్ వారు 30.7.03న అడ్వర్టయిజ్‌మెంట్ ఇస్తూ ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ ఎవరికి ఉందని అడిగారు. దానిని 33 మంది అప్లయ్ చేశారు. షార్ట్ లిస్ట్‌లో 32 మంది రావడం జరిగింది. తరువాత ఎగ్జాక్ట్ ప్రపోజల్ కోసం 27.10.03న రిక్వెస్ట్ ఆఫ్ ప్రపోజల్స్ వేస్తే 4 ప్రపోజల్స్ వచ్చాయి. ఈ స్థితిలో ఉంది. అయితే ఈ ప్రపోజల్స్‌ను ఇంత వరకూ ఓపెన్ చెయ్యలేదు. దానికి కారణం ల్యాండ్ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ స్వాధీనంలో ఉంది. వారు టూరిజం డిపార్ట్‌మెంట్‌కు ట్రాన్స్‌ఫర్ చెయ్యాలి. త్వరలో చెయ్యాలని అనుకుంటున్నారు. కిషన్ రెడ్డిగారు, వెంకట రెడ్డిగారు ఇంకా ఇతర సభ్యులు మాట్లాడుతూ కలెక్టరేట్‌ను, మిగతా కార్యాలయాలను పెట్టాలని అన్నారు. సురవరం సుధాకర రెడ్డిగారు కూడా ప్రభుత్వానికి ఒక ఉత్తరం వ్రాశారు. ఆ రకంగా సముదాయ భవనాలు ఉంటే బాగుంటుంది. అయితే అంత కాస్ట్‌లీ ల్యాండ్‌ను కార్యాలయాలకు వినియోగించడం కష్టమవుతుంది. ఆ నాడు రు. 180 కోట్లు హాస్పటల్ నిర్మాణానికి పెట్టింది ఎందుకంటే దానిని ఇక్కడ నుంచి రికవరీ చేసుకోవచ్చనే ఉద్దేశంతో కానీ డబ్బు మన వద్ద సర్‌ప్లస్‌గా ఉందనీ, దానికిదే, దీనికిదే అని అనుకోలేదు. ఇప్పుడు ఈ దశలో పునరాలోచన చేసి గవర్నమెంట్ కార్యాలయాల కోసం కేటాయించడం సాధ్యం కాదు. బెస్ట్ యుటిలైజేషన్‌కు పెట్టి ఏదో పది రూపాయలు రాబట్టుకోగలిగితే, కార్యాలయాలు ఎక్కడయినా మంచి చోటు చూసుకుని ఏర్పాటు చేసుకుందామని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన పదాల వెనుక అంశం చూస్తే, అదేదో కమర్షియల్ కాంప్లెక్స్ ఉపయెగమా, కార్యాలయాలు ఉపయోగమా అన్నట్లుంది. పాడి పశువును అమ్మి, పని లేని దున్నపోతును కొనడం తప్పు కాదా? గవర్నమెంట్ ఆఫీసులంటే అంత చిన్నచూపా? గవర్నమెంట్ ఆఫీసులు ప్రభుత్వానికి సంబంధించినవి. రు. 180 కోట్లకు సంబంధించి అంతకంటే ఎక్కువ డబ్బే వస్తుంది. డబ్బు విషయంలోతేడా లేదు. రికవరీ అవుతుంది. పడవ లాంటి కార్లు వచ్చాయి. ఆటోలకు చోటు లేదు. ఆటోలు పోవడం లేదు కలెక్టర్ ఆఫీసులోకి. దయచేసి ఆలోచించండి.

శ్రీ జి. సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్)ః అధ్యక్షా, సికింద్రాబాదు వద్ద గతంలో గాంధీ హాస్పటల్ ఉండేది. అదే విధంగా లేడీ హైదరీ క్లబ్ వద్ద గల గాంధీ కళాశాలను కూడా కలిపి అక్కడకు చేర్చడం జరిగింది. కలెక్టర్ ఆఫీసు హైదరాబాదులో చాలా ముఖ్యమయినది. అక్కడకు పోవడానికి సైకిల్‌కి కూడా చాలా ఇబ్బందిగా ఉంది. కనుక గాంధీ హాస్పటల్‌లో గల స్థలాన్ని కలెక్టరేట్‌కు కేటాయిస్తే చాలా బాగుంటుందని ఆర్థిక మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, మైక్స్ కొన్ని పని చెయ్యడం లేదు. ప్రతిపక్ష నాయకుల, ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన మైక్స్ మూగబోతున్నాయి. కావాలని కుట్ర చేస్తున్నట్లుంది.

మిస్టర్ స్పీకర్ః ఎక్కడయినా టెక్నికల్ ప్రాబ్లమ్ రావచ్చును. శాసన సభకు కూడా తప్పదు.

శ్రీ జి. కిషన్ రెడ్డిః ఆర్థిక శాఖ మంత్రి రోశయ్య గారు చెప్పారు. విలువయిన స్థలం ఇది, దానిలోప్రభుత్వ కార్యాలయాలు పెట్టడం ఏమిటి అంటున్నారు. సెక్రెటేరియెట్ అమ్మేయండి, బాగా డబ్బులు వస్తాయి. రవీంద్ర భారతిని అమ్మేయండి బాగా డబ్బులు వస్తాయి. వారు ఇటువంటి స్టేట్‌మెంట్ ఇవ్వడం అన్యాయం అధ్యక్షా. ప్రభుత్వ కార్యాలయాలంటే పనికి రానివి అన్నట్లు, ప్రజలకు సంబంధించిన మాల్స్ కట్టడం చాలా ముఖ్యం అన్నట్లు జవాబు చెప్పడం ఏమిటి? చాలా సంస్కరణలు తీసుకు వస్తామని ఈ ప్రభుత్వం అంటున్నది. ప్రభుత్వ భూములను గత ప్రభుత్వం అమ్మేసిందని రకరకాలుగా ప్రచారం చేస్తున్నారు. ఎంక్వయిరీలు కూడా వేశారు. ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించాలి తప్ప మరొక విధంగా చెయ్యరాదు. ఈ విధంగా గవర్నమెంట్ కార్యాలయాలకు ఎందుకు అని చెప్పడం సమంజసం కాదు.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Sir, all the City MLAs are one in this regard. We all MLAs had a DDRC meeting. In this meeting a resolution was moved. It was agreed upon that Collector's Office should be housed at Basheerbagh. So, once again I request the Hon'ble Finance Minister to consider this. In the Collector's Office space is not sufficient enough. Always there has been traffic jam. In DDRC meeting also we do not have proper space for MLAs. There was a proposal to locate the Collector's office there.

Sir, one more thing. There is a heritage structure in the previous Gandhi Hospital. That structure should also be preserved and saved. If not, we will be losing our heritage over there.

SRI K.RAMULU (Metpally): Sir, I fully agree with the Hon'ble Finance Minister. Collector's Office should not be at Basheerbagh. It should be definitely in the outskirts in a big building like Falaknuma. Old City should be brought to mainstream. I fully agree with the Hon'ble Finance Minister. Therefore, the Collector's office should not be constructed in Basheerbagh.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, కిషన్ రెడ్డిగారు సెక్రె టేరియెట్ కూడా ఉంది, అమ్మండి అని మామూలుగా అన్నారు. ఆ రకంగా అమ్మింది వారి మద్దతుతో అప్పుడున్న గవర్నమెంటే. అమ్మడానికి ఇంకేం మిగల లేదు. ఆ రోజున వారు మొత్తం అమ్ముతూ, అమ్ముతూ పోతే వీరు చప్పట్లు కొడుతూ కూర్చున్నారు. అది అడగలేదేం?

శ్రీ జి. కిషన్ రెడ్డిః దానిని ఇప్పుడు మీరు మార్చండి.

శ్రీ కె. రోశయ్యః వారు మాట్లాడినట్లు గడుసుగా జవాబు చెప్పడం మంచి విధానం కాదని, మర్యాదగా చెబుతున్నాను.

శ్రీ ఇ. దయాకర రావు (వర్థన్నపేట)ః అధ్యకా, ఏం మాట్లాడుతున్నారు వారు? సభ సాఫీగా ఉంది, రెచ్చగొట్టాలనా?

శ్రీ కె. రోశయ్యః తమ ద్వారా దయాకర రావుగారికి మనవి చేస్తున్నాను. రన్నింగ్ కామెంట్రీ ఆపకపోతే, సభను ప్రక్కదారి పట్టించి, సభా కార్యక్రమాలకు అడ్డు తగులుతుంది. సభ్యులు అడిగిన దానికి సమాధానం చెబుతున్నాను. మధ్యలో వారి ప్రమేయం ఎందుకు?

(ఇంటరప్షన్స్)

శ్రీ వై. రామకృష్ణుడు (తుని)ః అధ్యక్షా, లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గారు కానీ తమరు కానీ సభను నడపడానికి కోఆపరేట్ చెయ్యాలని, ఎజెండా ప్రకారం బిజినెస్ ప్రకారం నడవాలని చెబుతూ, ఇక్కడకు వచ్చి అపోజిషన్‌ను ప్రొవోక్ చేసే పద్ధతిలో చెబితే, హౌస్ టైంను ఎవరు వృధా చేస్తున్నట్లు? స్వయానా లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రిగారే ప్రొవోక్ చేసే ప్రయత్నం చేసి, హౌస్ సాఫీగా నడుస్తోంది, నడవడానికి వీలు లేదని అర్థం వచ్చేట్లు చేస్తే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ః అందరూ కోఆపరేట్ చెయ్యాలి.

శ్రీ కె. రోశయ్యః ధన్యవాదాలు, ధన్యవాదాలు, ధన్యవాదాలు మూడు సార్లు చెప్పాను. అధ్యక్షా, కిషన్ రెడ్డిగారి ప్రశ్నకు సంబంధించి చెబుతున్నాను. '' మనమే చేశాము'' అని వారు వారికి ఒక్క మాట చెవిలో చెబితే సరిపోయేది. ఇది వరకు ఒక నిర్ణయం తీసుకుని, కొంత ప్రొసీడ్ కావడం జరిగింది. ఈ డబ్బు రు. 180 కోట్లు ప్రభుత్వ ఖజానాలో ఉండి కాదు. ఎక్కడెక్కడో ఆర్థిక సంస్థల నుంచి డబ్బు అప్పు తెచ్చి చేశారు. ఈ స్థలాన్ని కమర్షియల్ పర్పస్‌గా ఉపయోగిస్తే, దాని మీద తిరిగి మంచి ఆదాయం వస్తుంది, వడ్డీ మీద వడ్డీ, అసలు క్రమంగా చెల్లించవచ్చనే భావనతో చేశారు.

ఉ.9.10

**మేము** ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత 10.09.94 నాడు జీవోఆర్‌టి నం . 795, హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ద్వారా సెక్రటరీ టు గవర్నమెంట్, టూరిజం డిపార్ట్‌మెంట్ అధ్యక్షుడుగా గైడ్‌లైన్స్‌ను ఫ్రేమ్ చేయడానికి ఒక కమిటీని కాన్‌స్టిట్యూట్ చేశారు

అధ్యక్షా, గవర్నమెంట్ కార్యాలయాలు కావాలనే విషయంలో నేను వారితో ఏకీభవిస్తున్నాను. బాగా రద్దీగా వుండే స్థలంలో వుండే కాంప్లెక్స్ అనేది వారందరికీ బాగా తెలుసు. మామూలుగా ఏ కార్యాలయం అయినా, సెక్రటేరియట్ కానివ్వండి మరొకటి కానివ్వండి ఎంటర్ కావడానికి, బయటకు రావడానికి కొంత సౌకర్యవంతంగా వుంటే ఒక రకంగా వుంటుంది. మీరు చెప్పినటువంటి ఆలోచన తీసివేయడం కాదు. ఈ కమిటీ ఎగ్జామిన్ చేస్తుంది. వారి రిపోర్టు వచ్చిన తరువాత ప్రభుత్వం ఫైనల్ డెసిషన్ తీసుకుంటుంది.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు (కుప్పం ): అధ్యక్షా, రోశయ్యగారు ఈ ఆన్సర్ ముందే చెబుతే బాగుండేది. వారు మరలా మాట్లాడుతూ రామకృష్ణుడు గారు కిషన్‌రెడ్డి చెవిలో చెబితే బాగుండేది అని అన్నారు. పాలసీని గురించి చెప్పేటప్పుడు ప్రతి ఒక్కటి వక్రీకరించి మాట్లాడడం మంచిది కాదు, పెద్దరికం కాపాడుకోవలసిన అవసరం వుంది. వారేచెప్పారు ఆ ల్యాండ్ ఏవిధంగా వుందో. డబ్బు వుంది, కమిటీ వేశాక తాము ఫాలోఅప్ చేస్తామని చెప్పారు. నేను ముఖ్యమంత్రిగా వుండగా హైదరాబాద్ ఎంఎల్‌ఏలు రిక్వెస్ట్ చేసిన జ్ఞాపకం లేదు. కలెక్టరేట్ కావాలని, ల్యాండ్ ఎక్కడా లేదని చెప్పారు. మెరిట్ ప్రకారం నిర్ణయం తీసుకోవాలి కాని వక్రీకరించి మాట్లాడడం మంచిది కాదు, వారు హుందాతనం నేర్చుకుంటే మంచిదని నా అభిప్రాయం .

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు యిచ్చిన సలహాను నేను హుందాగా స్వీకరిస్తున్నాను. నేను అలాగే వ్యవహరించడానికి ప్రయత్నిస్తాను. వారిని ఒకటే కోరుతున్నాను. మిత్రులు కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ వుంటే మేము సావధానంగా విన్నాము.

( ఇంటరప్షన్స్ )

మేము మాట్లాడుతూ వుంటే యిదేమి పద్ధతి? ఇదేమి సంస్కారం? చంద్రబాబునాయుడు గారూ, మీ వారికి చెప్పండి. ఇదా సంస్కారం? మీరు నాకు సలహా చెప్పారు. మీ సలహా నేను వింటున్నాను. గౌరవప్రదంగా స్వీకరిస్తున్నాను. మీ వారికి కూడా సలహా చెప్పండి. అధ్యక్షా, ప్రశ్నకు మొట్టమొదట నేను ఏమి ఆన్సర్ చెప్పానో చూడండి. కిషన్‌రెడ్డిగారు చతురతగా , కొంచెం గడుసుతనంగా ' సెక్రటేరియట్‌ను కూడా అమ్మండి' అంటే నేను కూడా అదే సమాధానం చెప్పాను. ' అది ఒకటే మిగిలి వుంది. మిగతావి అమ్మేశారు' అని చెప్పాను. దీనికి ఇంత నొచ్చుకోవలసిన పని లేదు. మీరు అడగడం రెచ్చగొట్టే ధోరణిలో అడిగినా , మీకు ఆహ్లాదంగా, సంతోషంగా వుండే విధంగా సలహా చెప్పి నవ్వుతూ కూర్చుంటారు. నేను ఏదయినా ఒక్కమాట అంటే దానికి – రామకృష్ణుడు గారు చెప్పింది సమాధానం అనను – రామకృష్ణుడు గారు సలహా చెప్పారు. మంచి సలహా చెప్పారు. హౌస్‌లో ఒకరిని బట్టి రియాక్షన్ రెండో రకంగా వుంటుంది. మీరు ప్రశ్న ప్రశ్నగా వేయండి. ప్రశ్నకు భిన్నంగా వేసిన ప్రశ్నను దృష్టిలో పెట్టుకొని జవాబు చెప్పకుండా వుంటే చంద్రబాబునాయుడు గారు లేచి ' మీ పెద్దరికం ఏమయింది? తప్పు చేశారు. సెక్రటేరియట్‌ను అమ్మండి అంటే ఎలా? మీకు అంత యిష్టంగా వుందా? బాగుందా మీకు?

( ఇంటరప్షన్స్ )

మీ సలహా ఏమయింది? ఇప్పుడు నాకు సలహా చెబుతారా?

( ఇంటరప్షన్స్ )

వయసురీత్యా కాకపోయినా అనుభవం రీత్యా, కొన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం మీకు వుంది. ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడుగా వున్నారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, నాకు క్లారిఫికేషన్ కొరకు అవకాశం యివ్వండి.

Mr. Speaker: What is there to clarify? The Minister has clarified everything.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: విలువైన స్థలం కాబట్టి అన్నాను. ప్రభుత్వ కార్యాలయం విలువైన స్థలంలో వుండాలని అన్నాను. నాకు వేరే వుద్దేశం లేదు. మీరు ఆ రకంగా తీసుకుంటే ఎలా?

( ఇంటరప్షన్స్ )

మిష్టర్ స్పీకర్: ప్రశ్న నం . 2244 (54) ను సభ్యుని రిక్వెస్ట్ మేరకు వాయిదా వేస్తున్నాను.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి (నాగర్‌కర్నూలు): సభ్యుడు, మినిష్టర్ హౌస్‌లోనే వున్నారు. పోస్ట్‌పోన్ చేయడం ఎందుకు?

మిష్టర్ స్పీకర్: గౌరవసభ్యులు హౌస్‌లో పోస్ట్‌పోన్ చేయవలసిందిగా రిక్వెస్ట్ చేసినప్పుడు పోస్ట్‌పోన్ చేయడానికి రూల్ పొజిషన్ వుంది.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి: ఎప్పుడు పోస్ట్ చేస్తారు?

మిష్టర్ స్పీకర్: రామకృష్ణుడు గారిని అడగండి, ప్రొసీజర్ చెబుతారు. ఐ డోంట్ వాంట్ టు వేస్ట్ ది టైమ్.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, జనార్ధనరెడ్డిగారికి సంబంధించినంతవరకు నేను స్పీకర్‌నా?

Mr. Speaker: On his behalf , you took initiative and apologised to the House for removal of his suspension. సో, చాలా హుందాగా దాన్ని నిర్వహించారు. ఆ హుందాతనం నడుస్తుందని అనుకుంటున్నాను.

## సర్వీసు నుండి ఎం.పి.ఇ.ఒ.ల. తొలగింపు

ప్రశ్న నం .55 (2485 )

శ్రీ యనమల రామకృష్ణుడు, డి. నరేంద్రకుమార్ (పొన్నూరు), కె. అచ్చన్నాయుడు, ఎ. నరేందర్‌రెడ్డి (మహబూబాబాద్)- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) సుమారు 5000 మంది ఎంపియివోలను సర్వీసు నుండి తొలగించిన విషయం వాస్తవమేనా?
(ఆ) అయితే అందుకుగల కారణాలు ఏమి?

**వ్యవసాయ శాఖ మంత్రి ( శ్రీ యన్. రఘువీరారెడ్డి ) : అధ్యక్షా,**

(అ) అవునండీ. కాంట్రాక్ట్ ప్రాతిపదికపై పని చేస్తున్న 6906 మంది ఎంపియివోల సర్వీసులను 30.9.2004 నుండి రద్దు చేయడమయింది.
(ఆ) కాంట్రాక్టు 30.9.2004 వరకు వున్నది.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మెంబర్ యాజిటేషన్ ఏమీ కాదు. క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేసిన తరువాత త్వరగా పోస్ట్ చేస్తే , యింపార్టెంట్ క్వశ్చన్ కాబట్టి ఆయన కూడా పార్టిసిపేట్ చేయాలనే సదుద్దేశం తప్ప మరొకటి కాదు. ఇద్దరూ, హౌస్‌లో వున్నందున మాకు డౌట్ వస్తుంది. ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌కు సంబంధించినంతవరకు ఈనాటి ముఖ్యమంత్రి నాడు సియల్‌పి లీడర్‌గా వుండగా ఎన్నికల సందర్భంగా చాలా వాగ్దానాలు చేశారు. వారు అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని అన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత రెగ్యులరైజ్ చేయకపోగా టెర్మినేట్ చేయడం జరిగింది. 30.9.04లో టెర్మినేట్ చేశారు. వీరిని ఎపాయింట్ చేసిన తరువాత ఎప్పటికప్పుడు సలహాలు యిస్తూ వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయకుండా వాగ్దానభంగం చేశారు. వారిని టెర్మినేట్ చేయడం వల్ల , వ్యవసాయానికి సంబంధించిన సలహాలు, సూచనలు యివ్వడానికి ఎవరూ లేరు. దానివల్ల వ్యవసాయోత్పత్తులు, వ్యవసాయ పద్ధతులు దెబ్బతినే పరిస్థితి వుంది. వీరిని రెగ్యులరైజ్ చేయకపోవడానికి కారణాలు ఏమిటి? కొత్తగా వీరిని రిక్రూట్ చేస్తున్నారా? రిక్రూట్ చేసినప్పుడు వీరికి వెయిటేజ్ మార్కులు యిస్తున్నారా? వీరు ఆల్‌రెడీ టు యియర్స్ పనిచేయడం వల్ల ఎక్స్‌పీరియన్స్ ఎక్కువగా వుంటుంది. వీరిని తీసుకునే సందర్భం వుందా అనే దానికి సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

ఉ.9.20

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, ఈ ఎం.పి.ఇ.ఓ.లను గత ప్రభుత్వం 2002లో నియామకం చేసింది. మరి, వాళ్ల కాల పరిమితి తేది 3-4-2004 వరకూ ఉంది. దానికి మళ్లీ ఇంకో జీఓఆర్టీ ఇచ్చి తేది 30-9-2004 వరకూ అంటే, మరో 5 మాసాలు పొడిగించారు. దానిని బట్టి అర్థం అవుతోంది, ఇది కేవలం టెంపరరీగా 'రైతు మిత్ర' గ్రూప్పును ఏర్పాటు చేయడానికి నిర్దేశించినదని ఆ జీఓలో క్లియర్‌గా ఉంది.

రెండవది, ఈనాడు గౌరవ ముఖ్యమంత్రి, ఆనాటి ప్రతిపక్ష నాయకులుగా ఈ తాత్కాలికంగా పని చేసిన వారిని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారు కాబట్టి ఎందువల్ల చేయలేదని గౌరవ సభ్యులు అడిగేరు. ఈ రైతు వ్యవసాయ విస్తరణలో టెక్నికల్‌గా క్వాలిఫై అయిన బిఎస్‌సిఏజి, ఎంఎస్‌సిఏజి, అగ్రికల్చర్ డిప్లమో హోల్డర్సుకు ఏదో విధంగా సహాయం చేయాలనే నిర్ణయం తీసుకున్నాం. పదవ తరగతి, ఇంటర్మీడియెట్, బి.ఎ, బికాం చదివిన వాళ్లు ఈ ఎక్స్‌టెన్షన్ యాక్టివిటీలో కంటిన్యూ చేయడం కరెక్టు కాదని ప్రభుత్వం భావించింది. ఈ రోజు రైతుల ప్రయోజనం దృష్ట్యా ఈ విధమైన నిర్ణయం తీసుకున్నాం. It is not termination. కాంట్రాక్టు ఆనాటికి క్లోజ్ అయింది.

అధ్యక్షా, ఇంకొకటి అడిగేరు. రెండు సంవత్సరాలు పని చేశారు కదా, వెయిటేజ్ మార్కులు ఇస్తారా అని అడిగేరు. గౌరవ సభ్యులు చెప్పిన ప్రకారం 15 మార్కులు వెయిటేజీ వారికి ఇవ్వడం జరుగుతోంది. 491 పోస్టులను ఫిలప్ చేయాలని మొన్ననే జీఓ ఇవ్వడం జరిగింది. అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సుకు ఇవ్వాలని జీఓ ఆర్టీ 133, తేదీ 10.2.2005న ఇవ్వడం జరిగింది. ఇంకో 3-4 రోజులలో ఈ 491 పోస్టులకు నోటిఫికేషను ఇవ్వడం జరుగుతుంది. అంతే కాకుండా ఇంకో 170 పోస్టులను మరో 2-3 మాసాలలో ఫిలప్ చేయడం జరుగుతుంది. ఇందులో సంవత్సరానికి వాళ్లు పని చేసిన దానికి వెయిటేజ్ 4 మార్కులు ఇచ్చి సహాయం చేయడం జరుగుతుంది. అర్హత లేని వాళ్లు ఉంటే వాళ్లకు ప్రత్యామ్నాయమైన మార్గాలను చూడమని గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక కమిటీని కానిస్టిట్యూట్ చేశారు. వాళ్లు ఇంతవరకూ రెండు మూడు సమావేశాలు పెట్టుకున్నారు. 6 మంది సెక్రటరీలు, కమిషనర్ ( అగ్రికల్చర్) కన్వీనరుగా ఉండి వీటన్నిటికీ మొడాలిటీస్ ఫిక్సు చేస్తున్నారు. పని చేసే వాళ్లకు స్వయం ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, నేను మంత్రి గారిని అడిగేది, ఈ 6906 మంది కాంట్రాక్టు సర్వీసును రద్దు చేయడం జరిగిందన్నారు. దీనిలో ఎంతమంది టెక్నికల్‌గా క్వాలిఫై అయినారో తెలియజేయాలని కోరుతున్నాను. రెండవది, రిలాక్సేషన్

గురించి మంత్రి గారు చెప్పారు, పదవ తరగతి, ఇంటర్మీడియెట్ చదివిన వారికి అన్నారు. ఈ రిలాక్సేషన్ ఎందరికి ఇచ్చారు? ఎస్‌సి, ఎస్‌టి వర్గాల వారు తీసివేసిన వారిలో ఎంతమంది ఉన్నారు?

ఇంకొకటి, ప్రధానమైనది, అగ్రికల్చర్ సీజన్ స్టార్ట్ అయింది. సెప్టెంబరులో వీరిని తీసి వేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నియామకాలు చేయకుండా వ్యవసాయ విస్తరణ అధికారులను తీసివేసినందు వల్ల రైతాంగం నష్టపోతున్నారు. మంత్రి గారు చెబుతున్నారు, మేము 491 మంది ఎ.ఇ.ఓ.లను ఇప్పుడు రిక్రూట్ చేస్తున్నామని, రాబోయే 3 నెలల్లో 170 మందిని చేస్తామని అంటున్నారు. రెండూ కలిపినా కూడా 660 మందిని ఫిల ప్ చేస్తున్నారు. కాని తీసి వేసిన వారి సంఖ్య చూస్తే 7 వేల మంది నిరుద్యోగులు. వారు చదువుకున్నవారు. ఎటువంటి ఉపాధి అవకాశాలూ లేక ప్రభుత్వం వీరికి సరైన అవకాశాలు ఇచ్చి ఉద్యోగాలలో నియామకం చేస్తే, 7 వేల మందిని ఒక్క కలం పోటుతో తీసివేసి, 700 మందిని నియమిస్తామని అంటే ఇది సరైనదా?

వారింకొకటి చెప్పారు, టెక్నికల్‌గా క్వాలిఫై అయిన వాళ్లకు వెయిటేజీ మార్కులు ఇస్తామని. మిగతా వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి కమిటీని వేశామన్నారు. ఎప్పటిలోగా ఆ కమిటీ రిపోర్టు ఫైనలైజ్ చేస్తారు? ఎప్పటిలోగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు చర్య తీసుకుంటారు?

శ్రీ వి. నరేందర్ రెడ్డి : అధ్యక్షా, గత ప్రభుత్వ హయాములో ప్రతి వెయ్యి హెక్టార్లకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని వేయాలనే ఉద్దేశంతో రైతులకు సలహాలు ఇవ్వడానికి రైతు మిత్ర గ్రూపులను ఏర్పాటు చేసి, రైతాంగంలో ఒక అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన ఈ ఉద్యోగులను మంత్రి గారు మరి ఏ ఉద్దేశ్యంతోనో గాని, ఈ 7 వేల మంది యువతను తీసి వేశారు. ముఖ్యంగా అందులో ఎస్‌సి, ఎస్‌టిలు ఎక్కువ ఉన్నారు. ప్రభుత్వంలోకి రాక ముందు గౌరవ ముఖ్యమంత్రి గారు ఊరూరా తిరుగుతూ వాళ్లను రెగ్యులర్ చేస్తామని చెప్పడం జరిగింది. వారు ఊరూరా తిరిగి చెప్పినపుడు, వారు ఉత్సాహపడ్డారు గానీ, వారిని అధికారంలోకి వచ్చేక బజారులో వేయడం జరిగింది. బజారులో వేశాక ఏదైనా అవకాశం కల్పించమని అసెంబ్లీ జరుగుతున్నపుడు పోయినసారి యాజిటేషను చేశారు. అలా ఉద్యోగం నుంచి తీసివేసినపుడు ఒక ఎంపిఇఓ హఠాన్మరణం చెందడం జరిగిందని పత్రికలలో చదివేం. పోయిన సంవత్సరం వ్యవసాయ సీజన్ మధ్యలో వీరిని తీసివేయడం వల్ల రైతాంగానికి సలహాలు ఇవ్వడానికి ఎవరూ లేక వ్యవసాయం మొత్తం దెబ్బ తినే పరిస్థితి ఏర్పడింది. వాళ్లకు తప్పకుండా ఉపాధి కల్పిస్తామని ఆల్టర్నేట్‌గా చూపిస్తామని కమిటీని వేశారు. ఇప్పటి వరకూ 7 వేల మంది ఉద్యోగస్తులను తీసివేస్తే వారికేదో ఉపాధి కల్పిస్తారని వారు చూశారు. వ్యవసాయంలో ప్రతి వెయ్యి హెక్టార్లకు ఒక విస్తరణ అధికారిని టెక్నికల్ పర్సన్సును ఏ రకంగా తీసుకుంటారో తెలపాలని, తప్పకుండా వెయ్యాలని డిమాండు చేస్తూ కోరుతున్నాం.

శ్రీ కె. అచ్చన్నాయుడు : వ్యవసాయం గురించి ప్రభుత్వం గాని, వ్యవసాయ మంత్రి గాని ఏం ఆలోచన చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి . మీరు అర్థం చేసుకోవాలి. మంత్రి గారిని స్ట్రెయిట్‌గా అడుగుతున్నాను. మేము వేసిన 7,500 మంది ఎం.పి.ఇ.ఓ. లను తీసివేయాలనుకుంటే సీజను మధ్యలో తీసివేయాల్సిన అవసరం ఏం వచ్చింది? అందువల్ల రాష్ట్రంలో వ్యవసాయం నష్టపోయిందన్న విషయం మీ దృష్టికి వచ్చిందా? మంత్రి గారిని అడిగేది, కొత్తగా రిక్రూట్ చేస్తామంటున్నారు. సమాధానంలో మరో విషయం చెప్పారు. 10 – 5 శాతం తప్ప మిగతా వారు ఎజిబిఎస్‌సి చదివిన వారున్నారు. నేను అడిగేది, కొత్తగా రిక్రూట్ చేయాల్సిన అవసరం ఏం వచ్చింది? ఇప్పుడున్న 7,500 మందిలో ఎవరైతే అర్హత కలిగిన ఎజిబిఎస్‌సి చదువుకున్న వారున్నారో వారిని కంటిన్యూ చేస్తే, మీకు వచ్చిన నష్టం ఏమిటి? 7,500 మందిని ఒక్క జీఓతో తీసివేశారు. ముఖ్యమంత్రి గారు ఎన్నికల ముందు మాటిచ్చారు, అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని. మరి, ఆ తీసివేయబడిన 7,500 మంది ముఖ్యమంత్రి గారిని కలవడానికి శాంతియుతంగా వచ్చి విజ్ఞాపన పత్రం ఇవ్వడానికి వస్తే, టీవీలలో చూశాం, ఆడవాళ్లని కూడా చూడకుండా

చితగ్గొట్టారు. గతంలో అంగన్‌వాడీ వారి విషయంలో దారుణం జరిగితే 5 సంవత్సరాల పాటు దానిని గురించి మాట్లాడిన కాంగ్రెసు వారు, మరి కొత్తగా వచ్చిన ప్రభుత్వం 7,500 మందిని దారుణంగా తీసివేసి, పోలీసుల చేత కొట్టించడం ఎంతవరకూ సబబు?
ఉ 9 .30

మీకేమన్నా వ్యవసాయం మీద ప్రేమ ఉంటే , రైతు ప్రభుత్వం అనుకుంటే ఈ 7500 మందిని తిరిగి నియామకం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను .

శ్రీ ఎంఏ గఫూర్ ః స్పీకర్ సర్, గత శాసనసభ సమావేశాలలో మాపార్టీ తరపున వాయిదా తీర్మానం ఈ అంశానికి సంబంధించి ఇవ్వడం జరిగింది . ఈ రోజు ప్రభుత్వం చెబుతున్నది చూస్తుంటే వెయిటేజ్ ఇచ్చి, అర్హత ఉన్నవాళ్లను అబ్‌జార్బ్ చేసుకుంటామని చెబుతున్నారు . మిగిలిపోతే రిహ్యాబిలిటేట్ చేయడానికి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ద్వారా ప్రయత్నం చేస్తామని అన్నారు . ఆ రెండు పనులు చేయలేదు . 491 మందిని భర్తీ చేస్తామని అన్నారు . దాదాపు 6900 మందిని తొలగించి, 491 మందిని భర్తీ చేస్తామని అంటే తొలగించిన దాంట్లో ఇది ఎంత పర్సంటేజ్ అని మంత్రిగారు లెక్క వేసుకోవాలి . ఇది 10 శాతం కూడా లేదు . దాదాపు 90 శాతం బయటపడుతున్నారు . వెయిటేజ్ ఇస్తామని అంటున్నారు . 360 రోజులలో 10 రోజులు తక్కువయినా వెయిటేజ్ రాదు . అపాయింట్‌మెంట్ ఇచ్చిన తరువాత సంవత్సరంలో 6 నెలలకు మించి పనిచేస్తే వెయిటేజ్ ఇస్తారు . కానీ వీరి జివోలో మాత్రం 11 నెలలు పనిచేస్తే 12 నెలలు పూర్తి కాలేదు కాబట్టి వెయిటేజ్ ఇవ్వరు . రాకుండా ఎట్లా చేయాలనే ప్రయత్నం జరుగుతున్నది . దయచేసి ఇది కన్సిడర్ చేస్తారా లేదా ? ఆరు వేల మంది పైన ఉన్నారు . ఫ్లోర్ లీడర్స్‌తో కూడా మీటింగ్ జరిగింది . ఖచ్చితంగా రిహ్యాబిలిటేట్ చేస్తామని గవర్నమెంట్ చెప్పింది . ఇప్పుడు కమిటీ వేస్తామని చెబుతున్నారు . ఇంకా కమిటీ ఎప్పుడు వేస్తారు సార్? 6 నెలలు అయింది వాళ్లంతా రోడ్ల మీద పడ్డారు, పనిలేదు, జీతాలు లేవు . కనీసం ఇప్పుడు ఏమి చేస్తారు? దయచేసి చెప్పండి .

శ్రీ జి. మురళి రామకృష్ణ ః అధ్యక్షా, గతంలో ఎంపిఇవోలు వున్నపుడు మేము జడ్‌పిటిసిగా పనిచేశాము . వాళ్లు అంతా యువకులు, కాలేజ్ స్టడీస్ పూర్తి అయిన వాళ్లకు ఎంటివో వ్యవస్థ అప్పగించారు . గ్రామాలలో వెయ్యి హెక్టార్లకు ఒకరిని ఇచ్చి నెలకు రు 3000 జీతంగా ఇవ్వడం జరిగింది . వారికి కనీసం అవగాహన లేక ఆఫీసుకు కూడా వచ్చేవారు కాదు . పార్టీ కార్యకర్తలుగా ఉపయోగపడడం తప్ప ప్రయోజనం కలగలేదు . ఇప్పుడు మంత్రిగారు అగ్రికల్చర్ బిఎస్‌సి చదివిన వాళ్లు, వ్యవసాయంలో టచ్ ఉన్నవాళ్లను , రైతాంగానికి ఉపయోగపడే వాళ్లను ఎంపిఇవోలుగా వేస్తే ఉపయోగంగా ఉంటుంది . ఇది కేవలం కార్యకర్తలకు భృతి కల్పించడానికి ఆ రోజు పదవులు ఇచ్చారు తప్ప గ్రామలలో వారు ఉపయోగపడలేదు . గ్రామీణ ప్రాంతాలలో సైక్లోన్ వస్తే కనీసం లిస్ట్ రాయడం కూడా కుదరలేదు . వారు మెట్టప్రాంతం ఏదో, డెల్టా ప్రాంతం ఏదో తెలియని పరిస్థితిలో వున్నారు . సరైన ట్రైనింగ్ ఇచ్చి రైతాంగానికి ఉపయోగపడే వాళ్లను, అగ్రికల్చర్ బిఎస్‌సి చదివిన వాళ్లు ఇందులో వేస్తే ఉపయోగంగా ఉంటుంది . ఇది ప్రాక్టికల్‌గా నేను చూశాను .

శ్రీ యనమల రామకృష్ణుడు ః అధ్యక్షా, అగ్రికల్చర్ లెక్చరర్, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్, వ్యవసాయ ఉత్పత్తులకు, వ్యవసాయ అవసరాలకు ప్రాధాన్యత అని స్వామినాథన్ చెప్పారు . మీరు వ్యవసాయ ప్రభుత్వం అని చెబుతున్నారు, రైతు ప్రభుత్వం అని చెబుతున్నారు . కరక్టుగా వ్యవసాయానికి సంబంధించి ఇష్యూ వచ్చేప్పటికి ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌ను ఎబాలిష్ చేశారు . మిగతా విషయాలు బడ్జెట్‌లో మాట్లాడుతాము . రేపు రిక్రూట్‌మెంట్ ఒక సంవత్సరం వరకు కాదు . ఆ రకంగా గ్యాప్ ఉండి 1 సంవత్సరం కంటిన్యూ చేయాల్సిన అవసరం ఉన్నా కూడా తీసివేయడం వలన దాదాపు రెండు అగ్రికల్చర్ డి . ఎస్ పోతుంది . దానితో వ్యవసాయానికి సలహాలు, సూచనలు ఇచ్చేవాళ్లు గ్రామీణప్రాంతాలలో ఎవరు

ఉండరు . ఏమున్నా ఆల్టర్నేటివ్ అరేంజ్‌మెంట్ చేయకుండా ఇటువంటి తప్పుడు నిర్ణయం చేయడం వలన వ్యవసాయానికి వ్యతిరేకంగా వెళుతున్నారా లేదా ? గఫూర్‌గారు చెప్పినట్లు 6906 పోస్టులు డిస్‌కంటిన్యూ చేస్తే 491 రిక్రూట్ చేస్తామని అంటున్నారు . ఇంచుమించు 90 శాతం మందిని తీసివేయడానికి ప్రయత్నం చేస్తున్నారు . ఇందులో చాలామంది ఎస్‌సిలు, పేద కుటుంబానికి చెందినవారిని తీసివేశారు . వారికి రిహ్యాబిలిటేషన్ లేదు . యువత చాలామంది ఉన్నారు . వారికి ఉద్యోగాలు రావు . వారికి ట్రైనింగ్ ఇచ్చి ఆనాడు రైతుమిత్ర గ్రూపులను, మిగతా వ్యవసాయానికి సంబంధించిన పనులకు వాళ్లను సలహాలు ఇవ్వడానికి అక్కడపెడితే ఈ రోజు డిస్‌కంటిన్యూ చేసి వ్యవసాయానికి తీరనిలోటు చేయడమే కాకుండా , బలహీనవర్గాలకు ఉద్యోగాలు లేకుండా, ఉపాధి లేకుండా చేసిన ప్రభుత్వం ఇది అనేది మనవిచేస్తున్నాను .

డా. జి చిన్నారెడ్డి (వనపర్తి) : అధ్యక్షా, గౌరవ రామకృష్ణుడు గారు వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎంతో అవసరం అని డా . ఎంఎస్ స్వామినాథన్‌గారు చెప్పారని చెప్పారు . వారితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను . ఆ విషయం తెలిసిన మీరు గతంలో 9 సంవత్సరాలు రాష్ట్రంలో అధికారంలో ఉండి, వ్యవసాయ అధికారుల పోస్టులు 2112 ఉంటే, దానిని రీ డిప్లాయ్‌మెంట్ పేరుతో 1492 కు తగ్గించడానికి కారణం ఏమిటి ? ఇది అగ్రికల్చర్ ఆఫీసర్స్‌కు సంబంధించిన విషయం . అదేవిధంగా అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ విషయానికి వస్తే డిప్లమో క్వాలిఫికేషన్ ఉన్నవాళ్లను గతంలో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు 4186 ఉంటే రీ డిప్లాయ్‌మెంట్ పేరుతో 2811 కు తగ్గించడానికి కారణం ఏమిటి ? అని అడుగుతున్నాను . తగ్గించిన వాటిలో కూడా దాదాపు 400 పోస్టులు ఖాళీగా ఉన్నాయి . అదేవిధంగా అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌లో కూడా దాదాపు 700 పోస్టులు ఖాళీగా ఉన్నాయి . ఇని పోస్టులు ఖాళీగా పెట్టి వ్యవసాయం ఏ విధంగా విస్తరణ అవుతుందని మీరు అనుకున్నారు ? ఈ రోజు 6906 మంది ఎంపివోలను తీసివేస్తామనే మాట చెబుతున్నారు . వారిని అపాయింట్ చేసింది కేవలం కంట్రాక్టు బేసిస్ పై . ఆ కంట్రాక్టు పీరియడ్ ఐపోయిన తరువాత ఈ రోజు తొలగించడం జరిగింది . నేను తమద్వారా అడుగుతున్నాను, అపాయింట్ చేయబడిన ఎంపివోల విద్యార్హతలు ఏమిటి ? వ్యవసాయానికి, వాళ్లకు ఉండే సంబంధం ఏమిటి ? తమద్వారా కోరేది, ఈ రోజు వ్యవసాయ పట్టభద్రులు కొన్ని వేలమంది ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్‌లలో తమపేర్లు నమోదు చేసుకుని ఉద్యోగాలకు ఎదురుచూస్తున్న వాళ్లు, ఎఫిషియెంట్‌గా పనిచేయడానికి, అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్, ఏవోలుగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారు . పక్కన ఉన్న మహారాష్ట్ర, కర్ణాటకలలో చూచినపుడు 1000 హెక్టార్లకు ఒక విస్తరణ అధికారి ఉన్న విషయం కూడా చూస్తున్నాము . మన రాష్ట్రంలో 1 కోటి 30 లక్షల హెక్టార్ల పొలం సాగుకు అనుకూలంగా ఉంది . ఆ ప్రకారంగా చూస్తే 13 వేల మంది విస్తరణ అధికారులను నియమించాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను . ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రాజశేఖర రెడ్డిగారు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, వ్యవసాయాభివృద్ధికి విస్తరణ అధికారులు కావాలనే ఆలోచన చేస్తూ, 491 అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్, 270 అగ్రికల్చర్ ఆఫీసర్స్ పోస్టులను భర్తీ చేయాలని ఏదయితే ప్రయత్నం చేస్తున్నారో , గత ప్రభుత్వం లబ్ధి చేసిన 620 అగ్రికల్చర్ ఆఫీసర్స్ పోస్టులను రివైవ్ చేయాలి . 1375 అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ పోస్టులు రీ డిప్లాయ్‌మెంట్ పేరుతో ఏదయితే రద్దుచేశారో వాటిని కూడా రివైవ్ చేయాలి . మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో 1000 హెక్టార్లకు ఒక విస్తరణ అధికారిని ఏ విధంగా నియమించారో ఆ విధంగా మనం కూడా చర్యలు తీసుకోవాలని గౌరవ వ్యవసాయ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : అధ్యక్షా, సభ్యులంతా ఈ రోజు వ్యవసాయానికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని చాలా సప్లిమెంటరీస్ అడిగారు . ఇదివరకే నేను చెప్పినట్లుగా ఈ ఎంపిఇవో పోస్టులు నియామకం చేసేప్పుడు -- The appointment of Multi Purpose Extension Officer in agriculture department is done purely on contract basis. They were appointed purely on contract basis.

ఉ.9.40

నెంబర్ టు ఏమిటంటే, మీరు ఎక్స్‌టెండ్ చేసినపుడు, 4వ నెల వరకూ వుండే దానిని 9వ నెల వరకూ ఎక్స్‌టెండ్ చేసారు. రబీ సీజన్ అయిపోయింది కాబట్టి ఆ విధంగా చేయాలని మీరు అనుకున్నారు. అది ప్యూర్‌లీ కాంట్రాక్ట్ బేసిస్ మీద ఇచ్చారు. రైతు మిత్ర గ్రూప్‌లు ఏవైతే వున్నాయో అవి ఫార్మ్ అయిన తరువాత తీసివేయాలని క్లియర్‌గా జి.ఒ.లోనే వుంది. గత ప్రభుత్వాన్ని నేను తప్పు పట్టడం లేదు. ఒక విషయాన్ని ఇక్కడ ఆలోచన చేయాలి. 1997వ సంవత్సరంలో జి.ఒ. ఎంఎస్.నెం.167, తేది 17-4-97 అనే జి.ఒ.ను ఇస్యూ చేసారు.

ఆ రోజు 1375 అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పోస్టులను రద్దు చేసింది గత ప్రభుత్వం. ఆ పర్మనెంట్ పోస్ట్‌లను రద్దు చేయడమే కాకుండా భవిష్యత్‌లో అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పోస్టులలో నియామకం చేయకూడదని కూడా ఆ జి.ఒ.లో స్పష్టంగా ప్రభుత్వం చెప్పింది. 2002లో ఎం.పి.ఇ.ఒ.లను కాంట్రాక్ట్ బేసిస్ మీద నియామకం చేసారు. ప్రభుత్వం వారిని ఈ రోజు టెర్మినేట్ చేయలేదు. వారి కాంట్రాక్ట్ అయిపోయింది. కాంట్రాక్ట్ అయిపోయిన తరువాత ఈ రోజు వున్న 491 ఖాళీలను ఇమ్మీడియట్‌గా ఫిలప్ చేస్తాము. ఇంకొక జి.ఒ. కూడా దానికి ఇవ్వడం జరిగింది. 156 పోస్ట్‌లను ఏప్రిల్, మే నెలల్లో ఇవ్వబోతున్నాము.

అంతే కాకుండా 270 అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. వాటిని కూడా ఫిలప్ చేయబోతున్నాము, జి.ఒ. కూడా ఇస్యూ చేయడం జరిగింది, వాటిని వెంటనే ఫిలప్ చేయడం జరుగుతుంది. ఇంకా అడిగారు, ఎం.పి.ఇ.ఒ.లకు ఏ విధంగా న్యాయం చేస్తారని అన్నారు. ఒక్క సంవత్సరానికి ఒక్క నెల తక్కువ వస్తే వారికి మార్కులు ఇవ్వడం లేదని అన్నారు. అటువంటిదేమీ లేదు. ప్రతి 3 నెలలకూ ఒక మార్కు చొప్పున సంవత్సరానికి 4 మార్కులు ఇవ్వబోతున్నాము. వారు నిన్ననే రిప్రజెంట్ చేసారు. మేము 11 నెలలు చేసాము, 4 మార్కులు వస్తాయా అని అంటే కాదని, ప్రతి 3 నెలలకూ ఒక మార్కు చొప్పున ఇవ్వడం జరుగుతుందని చెప్పాము. వారికి తగు విధంగా న్యాయం చేస్తాము.

ఇక్కడ ఒక్క విషయం గుర్తు పెట్టుకోవాలి. క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఏదో ఒక విధంగా న్యాయం చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశాలు జారీ చేసారు. క్వాలిఫైడ్ అభ్యర్థులు 916 మంది వున్నారు. బి.ఎస్‌సి., అగ్రికల్చర్, ఎం.ఎస్‌సి., అగ్రికల్చర్ చేసిన వారున్నారు. ఇప్పటి వరకూ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్, అగ్రికల్చర్ ఆఫీసర్స్ మొత్తం 942 పోస్ట్‌లకు పిలిచాము. ఇంచుమించు అందరూ కూడా ఎకామడేట్ అవుతారు. మళ్లీ వారికి ఒరిజినల్‌గా వచ్చిన మార్కులు తక్కువగా వున్నపుడు వారు నెక్స్ట్ బ్యాచ్‌కు వస్తారు. అటువంటప్పుడు వారిని కంటిన్యూ చేయవచ్చు కదా అని మీరు అడగవచ్చు.

ఇక్కడ ఒక విషయాన్ని మనం మరచిపోకూడదు. ఏదైనా రెగ్యులర్ అపాయింట్‌మెంట్ చేయాలనుకున్నపుడు ప్రొసీజర్ ఫాలో కావలసిన అవసరం వుంది. సంపూర్ణంగా ప్రొసీజర్ ఫాలో అయి, ఎక్కడా, ఏ విధమైన తేడాలూ లేకుండా ట్రాన్స్‌పరెంట్‌గా 3 భాగాలుగా మార్కులను ఇవ్వడం జరుగుతోంది. వీరికి వున్న అనుభవానికి 15 మార్కులు, వారి సీనియారిటీకి 10 మార్కులు, మిగిలిన 75 మార్కులు క్వాలిఫికేషన్స్‌కూ ఇవ్వడం జరుగుతోంది. ఈ ఉద్యోగ నియామకాలు చాలా పగడ్బందీగా జరుగుతాయని మీకు మనవి చేస్తున్నాను. ఇంక రిజర్వేషన్స్ గురించి అడుగుతున్నారు. నూటికి నూరు శాతం రిజర్వేషన్లు ఫాలో అవడం జరుగుతుంది, వాటిని వయొలేట్ చేసే ప్రసక్తే లేదు.

మిగిలిన వారిని ఎందుకు కంటిన్యూ చేయలేదని అంటున్నారు. ప్రభుత్వం చాలా స్పష్టంగా చెబుతోంది. అనుభవం లేని వారిని రైతుల మీద రుద్దడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు. అదే సమయంలో వారికి ప్రత్యామ్నాయమైన మార్గాలను ఇవ్వవలసిన అవసరం వుంది. దానికి ఒక కమిటీని కాన్‌స్టిట్యూట్ చేసాము. ఈ రోజు రాజీవ్ యువశక్తి ద్వారా చేపట్టే కార్యక్రమాల ద్వారా కాని, మరే ఇతర కార్యక్రమాల ద్వారా కాని వారికి తగు న్యాయం చేయడానికి మేము మొడాలిటీస్ ఫిక్స్ చేస్తున్నాము. మేము

అభ్యర్థులను బలవంతం చేయలేము, కాని వారంతట వారు వాలంటరీగా వస్తే, ఈ పథకాలకు అప్లయ్ చేసుకుంటే మీకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెబుతాము. మొడాలిటీస్ ఫిక్స్ చేసి అభ్యర్థులకు ఇండివిడ్యువల్‌గా లెటర్స్ కూడా వ్రాయడం జరుగుతుంది.

ఇంకొక విషయం చిన్నారెడ్డిగారు అడిగారు, 1375 పోస్ట్‌లను గతంలో రద్దు చేసారు, వాటి గురించి పునరాలోచన చేస్తున్నారా అని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వారికి ఈ ఇష్యూను స్టడీ చేయమని లెటర్ వ్రాయడం జరిగింది. వారి నుంచి రిపోర్ట్ వచ్చిన తరువాత ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. ఏది ఏమైనా, ఈ రోజు ఎక్స్‌టెన్షన్ యాక్టివిటీస్‌ను ఇంకా బాగా స్ట్రెంగ్దెన్ చేయడానికి అన్ని చర్యలూ తీసుకుంటాము. ఐ.సి.ఎ.ఆర్. రీసెర్చ్ ఫలితాలు పూర్తిగా రైతులకు అందడం లేదు. 30 శాతం ఫలితాలు కూడా వారికి అందడం లేదనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, రీసెర్చ్ స్కాలర్స్, సైంటిస్ట్‌లు నాలుగు గోడల మధ్యనే వుండిపోకూడదనే ఉద్దేశ్యంతో, వారు పొలాలకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో ప్రతి నియోజక వర్గానికీ ఇద్దరు ముగ్గురు సైంటిస్ట్‌లను పంపి ఫ్రీక్వెంట్‌గా అక్కడ వున్న అగ్రికల్చర్ ఆఫీసర్స్‌తో, రైతులతో నేరుగా సంబంధాలు ఏర్పరచుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎక్స్‌టెన్షన్ వర్క్ ఎక్కడా దెబ్బ తినకుండా చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, మంత్రిగారి దగ్గర సమాధానం లేకపోతే లేదని చెబితే బాగుంటుంది, లేకపోతే తరువాత చెబుతానని అంటే బాగుంటుంది కాని హౌజ్‌ను మిస్‌లీడ్ చేయడం మంచి పద్ధతి కాదు. ఎందుకంటే వారు జి.ఒ.ను వక్రీకరించి చెప్పడం మంచి పద్ధతి కాదు. జి.ఒ.లో కాంట్రాక్ట్ ముగిసిన తరువాత తీసివేయమని అర్థం వచ్చేటట్లు వుందని చెప్పడం కరెక్ట్ కాదు. కాంట్రాక్ట్ ఎప్పుడూ కూడా సర్టెన్ పీరియడ్‌కే వుంటుంది. ఆ తరువాత దానిని ఎక్స్‌టెండ్ చేస్తూ వుంటారు. అది జనరల్‌గా చేసే పద్ధతి.

నేను అడిగేది, రాజీవ్ యువశక్తికీ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్‌కూ సంబంధం ఏముంది ? దాని తంతు వేరు, దీని తంతు వేరు. రాజీవ్ యువశక్తికి ఎవరు వస్తారు ? బి.ఎస్‌సి., అగ్రికల్చర్, ఎం.ఎస్‌సి., అగ్రికల్చర్ చేసిన వారు రాజీవ్ యువశక్తి పథకం క్రింద చేపట్టే కార్యక్రమాలకు వస్తారా ? దానికీ దీనికీ సంబంధం ఏముంది ? మీరు సైంటిస్ట్‌లను పంపిస్తామని అంటున్నారు. అసలు మనకు ఎంత మంది సైంటిస్ట్‌లు వున్నారు, ఎంత మంది ఇప్పటి వరకూ సలహాలను ఇచ్చారు, అది కూడా చెబితే బాగుంటుంది. ఇక రెండో విషయం, 6,906 పోస్ట్‌లను తీసివేస్తున్నపుడు దానికి ఆల్టర్‌నేట్ అరేంజ్‌మెంట్ చేసింది ఏమిటి ? మీరు ఎన్నికలలో వాగ్దానం చేసారు. ఇప్పుడు వారి కాంట్రాక్ట్‌ను మీరు ఎక్స్‌టెండ్ చేయడం లేదు, రెగ్యులర్ చేయడం లేదు. దాని మీద స్పష్టమైన సమాధానం చెప్పాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అధ్యక్షా, మా వాగ్దానానికి అనుగుణంగానే మేము నడుచుకుంటున్నాము. 1997 తరువాత రిక్రూట్‌మెంట్ ఆపి వేసారు. ఈ రోజు మేము రిక్రూట్‌మెంట్ చేపడుతున్నాము. ఫస్ట్ రిక్రూట్‌మెంట్ అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో ఈ రోజు జరుగుతోంది. 942 పోస్ట్‌లకు 2, 3 రోజులలో నోటిఫికేషన్ వస్తుంది. మిగిలిన పోస్ట్‌లకు సంబంధించి ఏ ఒక్క పోస్టూ ఖాళీగా పెట్టకుండా రిక్రూట్‌మెంట్ చేస్తాము. అంతే కాకుండా గతంలో రద్దు చేసిన పోస్ట్‌ల గురించి సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వారి నుంచి రిపోర్టు వచ్చిన తరువాత దాని మీద ప్రభుత్వం సరియైన నిర్ణయం తీసుకుంటుంది. మీరు ఏవైతే అర్హత లేని వారికి ఇచ్చారో, వారిని రైతుల మీద బలవంతంగా రుద్దడానికి మేము సిద్ధంగా లేము.
ఉ.9.50

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, అందరూ అడుగుతున్నారు, అగ్రికల్చర్‌లో ఎక్స్‌టెన్షన్ చాలా ముఖ్యమైనది. అసలు ప్రతి 1000 హెక్టార్లకూ ఒక ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ వుండాలి. అందువల్ల ఈజీగా రైతులతో చక్కటి సంబంధాలు ఏర్పరచుకునే అవకాశాలు వుంటాయి. మీరు చెబుతున్నట్లుగా 900 మందిని రిక్రూట్ చేసినా కూడా, ప్రతి 7000 హెక్టార్లకూ ఒక ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ వుంటారు. 7000 హెక్టార్లకు ఒక ఒక ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ వెళ్ళి ఏమీ చేయలేరు. మేము దాని గురించి అడుగుతున్నాము. వ్యవసాయానికి ఇంపార్టెన్స్ ఇచ్చినపుడు ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌లు ఇంకా ఫర్దర్‌గా వుండవలసిన అవసరం వుంది. అందుకే మేము రైతు మిత్ర గ్రూప్‌లను పెట్టాము. దానిని కూడా ఈ కార్యక్రమంలో లింకప్ చేసాము. రైతు మిత్ర ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌లు కలిసి ఎప్పటికప్పుడు లేబొరేటరీలలో జరిగే డవలప్‌మెంట్‌ను ఫీల్డ్‌కు తీసుకువెళ్ళాలని అనుకున్నాము. ఇప్పుడు 900 మందిని తీసుకున్నందువల్ల లాభం లేదు.

ఖరీఫ్, రబీ దెబ్బ తిన్నాయి. ఇప్పటికైనా వారి కాంట్రాక్ట్ సర్వీసులను కంటిన్యూ చేయమని కోరుతున్నాము. కాంట్రాక్ట్ అపాయింట్‌మెంట్ ఇచ్చినపుడు టైమ్ పెడతాము. ఆ టైమ్ అయిపోయిన తరువాత దానిని ఎక్స్‌టెండ్ చేస్తాము. మీరు ఆ విధంగా కాకుండా వారిని తీసేసారు. వారిని కంటిన్యూ చేయండి. మీరు నార్మ్స్ పెట్టుకోవాలి. ఎన్ని హెక్టార్లకు ఒక ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ వుండాలనేది నార్మ్ పెట్టుకోవాలి. ఆ ప్రకారం నియమించాలి. ఈ విషయంలో స్పష్టత వుండాలని, మంత్రిగారు సరియైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు ప్రతి 1000 హెక్టార్లకు ఒక ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ వుండాల్సి వుండగా ప్రస్తుతం ప్రతి 7000 హెక్టార్లకూ ఒక ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ వుంటున్నారని చెబుతున్నారు. ఇప్పుడున్న సంఖ్య అది కాదు. మేము అన్ని రిక్రూట్‌మెంట్లు చేసిన తరువాత 3,770 హెక్టార్లకు ఒక ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ వుంటారు. గౌరవ ప్రతిపక్ష నాయకులకు మనవి చేసేది, గతంలో మీరు 1375 ఎ.ఇ.ఒ. పోస్ట్‌లను రద్దు చేసారు. ఆ విధంగా ఎందుకు చేసారో మీకే తెలియాలి. నేను ఇందాకే చెప్పాను, మేము సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వారికి స్టడీ చేసి రిపోర్ట్ ఇవ్వాల్సిందిగా లెటర్ వ్రాయడం జరిగింది. ఎక్స్‌టెన్షన్ దెబ్బ తింది, రైతు మిత్ర గ్రూప్‌లు దెబ్బ తిన్నాయని అంటున్నారు. పోయిన సంవత్సరం రు.5000 కోట్లు మాత్రమే అప్పులు ఇస్తే, ఈసారి మొట్టమొదటిసారిగా వారికి రు.7010 కోట్లను ఇప్పించడం జరిగింది.

అగ్రికల్చర్ ఆఫీసర్స్ కాని, అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌లు కాని, అందరూ కూడా బాగా పని చేసారు. గత ప్రభుత్వ కాలంలో కౌలుదారులకు ఒక్క రూపాయి, ఒక్క బ్యాంకులో అప్పు ఇచ్చినటువంటి దాఖలాలు లేవు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత కౌలుదారులకు కూడా అప్పులు ఇప్పించడం జరిగింది. రైతు మిత్ర గ్రూప్‌లను స్ట్రెంగ్దెన్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. కాంట్రాక్ట్ అనేదానికి ఒక టైమ్ ఫ్రేమ్ వుంటుంది, దానిని కంటిన్యూ చేస్తారా అని అడుగుతున్నారు. మీరు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఫైల్ మీద సంతకాలు పెట్టారు.

జనరల్‌గా ఎక్స్‌టెన్షన్ అనేది ఒక సంవత్సరానికి ఇస్తారు. కాని మీరు కాంట్రాక్ట్‌ను కేవలం 4 నుంచి 9 నెలల వరకు మాత్రమే ఇచ్చారు. ఎందువల్ల ఆ రకంగా ఇచ్చారో మాకు అర్థం కాలేదు. 5 నెలలు ఎక్స్‌టెన్షన్ ఇవ్వడమనేది మేము ఎక్కడా చూడలేదు. ఏ ఉద్దేశ్యంతో ఆ విధంగా ఇచ్చారో మీకే తెలియాలి. రబీ అయిపోయింది. ఇంకేమి కావాలని అనుకున్నారు ? బడ్జెట్ నుంచి ఒక్క రూపాయి అయినా ఎం.పి.ఇ.ఒ.లకు కేటాయించారా ? లేదు. అత్త సొమ్మును అల్లుడు దానం చేసినట్లుగా మార్కెటింగ్ ఫండ్‌నుంచి ఇచ్చెయ్యండని అన్నారు. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారు, అది కరెక్ట్ కాదు. మేము క్వాలిఫై అయిన వారికి ఉద్యోగాలు ఇస్తున్నాము, మిగిలిన వారికి తగిన ఏర్పాట్లు చేస్తాము.

( తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం )

MR.SPEAKER: I am sorry. I cannot allow. It is unfair. I have to close it now.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : సర్, మా ప్రొటెస్ట్ తెలియజేస్తాము. మీకు విషయం చెప్పాలి కదా. మేము ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ విషయం మాట్లాడితే మంత్రిగారు క్రెడిట్ ఇస్యూ గురించి మాట్లాడుతున్నారు. మరి మీరు అంత ఎక్కువ క్రెడిట్ ఇచ్చినప్పటికీ అగ్రికల్చర్‌లో గ్రోత్ రేటు తగ్గిపోయింది. మీరు ఇచ్చిన ఎకనామిక్ సర్వేలో చెప్పారు. మీరు ఇచ్చింది కేవలం పేపర్లలో ఎడ్జస్ట్‌మెంట్ తప్ప రైతులకు ఎక్కడా రుణాలు పోలేదు. మీరు కావాలంటే ఫీల్డ్ స్థాయిలో వెరిఫై చేసుకోండి. అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ఎందుకంటే ప్రతి 1000 ఎకరాలకూ ఒక ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌ను వేసి పనిచేయించాల్సి వుండగా, మంత్రిగారు చెప్పింది ప్రతి 3,779 హెక్టార్లకూ ఒక ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేస్తున్నామని అంటున్నారు. ఈ రోజు మనం ఆలోచన చేసినట్లయితే వ్యవసాయానికి ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌లు చాలా ముఖ్యం. ఆ రోజు ఎన్నికలకు ముందు వారిని పర్మనెంట్ ......

MR.SPEAKER: One moment, Chandrababu Naidu Garu. I have to explain certain procedures. I have to set the records straight. మీరు దయచేసి కూర్చోండి. మీరు అడిగిన సప్లిమెంటరీలకు గవర్నమెంట్ జవాబు ఇచ్చింది. మీరు దానికి సంతృప్తి చెందనపుడు ప్రొటెస్ట్ చెప్పవచ్చు. అట్లా కాకుండా మొత్తం సబ్జెక్ట్‌ను మీరు చెప్పి, మళ్లీ వారు చెప్పి – ఇట్లా కంటిన్యూ చేస్తూ, రెపిటీషన్ చేస్తే ఎట్లా ? It is not a good practice which is being done here. ఒక క్వశ్చన్ పైన ఆల్‌మోస్ట్ ఒక గంట చర్చ అయింది. దానిపైన ప్రొటెస్ట్ చేయాలని అన్నారు. మీరు అడిగేది అడిగారు, గవర్నమెంట్ చెప్పేది చెప్పింది. దానిపైన మీరు ప్రొటెస్ట్ చెప్పకుండా హోల్ సబ్జెక్ట్ చెబితే ఎట్లా ? If you are not satisfied, you have to mention it. But you want to bring back the whole thing. You have to cooperate with the Chair. We have certain practices. On every issue, the Chair does not like to intervene. You know the practices. I need not remind you on practices.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీరూ ఈ హౌజ్‌లో వున్నారు, మేమూ ఈ హౌజ్‌లో వున్నాము. చాలా సార్లు ఈ ప్రొటెస్ట్‌లు జరిగాయి. ఇదేమీ కొత్త ప్రొసీజర్ కాదు. నేను అసలు సబ్జెక్ట్ గురించి ఏమీ మాట్లాడకుండా, అసలు ప్రొటెస్టే చెప్పకుండా మీరు వెళ్లిపోమని అంటే నేను వెళ్లిపోతాను. అసలు ఎందుకు ప్రొటెస్ట్ చేస్తున్నానో చెప్పవలసిన అవసరం కూడా లేదా? ఎట్లా సార్ ఈ విధంగా ........

MR.SPEAKER: You have to be sensitive to what I say. I am only advising you.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : మమ్మల్ని ప్రొసీజర్స్ కొత్తగా నేర్చుకోమంటే నేర్చుకుంటాము. What is this?

( తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం )

MR.SPEAKER: I do not want to get into argument every time with you. What is this? How do you register your protest? I have warned you. I have advised you. You cannot go back into the subject. I said you cannot go back into the subject for protest. సభ్యులు పేర్లు వున్న వారిని అలౌ చేసాను. పేర్లు లేని వారిని కూడా అలౌ చేసాను. Whatever they have to say they said. I cannot allow a Debate on the protest. No, you have to learn. If you are not aware, it is the Chair's duty to enlighten you which I am doing. I am not happy getting into an argument with you. It is not my intention. But I have to discipline you if the need comes. Yes, I have to discipline everybody whoever is there. Yes, it is the duty of the Chair. Yes, if you are not satisfied with the reply from Government, you have a right to protest. But when you protest, again if you bring back the whole thing, it is not a good practice. You know what the directions are. It cannot be allowed. I have gone through the entire list. I have asked the Leader of the Opposition. If you are not satisfied with the reply, you can protest. But in the name of protest, మళ్లీ అంతా చెప్పి ప్రొటెస్ట్ అంటే ఎట్లా ? This is not a good practice.

( తెలుగు దేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఉ.10.00

MR.SPEAKER : Please take your seats. I have called Chandrababu Naidu Garu.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, రఘువీరా రెడ్డి గారు మాట్లాడుతూ, నన్ను ప్రశ్నలను అడిగారు. అప్పుడు మీరేమి అడ్డు చెప్పలేదు. అలాగే చిన్నారెడ్డి గారు రిప్లై ఇచ్చిన విధంగా అరగంట సేపు మాట్లాడారు. అప్పుడు కూడా మీరేమీ అడ్డు చెప్పలేదు. కానీ, నేను ప్రొటెస్ట్ చేస్తానని చెపుతుంటే, ఈ విధంగా మీరు చేస్తున్నారు. నేటి సభా కార్యక్రమాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ యొక్క టేపులను తెప్పించుకొని రాత్రికి పరిశీలించండి. ఎవరెవరేమి మాట్లాడారో, ఎవర్ని మీరు రెగ్యులేట్ చేశారో, పరిశీలించి మీరు రూలింగ్ ఇవ్వండి. I will abide by it.

MR.SPEAKER: Yes fine. I will do that definitely. I will go through the tapes as advised by you and I will come back to the House on that.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :-నేను ప్రొటెస్ట్ చేయడం మొదటి సారి కాదు. దేని గురించి ప్రొటెస్ట్ చేస్తున్నామో ప్రజలకు తెలియాలి. లేచి ఆల్ ఆఫ్ ఎ సడన్ ప్రొటెస్ట్ చేస్తే.....

మిస్టర్ స్పీకర్ :- నేను అట్లా చెప్పానా. I only advised you not to get too much into the subject. Normally you mention the gist of it. That is the practice.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- క్వశ్చన్ అవర్‌లో అవతల వైపు (కాంగ్రెస్) సభ్యుడు సమధానం చెప్పినా మీరేమి అనలేదు. మంత్రి గారు నన్ను క్వశ్చన్ అడిగారు. మీరు ఆయనను కంట్రోల్ చేయడం లేదు. ఈ అంశంపై ప్రొటెస్ట్ చేస్తుంటే నన్ను రెగ్యులేట్ చేస్తున్నారు. మంత్రి గారు సమాధానం ఇచ్చారు. అది కరెక్టు కాదు. వ్యవసాయ విస్తరణ అధికారుల పేరుతో పూర్తిగా ఎక్స్‌టెన్షన్ దెబ్బతినే పరిస్థితి వస్తోంది. రైతు మిత్ర సంఘాలు పెట్టారు. కానీ, కనీసం వెయ్యి హెక్టార్స్‌కి ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ ఒకరి చొప్పున ఉంటే తప్ప ఈ ఎక్స్‌టెన్షన్ సరిగా జరగదు. ఇప్పటికే ఖరీఫ్, రబీ పంటలు దెబ్బతిన్నాయి. ఈ సంవత్సరం అగ్రికల్చర్‌లో గ్రోత్ తగ్గింది. 7వేల ఉద్యోగాలను తీసివేయడం కరెక్టు కాదు. వారు కాంట్రాక్టులో ఉన్నారు. కాంట్రాక్ట్ ఎక్స్‌టెన్షన్ చేయవచ్చు. మంచి వారిని కొనసాగించ వచ్చు. వీరందరిని కొనసాగించాలని మా పార్టీ తరపున కోరుతున్నాను. ఎక్స్‌టెన్షన్ వర్క్స్ సరిగా చేయాలని కోరినా ఈ ప్రభుత్వం ముందుకు రావడంలేదు. దీనికి నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తోంది.

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, ప్రతిపక్షనాయకుని తీరు చూస్తే చాలా జాలి వేస్తోంది. మంత్రిగా నేను ప్రశ్నలు వారిని అడగకూడదు. కానీ వారు ముఖ్యమంత్రిగా ఉండి, వారే సంతకాలు చేసిన విషయం గుర్తు చేస్తున్నాను. 1375 రెగ్యులర్ పోస్టులను రద్దు చేశారు. ఎ.ఇ.ఓ. పోస్టు నియామకాలు భవిష్యత్తులో చేయవద్దని నిర్ణయం వారు తీసుకొన్నారు. 1995 నుండి నేటి వరకు ఒక పోస్టు కూడా భర్తీ చేయలేదు.. కారణం మీకే తెలియాలి చెప్పండంటే సమాధానం వారి నుండి లేదు. ఎందుకంటే ఆ పాపం చేశారు. వారు వివరాలు చెపితే వాస్తవాలు బయటకు వస్తాయి.

మీరు, వ్యవసాయమే దండగ అన్నారు. పిచ్చిపట్టి రైతులు ఆత్మహత్యలు చేస్తారు. మేమేదో (తెలుగుదేశం) ఢిల్లీ నుండి బియ్యం తెప్పిస్తుంటే, తిని అరగక ఆత్మహత్యలు చేసుకొంటున్నారని అన్నారు. కానీ నేడు రైతుల గురించి మాట్లాడుతున్నారు.

ఈ రోజుఎమ్.పి.ఇ.ఓ.లను ఎక్‌టెన్షన్ చేసామని అన్నారు. ప్రభుత్వాన్ని వారు కూడా నడిపారు. మేమూ నడుపుతున్నాము. ఈ విషయాలందరికీ తెలుసు. ఎవరైనా ఎక్స్‌టెన్షన్ ఇస్తే ఒక సంవత్సరం పాటు ఇస్తారు. ఏప్రియల్ మాసానికల్లా వారి కాల పరిమితి ముగుస్తుంటే, సెప్టెంబరు వరకు మాత్రమే ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. దీని ఉద్దేశ్యం ఏమిటి? ఎలక్షన్స్ వస్తున్నాయి, వారు వ్యతిరేకంగా ఉంటారని అనుకొన్నారో ఏమో తెలియదు కానీ నాలుగు మాసాల పాటు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. వారిని ఊరించి, కవ్వించడానికే తప్ప మరొకటి కాదు. ఆర్.ఎమ్.జి. గ్రూప్స్ గురించి చెప్పారు. ఆర్.ఎమ్.జి. ద్వారా అప్పులు ఇప్పించామా. ఈ రోజు భూమి అన్న వారికే కాదు, కౌలుదార్లకు కూడా అప్పులు ఇప్పించాము. స్వామినాథన్ గారు హిందీ పత్రికలో ఒక ఆర్టికల్ రాశారు. డా. రాజశేఖరరెడ్డిగారు వ్యవసాయ పరంగా విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకొంటున్నారు. భారత దేశంలో ఏ ఒకటో రెండు కమ్యూనిస్ట్ రాష్ట్రాలు కౌలుదార్లకు అప్పులు ఇస్తే ఇచ్చి ఉండవచ్చు కానీ, భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కౌలు దార్లకు అప్పు ఇచ్చే ప్రక్రియ మన రాష్ట్రం ప్రారంభించినందుకు ప్రశంసించారు. ఆ విషయం చెప్పినా వీరు జీర్ణం చేసుకొనే పరిస్థితిలో లేరు. ఈనాడు వారు మొసలి కన్నీరు కారుస్తున్నారు. కేవలం సానుభూతి పొందలనే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విధంగా నాటకం ఆడుతున్నారు. కరువు వచ్చినప్పుడైనా మీరు మొసలి క న్నీరు కారిస్తే రైతుల పంటలకు ఉపయోగకరంగా ఉండేదనిపిస్తోంది. ఈవిధంగా ఎట్లా మాట్లాడుతున్నారని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం ఎమ్.పి.ఇ.ఓ. లను విస్మరించే పరిస్థితి లేదు. క్వాలిఫైడ్ వారికి ఉద్యోగాలు ఇస్తాము. క్వాలిఫైడ్ కాని వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. వారు ఇష్టపడి రాకపోతే చేయగలిగిందేమీ లేదు. ఇది రైతు ప్రభుత్వం. రైతు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు వారికి ఏ మాత్రం లేదు. రైతాంగం విషయంలో వారు అన్ని రకాలుగా విఫలమయ్యారు. కాబట్టి వారు చేసిన పాపాలే వారిని పట్టి పడిస్తున్నాయి. వారు చేసిన పనులను కవర్ చేసుకోడానికి ఏదేదో మాట్లాడుతున్నారు.

స్పీకర్ గారంటే వారికి గౌరవం లేదు. ఏకవచనంతో రోజూ మాట్లాడుతున్నారు. మీరు కూడా ఇంత ఉదారంగా ఉండడం కరక్టు కాదు. బయటకు వెళ్లితే.....

MR.SPEAKER : I have to regulate.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి :-ఏకవచనంతో మాట్లాడినా, స్పీకర్ గారు ఎంతో ఉదారంగా ఉంటున్నారు అంటున్నారు. They cannot dictate the terms. సభని వారి ఇష్టం వచ్చినట్లు నడపాలంటే ఎట్లా? క్వశ్చన్అ అవర్‌లో ఇంత ఉదారంగా మాట్లాడడానికి అవకాశం ఇచ్చారెందుకో అర్థం కావడం లేదు.

MR.SPEAKER : From tomorrow onwards, I will regulate.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి :- దీనిని రెగ్యులేట్ చేయాల్సిన అవసరం ఉంది. వ్యవసాయానికి ఉన్న ప్రాధాన్యతని రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం గుర్తించింది. రోశయ్య గారు కూడా బడ్జెట్‌లో 30శాతం వ్యవసాయానికి, 50శాతం ఇరిగేషన్‌కు కేటాయింపులు పెంచినందుకు ధన్యవాదాలు చెప్పాల్సి ఉంది. వారికి (తెలుగుదేశం) పచ్చకామెర్లు ఉన్నాయి కాబట్టే ప్రపంచమంతా పచ్చగా కనిపిస్తోంది. వ్యవసాయాన్ని వారే నిర్లక్ష్యం చేశారని తెలియజేస్తున్నాను. Our priority is agriculture, agriculture, and agriculture alone.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- ఇంతకు ముందు జరిగిన చర్చలోకి నేను వెళ్లడంలేదు. అధ్యక్షా, ఈ సభ జరిపే విషయంలో ప్రధాన ప్రతిపక్షం చాలా పర్యాయాలు గౌరవ స్పీకర్ గారి పట్ల దురుసుగా ప్రవర్తించింది. ఏకవచన ప్రయోగం చేయడం, దురుసుగా ప్రవర్తించడం, బెదిరించడం, స్పీకర్ గారి పై బయట మాట్లాడడం, ప్రెస్‌లో మాట్లాడడం, టి.వి. మీడియా ముందు ఏదంటే అది మాట్లాడడం జరుగుతోంది. స్పీకర్ గారిని నేరుగా ' మీరు మా గొంతు నొక్కుతున్నారని' అనడం వంటివి ఏ మాత్రం క్షమార్హం

కాదు. నాకు మీరు as Suresh Reddy గా చాలా కాలం నుండి తెలుసు. సురేష్‌రెడ్డి గా ఎవరెన్ని అన్నా క్షమించే గుణం మీకు ఉంది. అది నాకు తెలుసు. మీరు సభాధ్యక్ష స్థానంలో కూర్చొన్న తరువాత You are just not Suresh Reddy. You are the Speaker. You will have to uphold the respectability of the Chair. Otherwise, this will be a blot on Democracy.

ఉ. 10.10

మీకు ఉన్న మంచితనాన్ని ఎక్స్ ప్లాయిట్ చేసే విధంగా , కార్యక్రమాలు కొంతమంది చేస్తున్నారు. అదే పనిగా కావాలని కొందరు చేస్తున్నారు. సభా గౌరవం తగ్గిపోతే that itself is a blot on democracy. నిన్న మొన్న కూడా చూశాం . నేరుగా ఛైర్ మీదకు వచ్చి వారు మాట్లాడుతున్నారు. మీ మాటలకంటే వారి మాటలే మైక్‌లో ఎక్కువగా వినపడుతున్నాయి. మేము కూడా ప్రతి పక్షంలో ఉన్నాము. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు చాలా సార్లు వెల్‌లోకి, పోడియం వద్దకు మా సభ్యులు కూడా పోవడం జరిగింది. కానీ ఆ విధంగా పైనకు రావడం అన్నది , వారు మీ పైకి వచ్చిన విధంగా రాలేదు. ఆ విధంగా మాట్లాడలేదు. అటువంటి భాషా ప్రయోగం చేయలేదు. నేను పొరపాటున ఒకసారి స్పీకరు గారిని అమ్మా అని గట్టిగా అంటే , ఆ నాడు వారు అమ్మా అన్న దాని గురించి రకరకాల మాటలు చెప్పి వారందరూ కూడా ఎన్నెన్నో రకాలుగా మాట్లాడారు. ఆరోజు నేను అన్న అమ్మా అన్న మాటకు మీ తల్లి అనే దానికి, మీ తండ్రి ఉన్నాడా అనడానికి , మీ అమ్మ మొగుడు ఉన్నాడా అనడానికి ... రెండూ ఒకటేనా? ఆ విధంగా వారు ఆరోజు రకరకాలుగా మాట్లాడారు. కానీ ఈ రోజు వారు చేస్తున్న కార్యక్రమాలు పద్ధతులూ ఏమాత్రం బాగాలేవని నేను తెలియజేస్తున్నాను. ఈ రోజు నేను సభా నాయకుడిగా అయినంత మాత్రాన, మాట్లాడటం కాదు. అభిప్రాయం చెబుతున్నాను. మిగిలిన పార్టీలకు సంబంధించిన ఫ్లోర్ లీడర్స్ అందరూ ఉన్నారు. వారందరి అభిప్రాయాలూ కూడా తమరు తీసుకోండి. సభ యొక్క హుందాతనం కాపాడాలంటే, మొట్టమొదటగా చేయవలసింది సభాపతి యొక్క గౌరవాన్ని కాపాడటం . సభాపతి గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి శాసన సభ్యునికీ ఉంది. నేను చాలా గౌరవ పూర్వకంగా.. I am submitting. మీరు దయచేసి ఫ్లోర్ లీడర్స్ అందరి అభిప్రాయాలను తీసుకుని సభను ఏ విధంగా నడపాలి, ఏమిటి అన్న కార్యక్రమాలకోసం , ఇంతకు ముందు యనమల రామకృష్ణుడు స్పీకరుగా ఉన్నప్పుడు ఎథిక్స్ కమిటీని ఒక దానిని ఏర్పాటు చేశారు. ఆ ఎథిక్స్ కమిటీ బై లా ఆఫ్ లెటర్ అండ్ స్పిరిట్ అంటారు. ఆ విధంగా దానిని తప్పనిసరిగా ఫాలో కావాలి. ఎట్టిపరిస్థితులలోను ఏదో విధంగా సభను తప్పు త్రోవ పట్టించే విధంగా సభను , సభా సమయాన్ని వృధా చేసే కార్యక్రమం వారు చేస్తున్నారు. పద్ధతి ప్రకారం సభ జరగకపోతే మమ్మల్నందరినీ ఇక్కడ కూర్చోపెట్టడం అన్యాయం అవుతుంది. సభ జరగాలనే ఉద్దేశ్యం ప్రతిపక్షానికి ఉంటే సభను జరగనివ్వాలి. అలా కాకుండా సభను మా ఇష్టం వచ్చినట్లు జరపాలి అనే పద్ధతిలో వారు ఈ విధంగా చేస్తున్నారు. లేదా సభ జరుపవలసిన పని లేదు అని వారు అనుకుంటే ఎలా? ఇది ఏదో బిజినెస్ ప్రకారం సభ తప్పనిసరిగా జరగాలి అంటే , బడ్జెట్ ఉంది. దానిని ప్రారంభిస్తున్నట్లు ఒక సభ్యుడు అనాలి. బడ్జెటుకు సంబంధించి 6 రోజులు చర్చ జరగాల్సి ఉంది. ఆ విధంగా చర్చ జరిగినా , జరగకపోయినా ప్రతి రోజు ఉదయం 8.30 గంటల నుంచి ఇక్కడకు రమ్మంటే మేము వస్తాము. సభ సక్రమంగా జరగకపోతే ఏ ఐదో లేక పది నిమిషాలో సభ జరిగితే చాలు. ఇక మేమంతా పోయి మా పనులు చేసుకుంటాము. కేవలం వారి పద్ధతి ఎలా ఉందంటే వారు చెప్పినట్లు సభ జరిపితే సభ జరపండి. లేక పోతే సభ లేదు , సభ జరుగకూడదు అనే రీతిలో వారు ఉన్నారు. ఇది ఏమాత్రం న్యాయం కాదు. అన్నింటికంటే కూడా దారుణమైన విషయం . సురేష్ రెడ్డిగా మీకు క్షమించే గుణం ఉన్నా కూడా స్పీకరుగా అక్కడ ఉన్న మీరు ఎట్టి పరిస్థితులలో, ఎవరు ఏమనుకుంటారో అని కాకుండా, కొంత మీ హృదయం గట్టిపరచుకుని , మీకు ఇష్టం లేకపోయినా కూడా సభ గౌరవాన్ని కాపాడాల్సి ఉంది. మీకు గౌరవం ఉంటే సభకు గౌరవం ఉంటుంది. కాబట్టి మీరు కొంచెం కఠినంగా ఉండాలి. మేము కొత్త విషయాలను ఫాలో కమ్మని చెప్పడంలేదు. రామకృష్ణుడు స్పీకర్‌గా ఉన్నప్పుడు చేసిన ఎథిక్స్ రూల్స్ కమిటీకి సంబంధించిన బై లా ఆఫ్ లెటర్స్ స్పీకర్‌ను ఫాలో కావలసిందిగా చెబుతున్నాము . నేను చెప్పిన అభిప్రాయం గురించి మిగిలిన పార్టీల ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయాలను కూడా తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, పెద్దలు రఘు వీరా రెడ్డి చాలా వివరంగా చెప్పినప్పటికీ కూడా బయట ఉన్నటువంటి ఎమ్‌పిఓల ఆందోళన, ఆవేదన ఏ రకంగా ఉందో, వారికి ఇస్తామన్నటువంటి వెయిటేజ్ మార్కులు కూడా ఏరకంగానూ న్యాయంగా లేవు. వారికి ఇచ్చే రిహెబిలిటేషన్ కూడా సక్రమంగా ఉపయోగపడటం లేదు. వ్యవసాయానికి సంబంధించి గతంలో ఏవేవో అనేకం చెప్పారు. దండగ అని చెప్పారు. ఇస్తున్నామని చెప్పారు. మీరు వ్యవసాయానికై మంచి చేయలేదు. కాబట్టి సక్రమమైన పద్ధతి ప్రకారం వ్యవసాయానికి అన్ని సాంకేతిక సలహాలు లేకనే వ్యవసాయం నాశనం అవుతున్నది. సాంకేతిక పరమైన ఇబ్బందులు ఉన్నాయి. అందువల్ల ఎమ్‌పిఓలకు సంబంధించినంతవరకూ తగిన న్యాయం జరగడం లేదు. ప్రభుత్వం కూడా అటువైపు మాకు హామీ ఇచ్చింది. ప్రత్యేకంగా పెద్దలు రాజశేఖర్ రెడ్డి గారు, సిపిఐ సభ్యులను, మమ్మల్ని పిలిచి ఆ రోజు జరిగిన వాయిదా తీర్మానంలో లాఠీ చార్జ్‌లో గాయపడ్డ వారందరి ముందు మాట్లాడటం జరిగింది. ఆ విధంగా న్యాయం జరగడం లేదు. న్యాయం జరగకపోవడాన్ని మేము నిరసిస్తున్నాము.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ఎమ్‌పిఓలకు సంబంధించి గత ప్రభుత్వం కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు చేసింది. అయితే ఆ నియామకాలకు సంబంధించి ఈ రోజు ఎమ్‌పిఓల ఆందోళన, ఆవేదన. దానిని ముఖ్య మంత్రి గారి దృష్టికి తీసుకువస్తే , వారు స్వయంగా ఒక గంట, గంటన్నర సేపు మాతో, సిపిఎమ్ మిత్రులతో కలిసి, ఎమ్‌పిఓల ఉద్యోగుల నాయకుల ముందు మాట్లాడటం జరిగింది. అక్కడ కూడా ఒక కంక్లూషన్‌కు రావడం జరిగింది. ఏది ఏమైనా అర్హులు అయిన బిఎస్‌సి అగ్రికల్చర్ ఎవరైతే చేశారో వారికి న్యాయం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనే మాట అక్కడ వారికి చెప్పడం జరిగింది. అందువల్ల వెయిటేజ్ మార్కుల విషయంలో గానీ, అలాగే ముఖ్యమంత్రి గారు మిగతా వారికందరికీ ఏదైనా ఒక వృత్తిలో చేరాలనుకుంటే చేరడానికి తప్పనిసరిగా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, సహాయం చేస్తామని కూడా ఆ చర్చలో చెప్పడం జరిగింది. దానిని తప్పనిసరిగా అమలు చేయడానికి వ్యవసాయ శాఖా మంత్రి చెప్పిన దానిని అనుసరించి వెయిటేజ్ మార్కులు ఇవ్వడం ఎమ్‌పిఓ ల ఆందోళన, ఆవేదన అర్థం చేసుకునే , ఈ ప్రభుత్వం వ్యవసాయాన్ని అభివృద్ధి దశలోకి తీసుకుపోవాలి. వ్యవసాయం ప్రధాన వృత్తిగా ఉన్న ఈ రాష్ట్రంలో దానిని తప్పనిసరిగా రక్షించాలని, వారి ఆవేదనను అర్థం చేసుకుని మరొక సారి ఈ విషయమై చర్చించి వాళ్ల సమస్యలను పరిష్కరించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఈ ఎమ్‌పిఓల విషయంలో ప్రభుత్వం కప్పదాటు వేస్తున్నది. ఆ విషయం వచ్చినప్పుడు గౌరవ మంత్రి గారు వ్యవసాయం గురించి స్వామినాథన్ అన్ని రాశారు అన్నారు. ఈ రోజు ఏడుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ ప్రభుత్వం వ్యవసాయం విషయంలో మంచి విధానం అవలంభించింది అంటున్నారు. మరి రైతులు ఆత్మహత్యలు ఎందుకు చేసుకుంటున్నారు? కాబట్టి ఎమ్‌పిఓల విషయంలో , వ్యవసాయం విషయంలో ప్రభుత్వం రెండు నాలుకల ధోరణి అవలంభించినందుకు మేము మాపార్టీ నిరశన తెలియజేస్తున్నాము.

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి : ఈ ప్రభుత్వం ఈ విషయంలో చాలా బాధ్యతగా ఉంది. రైతాంగానికి ఏ విధంగా ఇబ్బందులు లేకుండా చూడాలని, చాలా ఎఫెక్టివ్‌గా వారిని ఆదుకోవాలని ఈ రోజు అగ్రికల్చర్ డిపార్టుమెంటు శాఖా అధికారులు పని చేస్తున్నారు. ఒకటి రెండు విషయాలు చెబుతాను. లాస్ట్ ఇయర్ ప్రొడక్టివిటీ చూసినట్లయితే, రైస్ విషయంలో 2,772 కె జిలు ఉంటే ఈ సంవత్సరం 3,055 కెజిలు. రెడ్ గ్రాం గత సంవత్సరం 418 కెజిలు ఉంటే ఈ సంవత్సరం 598 కెజిలు. గ్రౌండ్‌నట్ గత సంవత్సరం 482 కెజిలు ఉంటే ఈ సంవత్సరం 683 కెజిలు ఉంది. ప్రొడక్టివిటీని గురించి ముఖ్యమైన రెండు మూడు విషయాలు చెబుతున్నాను. ఈ విధంగా ప్రొడక్టివిటీని పెంచగలిగాము. మరొకసారి అర్హులైన వారికి అందరికీ ఆల్‌మోస్ట్ గా అందరికీ ఉద్యోగాలను ఇవ్వడం జరుగుతోంది. సర్వీసులో అర్హతగల వారి కోసం 15 వెయిటేజ్ మార్కులను ఇవ్వవలసిందిగా ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇచ్చారు. ఆ ప్రకారం చేస్తున్నాం. అనర్హులను ఉద్యోగాలలో కొనసాగించే సమస్యే లేదు. అది ప్రభుత్వం యొక్క నిర్ణయం . అనర్హులను ఉద్యోగాలలో పెట్టుకోజాలం . వాళ్లకు మంచో చెడో అంత కాలం పని చేశారు కాబట్టి

రాజీవ్ యువశక్తి ద్వారానో మరో కార్యక్రమం ద్వారానో అవకాశం కల్పించడం జరుగుతుంది. నా అప్పీలు మిమ్మల్ని మరొకసారి అడుగుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చారు. సభ గౌరవం కాపాడాలంటే మొదట సభాపతిని గౌరవించాలి. సభను గౌరవించాలి. పరస్పరం గౌరవించుకోవాలి.
ఉ.10.20

అధ్యక్షా, దానికి సంబంధించి ఎవరికి వాళ్లే ఫ్రేమ్‌వర్క్‌తో పనిచేయాలి. ఈ రోజు కొత్తగా రెగ్యులేషన్స్, రూల్సు మేము చెప్పడంలేదు. గతంలోరామకృష్ణగారు ఫ్రేమ్ చేశారు . గతంలో పరిపాలన చేసినటువంటి వాళ్లు పదేపదే నీతులు వల్లించినారో వాటిని గుర్తు చేసుకోవలసిన అవసరం వున్నది. అన్ని పార్టీల లీడర్సు ఉన్నారు వాళ్ల అందరి అభిప్రాయలు తీసుకోండి సగౌరవంగా. మళ్లీ నిన్న మొన్న జరిగిన మీరు అవకాశం ఇచ్చినా రిగ్రెట్స్ చెప్పారు. ఇంకొకటి దానికి కూడా మరి మీరే తప్పు చేసి మమ్ములను రిగ్రెట్స్ చెప్పమంటారా అని చెప్పి, మరి ఇప్పుడు ప్రతిపక్షనాయకులు ఏకవచనంతో ఏమి బోతుంది బయటకుపోతే అని మిమ్ములను ప్రశ్నిస్తావున్నారు. ఏమి సభ నడుపుకొనడం అయ్యా మీరు అని సభాపతిని అంటే గౌరవం లేనటువంటి పరిస్థితి వున్నది. దయచేసి అందరి ఒపినియన్ తీసుకోవలసిన అవసరం వున్నది. ఈ సభ పర్మినెంటుగా వుండేది, మేము 4 రోజులు వుండవచ్చు,పోవచ్చు కాని ఇది పర్మినెంటుగా ఉండే సభ. మిమ్ములను రిక్వెస్టు చేసేది అందరి అభిప్రాయలు తీసుకొని ఈ సభను హుందాగా నడుపుకొనేటటువంటి ఒక చక్కటి వాతావరణంలో తీసుకొని వెళ్లాలని మిమ్ములను కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, సభా నాయకుడు ఇచ్చిన సూచనమేరకు ఈ రోజు శాసన సభలో జరుగుతున్నటువంటి అంశానికి సంబంధించి మాత్రం ఇంటికి పోగానే బయట ప్రజలే కాకుండా ఇంటిలో ఉన్నటువంటి పిల్లలు కూడా నాన్న మా కాలేజి కంటే అధ్వాన్నంగా తయారు అయినది మీ శాసన సభ అంటుంటే ఎంత బాధకరం అంటే చెప్పడానికి వీలులేకుండా వున్నది. నిన్న మాకు అవకాశం రాకపోయింది, గంట సమయం వృధా అయినది. మీరు మాట్లాడలేదు, ప్రజల సమస్యలు మాట్లాడకుండా చెడగొడుతున్న విషయం చెప్పాలని చెబుతున్నారు. ఈ విషయానికి సంబంధించి ఒకటి జరుగుతున్నది. ప్రదాన ప్రతిపక్షం, అధికారం పక్షం కాని సమస్యలకు సంబంధించి మనం బిఏసిలో మాట్లాడేది ఒక రకంగా వుంటుంది. బయటకు వచ్చి మరొకరకంగా వుంటుంది. ప్రజా సమస్యలపైన పోరాటం చేస్తున్నారా లేదు, వ్యక్తిగత జిద్దుల కోసం ఛాలెంజి కోసం పోతున్నటువంటి పరిస్థితి వున్నది. ఈ క్రమంలో చైర్‌కు సంబంధించి నేను ఇంతకు ముందే చెప్పాను. స్పీకర్‌గా సురేష్‌రెడ్డిగారు విషయానికి వస్తే వ్యక్తి మంచి వాళ్లు అయినా మేము పలుసార్లు చెప్పినా బిఏసిలో నిర్మొహమాటంగా చెప్పాను. గతంలోప్రతిభాభారతిగారు చైర్‌లో ఉన్నప్పుడు వారికి వ్యతిరేకంగా అప్పుడు ఉన్న ప్రతిపక్ష నాయుకుడు ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడినప్పుడు కూడా నేను చెప్పాను. సరైందిగా లేదు పైగా దళిత వర్గం నుంచి వచ్చి ఇంత ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడు కూడా చెప్పాము. ఈ రోజు కూడా ప్రధాన ప్రతిపక్షం కాని మనకు ఉన్నటువంటి అంశాన్ని సంబంధించి ప్రతి విషయాన్ని ప్రెస్‌లో వేసుకుంటే చూస్తే మరీ బాధాకరంగా అసహ్యంగా వుంటుంది. కాంగ్రేస్ పార్టీ స్పీకర్ అంటరు. ఈశాసన సభ కాంగ్రేస్ పార్టీదా నేను అడుగుతున్నాను. మన ఇష్యూస్‌కు సంబంధించి ప్రభుత్వాన్ని ఖచ్చితంగా నిలదీసి ప్రజలకు సంబంధించిన సమస్యల కోసం ఉండాలి తప్ప మన సమస్యల కోసం కాదు. ఏకవచన ప్రయోగం, యారగెంటుగా మాట్లాడడం పద్ధతికాదు. మేము గతంలో చాలా మాట్లాడాము. అవి అన్ని రికార్డు చూడండి. ఎక్కువ కాలం అధికారంలో ఉన్నారు కనుక ప్రతిపక్ష వారికి మీకు కాస్త తక్కువ వుందేమో? కాస్త ఓపికగా ఉండాలి ప్రజల సమస్యల విషయంలో మేము కూడా సహకరిస్తాము. అందుచేత మీరు కూడా ఆలోచించవలసిన అవసరం వున్నది. స్పీకర్‌గారు ఈ విషయంలో ఖచ్చితంగా తగిన విధంగా వ్యవహరించవలసిన అవసరం వున్నది. ఏది ఏమైనా సభను నడుపుకోవడంలో ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజాప్రతినిధులుగా ఉన్న మనకు మాత్రం ఈ సభా గౌరవం ఉండేటటువంటి పరిస్థితి లేదు. అన్ని రకాలుగా మనల్ని చులకనగా వ్యాఖ్యానిస్తున్న పరిస్థితి వున్నది. ఈ రోజు కొన్ని కార్టున్లు చూస్తే అసహ్యంగా వున్నాయి, వికారంగా వున్నాయి. దీనికి ఎందుకు స్కోప్ కల్పించాలి ? ఎంతో మహత్తరమైన అత్యున్నతమైన సభ అని చెప్పి అంటున్నాము. ఈ స్కోప్‌కు ఎవరు కారణం, మనమే కారణం ఎవరికి వారు

ప్రశ్నించుకొంటే ప్రజల కోసం చేసే దానికి ఎవరు వెనక్కు వచ్చేది లేదు. మేము కూడా ఏదో అధికార పక్షానికి ఓట్లు చీలకుండా మేము అనుకున్నటువంటి పద్ధతిలో ప్రభుత్వం ఉండాలని చెప్పి చేస్తే అది కూడా సరి కాదు. కామెర్ల అయిన కళ్లకు పచ్చగాకనపడట్టు వుంటుంది. దయచేసి అట్లా ఆలోచించకుండా ప్రజల సమస్యలపైన మనమేకమై ప్రభుత్వం నుంచి ఖచ్చితమైన సమాధానం రాబడదాము. ఛైర్‌ను గౌరవిద్దాం చెప్పి తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం .సత్యనారాయణరావు:అధ్యక్షా, నేను ఆన్సర్ ఇవ్వడంలేదు. ఈ విషయంపైన మాట్లాడుతున్నాను. నేను చాలా రోజుల నుంచి చూస్తున్నాను. చంద్రబాబునాయుడుగారిని ఇది ఎక్స్‌పెక్టు చేయలేదు. ఈ మధ్యకాస్త ఎందుకో బాగా ఎమోషన్‌గా అవుతున్నారు. మొన్న కూడా ఎమోషన్ ఎంత అంటే ఎక్కడ నరం ఇరిగిపోయి ఏమన్నా అవుతుందా అని భయపడ్డాను, అంత ఎమోషన్‌కు వచ్చారు. ఎమోషన్‌కు కారణాలు వుండవచ్చు. కాని ఒక్కటి,

(అంతరాయం)

నేను ఎప్పుడు కూడా ఎక్కువ మాట్లాడను, నేను బాధతోనే మాట్లాడుతున్నాను. బాబుగారికి నేను ప్రయివేటుగా చెప్పినాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. చూడు బాబు 10 సంవత్సరాలు పరిపాలించావు, ముఖ్యమంత్రిగా వుండే అవకాశం దొరికింది. మీరు రాష్ట్ర ఆదిపత్యమే కాకుండా 29 మంది ఎంపిలతో సెంట్రల్ గవర్నమెంటును కూడా కంట్రోల్ చేశారు. ఇంటర్‌నేషనల్ ఫిగర్ అయిపోయినావు. కాస్త అధికారం పోయింది, అధికారం పోయిన తరువాత ఎందుకు పోయిందో కాస్త అర్థంచేసుకొని రికన్‌సైల్ మళ్లీ తిరిగి క్యాప్చర్ చేసుకొని ఆ కుర్చీ మీదకు పోయే ప్రయత్నం చేయి కాని ఈ విధంగా మీరు అల్లరి చేస్తే వ్యవహారం చేస్తే మీరు అధికారంలోకి రారు. 50 సంవత్సరాల రాజకీయ జీవిత అనుభవంతో చెబుతున్నాను. నేను మొదటిసారి అసెంబ్లీకి వచ్చాను కాని పార్లమెంటులో 20 సంవత్సరాలు ఉన్నాను కాబట్టి మొత్తం ఇంటర్‌నేషనల్ వ్యవహారం చూసాను. నేను మీ మంచి కొరకు చెబుతున్నాను.మీరు ఈ పద్ధతి కొంచెము మానుకొనండి . సభా గౌరవం కాపాడడం అన్నిటి కంటే ఎక్కువ. ఎందుకంటే నేను 3 సంవత్సరాలు సంజీవరెడ్డిగారు స్పీకర్‌గా వున్నప్పుడు నాకు ప్యానల్ స్పీకర్‌గా అవకాశం దొరికింది. అప్పుడు జనతా పార్టీ గవర్నమెంటు వుంది అనుకోండి. ఆ విధంగా సంబంధాలు పెట్టుకున్నాను. నాకు అనిపిస్తుంది ఆ కుర్చీ మీద నేను కూర్చొని వుంటే ఇప్పటివరకు నేను ఏమి చేసేదో ఏమి సంగతో నాకు తెలియదు. బాబుగారు నాకంటే చిన్నవాడవు నేను ఒకటి విజ్ఞప్తి చేస్తున్నాను. అసభ్యంగా మాత్రం ప్రవర్తించకండి, గవర్నమెంటు మీద ఇష్టం లేకపోతే విమర్శించండి, ఇష్టము ఉన్నా అంటే దానికి కారణం, కారణంలేకుండా విమర్శించడం అంటే అర్థంలేదు. దానివల్ల లాభం వుండదు మీకు, లాభం కంటే ఎక్కువ నష్టం వుంటుంది . ప్రజాస్వామ్యంలో మీరు 20 సంవత్సరాలు పరిపాలించాలని అనుకున్నారు. ప్రజలు రిజెక్ట్ చేశారు. ఆ సీటు నుంచి ఇటు వచ్చారు, ఇటు నుంచి అటు పోయినారు నేను కోరుకున్నట్లే అయినది. ఒకసారి నా జీవితంలో చూడాలని అనుకున్నాను. అసెంబ్లీకి రావాలని అనుకోలేదు కాని ఒకసారి ఇద్దర ముందరా చెప్పాను ఎక్స్‌ఛేంజి చేసుకోమన్నా, ప్రజలు అదే చేశారు. నా విష్ పూర్తి అయినది, నా యాంబిషన్ పూర్తి అయినది కాబట్టి చాలా సంతోషంగా ఉన్నాను. వారు ఇంకా రికన్‌సైల్ కాకుండా ఉండరాదు. హుందాతనంగా మనం ఉందాము. మంచి అనిపించుకుందాము అ విధంగా చేసుకుంటూపోదాము. ప్రజా సమస్యలను పరిష్కారం చేసుకుందాము అంతే తప్ప రోజు గోలగోల అయితే ఇప్పుడు నరసింహయ్యగారు చెప్పినట్టు ప్రతి ఇంటిలోకూడా అడుగుతున్నారు. ఏమిటి ఇది ఏమి తమషా చేస్తున్నారా,వ్యవహారం ఏమిటి అంటున్నారు., దురుద్దేశ్యంతో నేను చెప్పడం లేదు మంచి భావంతో చెబుతున్నాను. అటువైపు నుంచి ఇటువైపు నుంచి ఓపికగా వుండండి. రాజేశ్వరరావు అటువంటి పెద్ద మనిషి మీ దగ్గర ఉన్నారు. 1957లో నేను యువజన కాంగ్రేస్‌లో ఉన్నప్పుడు ఆయన పి.వి. నరసింహరావుగారి దగ్గరకి మొదటి సారి వచ్చారు. వారిని కూడా కాస్త సలహా ఇచ్చి చెప్పండి. అప్పటికి ఇప్పటికి పరిస్థితి ఎంత మారినాయి? ఏమి చేస్తున్నాము అని నాకు బాధ అనిపిస్తుంది అసలు ఎందుకు వచ్చామా ఈ అసెంబ్లీకి అని. దయాకర్ నీకు చెబుతున్నాను, వారి ప్రక్కన వుండి అనవసరంగా గొడవ చెయ్యవద్దు. జనార్ధనరెడ్డిగారు మీరు కాస్త ఓపికగా వుండి మంచిగా ఉండండి, మీరు అంతా మంచిగా వుంటే మీకు లాభం . మీరు ఏ పొరపాటు చేసినా కూడా మీకు లాభం ఉండదు. కావును మీరు మొట్టమొదట స్పీకర్‌ను గౌరవించండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఈ సభను హుందాతనంగా సజావుగా నడుపుకోడానికి ఈసభలో అనేక సందర్భాలలో మేము సూచనలు చేయడం జరిగింది. ప్రధానంగా 14వ తారీఖున ఆరంభమైనటువంటి ఈ మూడవ సెషన్‌లో చూస్తే ప్రజల నుంచే ఏమిటి మీ సభ ఎటువైపు నడుస్తుంది అనేటటువంటిది చిన్న పిల్లల నుంచే కాదు ముసలి వాళ్ల నుంచి పెద్దల నుంచి ఒక రకమైనటువంటి ఆవేదన వస్తూవుంది.

ఉ.10.30

మనలను పంపించింది ప్రజాసమస్యలు చర్చించమని. ఆ పనిచేయాలి తప్ప ఇక్కడ గొడవలు పెట్టుకోవటం, గందరగోళాలు సృష్టించటం, వాకౌట్లుచేయటం, పోడియంవద్ద అల్లరిచేయటం, బాయ్‌కాట్‌చేయటం, సస్పెండ్‌కావటం ఉండకూడదని ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పుడు 10.30 అవుతున్నది. సభ 8.30 నిమిషములకు సమావేశమౌతుంది. అంటే రెండు గంటలపాటు ప్రశ్నోత్తరాల సమయం జరిగింది. ఒక్కొక్క ప్రశ్నపై డిబేట్‌లాగా చర్చ జరుగుతోంది. ఒక ప్రశ్నపై ఉపప్రశ్నకు అవకాశం ఇచ్చినప్పుడు రిపిటీషన్ ఉండకుండా చూడాలి. ఒక్కొక్క ప్రశ్నకు అయిదారు నిమిషాలు ఇస్తే అన్ని ప్రశ్నలు పూర్తిచేయగలము. ఉన్న 60 నిమిషాల్లో ఒక్కొక్క ప్రశ్నకు 6 నిమిషాలకంటే ఎక్కువ కేటాయించలేము. తమరు కొంచెం ఫ్లెక్సిబుల్‌గా అందరికీ అవకాశం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఆలోచిస్తున్నారు. మీ ఓపికను మేము ప్రశ్నించదలచుకోలేదు. కాకపోతే రానున్న కాలంలో ఏవిధంగా కంట్రోల్‌చేయాలో అందరు చెప్పినట్లుగా మేమూ చెబుతున్నాము. మేము ఒక్క నిమిషం కూడా వృథాచేయటంలేదు. మా మంచితనాన్ని, మేము అనుసరిస్తున్న విధానాన్ని కూడా మీరు గమనంలోకి తీసుకోవాలి. ప్రధాన ప్రతిపక్ష పార్టీ నిర్మాణాత్మక సూచనలుచేయవచ్చు. కాకపోతే వ్యక్తిగత ఆరోపణలతోనే సమయం అంతా వృథా అయిపోతోంది. ఇటుసైడ్‌గాని, అటుసైడ్‌గాని ఒక విధానాన్ని అలవర్చుకుని హుందాగా వ్యవహరించినట్లయితే బాగుంటుంది. ఇష్యూ బేస్డ్‌గా చర్చలు జరిపితే బాగుంటుంది. సమయం కూడా వృథా కాదు, సమస్యలు చర్చించబడతాయి. ప్రజలు కూడా హర్షిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోని 12వ శాసనసభ సజావుగా కొనసాగింది, ప్రజల సమస్యలు చర్చించింది, నిర్మాణాత్మకమైన చర్చలు సాగాయి అనే మంచిపేరు వస్తుంది. ప్రభుత్వం ప్రతిపక్షాలుచేసే సూచనలను గమనంలోకి తీసుకుని విమర్శించటానికంటె సరైన సూచనలను పాటించటానికి కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ రకమైన ప్రయత్నాలు భవిష్యత్తులో కూడా కొనసాగించాలి. మీపట్ల ఏకవాక్య ప్రయోగం, అగౌరవపరచేవిధంగా మాట్లాడితే అది స్పీకర్ పదవికే కళంకం చేకూర్చుతుంది. ఈ పదవిలో మీరు ఉండవచ్చు, ఎవరైనా ఉండవచ్చు. కాని ఆ సీటుకు గౌరవం ఇవ్వవలసిన ఆవశ్యకత ఉన్నది. సమయపాలన పాటించి వీలైనంతవరకు ఈ సభను సజావుగా నడుపుకోవటానికి ప్రయత్నించాలని మా పార్టీ తరఫున ప్రధానంగా అప్పీలుచేస్తున్నాము. ఈ సభను హుందాగా నడుపమని, అనవసరంగా సభా సమయం వృథాచేయనీయవద్దని తమరికి అప్పీలుచేస్తున్నాము. తమరు కూడా అవసరమైతే కఠినచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, the MIM Party is of the opinion that the Leader of the House advice about conducting the House is well taken. But, it is not only the responsibility of the main opposition but it is the responsibility of the entire House. All political parties and all leaders have to really behave like law makers. At the same time, provocative statements should be avoided because once a sentence is uttered it cannot be taken back. It usually happens. Provocative statement from one side leads to another provocative statement from the other side. When we say we are leaders we should control the Members. So many times I have seen in this House whether it is the Leader of the House or the Leader of the Opposition - I am sorry to say - that really does not have control over the Members. If a Member of one political party is talking let him talk. It is unfortunate that when the Leader of the House waives hand and says be quiet nobody is keeping quiet. It is not only that we have to behave but we have to see that the people watch Proceedings through TV. Earlier thousands of viewers used to sit early in the morning, open TV and see what was happening in the Assembly. But, now, the viewer-ship is falling day-by-day. It is very sad to hear that the people are saying that they are seeing only shouting of slogans and provocative statements. We all need to sit together and see that

we do a very good business. The Leader of the House or the Leader of the Opposition need not be criticized unnecessarily.

It is the responsibility of all of us and we should behave like responsible people and we all should see that we should respect the Chair. There are so many instances wherein I have seen that respect to the Chair has not been given. I know that the Leader of the Opposition, Mr. N. Chandrababu Naidu had really created history in many fields and he was famous to be known as Hi-Tech Chief Minister and I hope that as Leader of the Opposition also he makes a very good achievement over here by discussing many number of issues so that our Hon'ble House attains a very high stature. In this Session there have been so many instances where provocative statements are made. But, I would like to go on record that Andhra Pradesh Legislative Assembly is far, far better than most of the Legislative Assemblies of India. Our Legislative Assembly is not like that of Assemblies of Uttar Pradesh, Bihar and Goa. We all know what has happened in Goa Assembly. Our Assembly is very nice. But, acrimonious scenes should be stopped. We will have to make sure that we will respect the Chair. We are bound to respect the Chair. We are law-makers and we have to set good examples. If we have a healthy discussion and if we play a constructive role I think more and more youngesters would like to come to this House representing the people. Now, a few youngesters are here. I hope we all sit together, discuss and jointly make all efforts to keep up respect for the Chair and conduct good business in the House.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఈరోజు క్వశ్చన్ అవర్‌లో చాలావరకు ఆల్ పార్టీస్ ఎమ్.పి.ఇ.ఓ.ల విషయంపైన ప్రెస్ చేశాయి తప్ప మరొకటి కాదు. ఇప్పుడు డిబేట్ ఎందుకు తీసుకువచ్చారో నాకు అర్ధంకావటంలేదు. దీనికంటే ఎక్కువ టెన్షన్స్ వచ్చిన రోజులు చాలా ఉన్నాయి. ఈరోజే ఈ సబ్జక్ట్ ఎందుకు తీసుకువచ్చారో నాకు అర్ధంకావటంలేదు. ఇంతకుముందు అక్బరుద్దీన్ ఓవైసీగారు మాట్లాడారు. ఈ హౌస్‌లో ఫ్లోర్‌లీడర్స్ అందరూ ఉన్నారు. అందరూ ఒకటి గుర్తుపెట్టుకోవాలి, ఒకటి ఆలోచించుకోవాలి. ఈ హౌస్‌కు ఒక ప్రత్యేకత ఉన్నది.

ఉ.10.40

అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఒక పక్కమొన్న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ సీ పీ ఐ, సీ పీ ఎం, టీ ఆర్ ఎస్ పార్టీలు కలిసి పోటీ చేశాయి. ఎం ఐ ఎం ఇండిపెండెంటుగానే పోటీ చేసింది. అదే విధంగా మేము బీ జే పీ కలిసి పోటీ చేశాము. మేము ఫ్రం ది బిగినింగ్ మాకు కూడా సరియైన అవకాశాలివ్వమని రిక్వెస్ట్ చేస్తూనే వున్నాము. అవకాశం రానప్పుడు ఒక్కోసారి గట్టిగా మాట్లాడి అవకాశం తెచ్చుకోగలుగుతున్నాము. మీకు అప్పీల్ చేసేదేమంటే మేము ఛైర్‌కు సహకరించడానికి సిద్ధంగా వున్నాము. కాబట్టి మాకు కూడా సమాన అవకాశాలివ్వడం గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ప్రస్తుత సభా నాయకులు గతంలో ప్రతిపక్ష నాయకులుగా వున్నప్పుడు చాలా బాగా ప్రభుత్వంతో సహకరించే వారని శ్రీ ఎం సత్యనారాయణ రావు గారన్నారు. వారు గత చరిత్ర తెలుసుకోకుండా మాట్లాడడంతో చాలా బాధ వేసింది. వారు గత సభలో లేరు. అప్పుడు వారు పీ సీ సీ ప్రెసిడెంట్‌గా వున్నారు. ఆయన మనసులో ఏముందో అది ఖచ్చితంగా మాట్లాడ లేదు. ఆయన మొహమాటంతో మాట్లాడుతున్నారు. ఆయన ఒక ఊరిలో ఒక మాటా, మరో ఊరిలో మరో మాట అదే విధంగా ఉదయం ఒక మాట , సాయంత్రం ఒక మాట మాట్లాడుతున్నారు. ఆయన రాజశేఖర రెడ్డి గారి వైపు చూస్తూ మాట్లాడితే అనుమానం వస్తుంది. ఆయన మనస్సాక్షితో మాట్లాడితే బాగుంటుంది. ఆయన మాకు ఇచ్చిన సజెషన్స్‌కు చాలా సంతోషం. నేను ఏ విధంగా వుండాలనేది నాకు బాగా తెలుసు. నా మీద ఎంత ఒత్తిడి వుందో, నేను ఎంత మానసిక క్షోభతో వున్నానో వారికి తెలియదు. ఆ పరిస్థితిలో వారు వుంటే అర్థం చేసుకోగలుగుతారు. నిన్న ఎంత బాధ వున్నప్పటికీ ఏదో గట్టిగా అసర్టివ్‌గా మాట్లాడానేమో కాని ఒక్క మాట కూడా పొల్లు పోకుండా మాట్లాడాను. అధ్యక్షా, నేను అప్పీల్ చేస్తున్నాను. మేము కో ఆపరేట్ చేస్తాము. మీరు వాస్తవాలు తెలుసుకుంటే బాగుంటుంది.

( టి ఆర్ ఎస్ సభ్యులు శ్రీ పి. శశిధర్ రెడ్డి గారి నుండి అంతరాయం )

అధ్యక్షా, ఎం సత్యనారాయణ రావు గారు చెబుతుంటే నేను గమ్మున మాట్లాడకుండా కూర్చున్నాను. క్రిటిసైజ్ చేసే ముందు వారికి వినే ఓపిక కూడా వుండాలి. వాళ్లు రూలింగ్ పార్టీలో వున్నామన్న విషయాన్ని గుర్తుంచుకోకుండా ఇంకా అపోజిషన్‌లోనే వున్నామన్నట్లుగానే మమ్మల్ని విమర్శిస్తున్నారు. ఒకసారి గతంలో జరిగిన విషయాలు గమనించండి. ఇదే శాసన సభలో గతంలో ప్రతిపక్ష ంలోవున్నప్పుడు " స్పీకర్‌పై ప్రభుత్వం ఒత్తిడి - అందుకే మాపై సీత కన్ను...."వివరణ కోసం వై ఎస్ పట్టు...., వాగ్వాదం...., వాకౌట్ కూడా చేశారు..... అదే మాదిరిగా "లీడర్ ఆఫ్ ది అపోజిషన్ వై ఎస్ సారీ...... ....."అధ్యక్షా, అయన మాదిరిగా మేము బ్యాలన్స్ తప్పి మాట్లాడలేదు. అదే మాదిరిగా అధ్యక్షా, ఈ హౌస్‌లో మీరు చూశారు. ......అమ్మా!.......... ఓ అమ్మా!....... ఓమ్మో.......... అధ్యక్షా, ఇవన్నీ మరచిపోలేదు. నేను అవి మాట్లాడడం లేదు. ఇప్పుడు వీళ్లు నీతులు చెప్పడం చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు వుంది. ఒకసారి గత చరిత్ర చూస్తే బాగుంటుంది. మీకు కూడా అర్థమౌతుంది. తప్పకుండా మేము మీతో పూర్తిగా సహకరిస్తాము. అదేమాదిరిగా మేము ప్రధాన ప్రతిపక్షం అన్న విషయాన్ని గుర్తించి ఎప్పటికప్పుడు మాకు అవకాశాలివ్వండి. మమ్మల్ని సమానంగా చూడండి. ఆ విధంగా చూస్తే నూటికి నూరు శాతం మేము మీకు కో ఆపరేట్ చేస్తాము. ఈ హౌస్‌ను రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకెళ్లడానికి, హుందాగా నడుపుకోడానికి ఆ విధంగా పూర్తిగా సహకరిస్తామని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు): అధ్యక్షా, డాక్టర్ వై ఎస్ రాజశేఖర రెడ్డి గారు లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌గా వున్నప్పుడు ఎన్నడూ వెల్‌లోకి పోలేదు. That record has to be set right. ఎప్పుడైనా, ఏదైనా పొరపాటుగా మాట్లాడినప్పుడు ఇమ్మీడియట్‌గా ఆ మాటలను విత్‌డ్రా చేసుకునేవారు. నిన్న కూడా పొరపాటున మాట్లాడిన మాటలను విత్‌డ్రా చేసుకున్నారు. అదే విధంగా ఆ విషయాలను గమనించి లీడర్ ఆఫ్ ది అపోజిషన్ కూడా రెండు రోజులుగా జరిగిన సంఘటలలో తన పొరపాట్లు వుంటే విత్‌డ్రా చేసుకుంటే అందులో తప్పు లేదు. కాబట్టి ఇప్పటికైనా వారు విత్‌డ్రా చేసుకుంటే మంచి పద్ధతిగా వుంటుందని తెలియజేస్తున్నాను.

డా. జి .విజయరామారావు: స్పీకర్ సర్, ఈ శాసన సభ లో వ్యవహారాలు కాని కార్యక్రమాలు కాని కొన్ని రూల్స్‌కు అనుగుణంగా, నియమ నిబంధనల మేరకు రోజువారీ కార్యక్రమాలు నడవవలసివుంటుంది. ప్రతి రోజూ ఈ సభలో చేపట్టబోయే చర్చలు, వ్యవహారాలు నియమనిబంధనలకు అనుకూలంగా చేపట్టబడతాయి. ఈ సభలో మొదటి నుంచి కూడా సభా వ్యవహారాలకు సంబంధించిన రూల్స్‌ను నిబంధనలను పక్కన బెట్టి ఎలాంటి రూల్స్ లేకుండానే ప్రతిసారీ చర్చ నడిపిస్తున్నారు. ఆ విధంగా వారు మాట్లాడుతున్న సందర్భంలో ఏ రూల్ క్రింద మాట్లాడుతున్నారో మరిచిపోయి చర్చలు లేవనెత్తుతున్నారు. దీని వల్ల చాలా సందర్భాలలో ప్రజా సమస్యలు, ప్రజా ప్రయోజనాలకు ప్రాముఖ్యత చూపించకుండా కేవలం వారి వ్యక్తిగత ప్రాముఖ్యతను, వారి పార్టీ ప్రాముఖ్యతను ప్రదర్శించడానికి సభ్యులు ఎక్కువ సందర్భాలలో గొడవలు, గలాటాలు చేయడం జరుగుతున్నందువల్ల నిజంగా రూల్స్‌కు అనుగుణంగా చర్చలు జరగడం లేదు. ఇంతకు ముందు గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడారు. స్పీకర్ పట్ల దురుసుగా ప్రవర్తించడం వల్లనే అటు వైపు వారు ఇటు వైపు వచ్చారని అనుకుంటున్నందువల్లనేమో ఈ విధంగా ప్రవర్తిస్తే రాబోయే కాలంలో మేలు జరుగుతుందని, ప్రజలు తమను ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నారేమో కాని అది ఎంత వరకు సమంజసం అనేది కాలమే నిర్ణయిస్తుంది. శాసనసభకు సంబంధించినంత వరకు Speaker is the highest authority in the House. కొన్ని సందర్భాలలో క్లిష్ట సమస్యలు వచ్చినప్పుడు స్పీకర్ గారు ఫ్లోర్ లీడర్స్ అందరి అభిప్రాయాలు తీసుకుంటున్నారు. నేను లోక్‌సభలో ఐదు సంవత్సరాలున్నాను. అక్కడ గమనించిన మేరకు అక్కడ స్పీకర్ గారు He did not elicit any opinion from the Floor Leaders. Ultimately, the Speaker was taking decision on his own as per the situation and as per the occasion arising in the House. అయినప్పటికీ ఇక్కడ శాసన సభ స్పీకర్ అందరి అభిప్రాయాలను సేకరించి ఒక నిర్ణయం తీసుకుంటే దానికి అన్ని రాజకీయ పక్షాలూకట్టుబడి వుండాల్సిన అవసరముంది. స్పీకర్ గారి నిర్ణయం నిబంధనలకు అనుగుణంగా లేకపోతే, రూల్స్‌కు వ్యతిరేకంగా వుంటే దానిని మనం ప్రొటెస్ట్ చేయవచ్చు, చర్చకు పెట్టవచ్చు లేదా

ఆందోళన చేయవచ్చు. ఇక్కడ నిబంధనల మేరకు ప్రతి రోజూ సభా కార్యక్రమాలు, చర్చలు కొనసాగడానికి వీలుగా ఇక్కడున్న పార్టీల యొక్క సభ్యుల నిష్పత్తికి అనుగుణంగా సమయం కేటాయించాలి. అయితే సభ్యుల సంఖ్యను పక్కన బెట్టి ఎవరు గొంతుఎక్కువగా ఉపయోగిస్తారో, ఎవరు అల్లరి చేస్తారో వాళ్లే సమయాన్ని లాక్కోగలుగుతున్నారు. కాబట్టి అలాంటి వాటికి అవకాశమివ్వకుండా స్పీకర్ గారు రాజకీయ పార్టీల సంఖ్యా బలానికి అనుగుణంగా సమయాన్ని కేటాయించాలని కోరుతున్నాను. అదేవిధంగా స్పీకర్ పట్ల దురుసుగా ప్రవర్తించకుండా మర్యాదగా ప్రవర్తించవలసిన బాధ్యత ప్రతి సభ్యునిపైనా వుందని గుర్తు చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.
ఉ.10.50

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, విజయరామారావుగారు చెప్పిన దాంతో మేము పూర్తిగా ఏకీభవిస్తున్నాం. కాని మాకు ఎన్ని ఓట్లు వచ్చాయి, వాళ్ల అలయన్స్‌కు ఎన్ని ఓట్లు వచ్చాయో చూసి దాని ప్రకారం ప్రపోర్షనేట్‌గా సభలో సమయం కేటాయిస్తే బాగుంటుందని మా అభిప్రాయం .

డా .జి. విజయరామారావు : అధ్యక్షా, ఓట్ల సంఖ్య గమనంలోకి రాదు. పార్టీలకు సంబంధించి శాసన సభలో ఉన్న సభ్యుల సంఖ్యను మాత్రమే గమనంలోకి తీసుకుని సమయం కేటాయించాలి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గతంలో ఇదే అసెంబ్లీలో చాలా మంది మంచి మేధావులుండి చర్చలలో పాల్గొన్నారు. పుచ్చలపల్లి సుందరయ్యగారు, జైపాల్‌రెడ్డిగారు, జూపూడి యజ్ఞ నారాయణ వంటి మేధావులు కౌన్సిల్‌లో వుండి ఎంతో అంకితభావంతో ప్రజా సమస్యలపై చర్చించేవారు. వారు మాట్లాడుతున్నపుడు వినేవాళ్లు అందరూ కూడా ఎంతో గౌరవం ఇస్తూ వినేవాళ్లు . కాలక్రమేణా మనం అవలంబిస్తున్న విధానాలు, రాజకీయాల కారణంగా ఈ సభ గౌరవం తగ్గిపోతూ వస్తోంది. ఈ విషయాన్ని అందరూ కూడా గమనించి ఆలోచించవలసిన అవసరం వుంది. నేను విద్యార్థిగా వున్నపుడు కౌన్సిల్ సమావేశాలను చూడడానికి వచ్చే వాణ్ణి . రోశయ్యగారు కూడా అప్పుడు కౌన్సిల్‌లో వుండేవారు. మేము ఆ సమావేశాలకు మార్నింగ్ వెళితే సాయంకాలం వరకు అలాగే చూస్తూ వుండిపోయేవాళ్లం . సభ ఎంతో హుందాగా నడిచేది, రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల మీద చర్చలు జరిగేవి. ఎంతో ఫలప్రదంగా జరిగే ఆ చర్చలను బయటి వాళ్లు కూడా గమించేవాళ్లు . కాని కాలక్రమేణా ఇది తగ్గుతోంది. నిజానికి ఈ సభ ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకరావడం జరుగుతుంది. మనమందరమూ కూడా ఈ సభ యొక్క విలువను, గౌరవాన్ని, ప్రతిష్టను పెంచవలసిన వలసిన అవసరం ఎంతైనా వుంది, ఆ దిశలో మనమందరమూ కలిసి ప్రయత్నం చేద్దామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఈ సభకు అయ్యదేవర కాళేశ్వరరావుగారు మొట్టమొదటి స్పీకర్‌గా పని చేశారు. నిజానికి ఆయనకు పద్మభూషన్ అవార్డు కూడా వచ్చింది. సమాజంలో అటువంటి స్థానం సంపాదించుకోవడానికి మనమందరమూ కృషి చేయాలి.

ఈనాడు ఛైర్‌కు తెలుగుదేశం పార్టీ వాళ్లు గౌరవం ఇవ్వడం లేదని రూలింగ్ పార్టీ వాళ్లు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచే తెలుగుదేశం పార్టీ వాళ్లు నేర్చుకున్నారు, ఇది ఈనాడు కొత్తగా వచ్చింది కాదు కదా . దయచేసి మనమందరమూ ఈ సభలో మంచి సాంప్రదాయాలను పాటించాలి, స్పీకర్‌ను అందరూ గౌరవించాలి. స్పీకర్‌ను గౌరవించకుండా ఎవ్వరూ ఉండకూడదు. అలా వుండడం ఏమాత్రం సమంజసం కాదని మనవి చేస్తున్నాను. హౌస్‌లో సభ్యుల సంఖ్య తక్కువగా వున్న పార్టీలకు, ప్రతిపక్షానికి స్పీకర్ గారే అండగా వుండాలి. మీరు అండగా వుండకపోతే ఇంకెవరు వుంటారు అధ్యక్షా? మీరు మాకు అండగా లేకపోతే ఎలా? మాకు పూర్తి రక్షణ కల్పించి, ప్రజా సమస్యలపై శాసనసభలో మా వాణిని వినిపించిడానికి అవసరమైతే అధికార పార్టీకి తక్కువ సమయాన్ని కేటాయించి మాకు ఎక్కువ సమయం కేటాయించండి. మేము ప్రజల పక్షాన పోరాటం చేస్తాం కాబట్టి మాకే ఎక్కువ సమయాన్ని కేటాయించాలని కోరుతున్నాను. విదేశాలలో స్పీకర్ ప్రజల పక్షానే వుంటారు, ప్రతిపక్షానికి రక్షణ

కల్పిస్తారు. ఇక్కడ కూడా అదే విధంగా చేయాలని కోరుతున్నాను. ఇప్పటికే మీరు చేస్తున్నారు, కాదనడం లేదు, ఇంకా కొంచెం ఎక్కువ రక్షణ కల్పించి, మాకు మాట్లాడడానికి ఎక్కువ అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. ఈ సభలో ఎవరైనా మాట్లాడుతున్న పుడు రన్నింగ్ కామెంట్రీ చేస్తున్నారు, ఎందుకండీ ఇది? ఎవరైనా మాట్లాడుతున్నపుడు అడ్డుపడడం మంచి పద్ధతి కాదు. మంత్రులు గాని, సభ్యులు గాని మాట్లాడుతున్నపుడు ఎదుటి వారి కుటుంబ సభ్యుల పేర్లను ప్రస్తావిస్తూ వ్యక్తిగత ఆరోపణలు చేయడం, సంబంధం లేని వారి గురించి హౌస్‌లో మాట్లాడడం జరుగుతోంది. ఎథిక్స్ కమిటి పని చేస్తోందో లేదో తెలియదు గాని వెంటనే మీరు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయండి. ఎథిక్స్ కమిటీ ద్వారా ఒక నియమావళిని రూపొందించి అందరూ పాటించ మని చెప్పండి. ఎవరెవరు పాటించకుండా నియమావళిని ఉల్లంఘించారో వారి పేర్లను డిక్లేర్ చేసి తగు చర్యలు తీసుకోండి. ఈ విషయం ప్రజలకు కూడా తెలియాలి. ఈరోజు నాకు జరిగిన విషయాన్ని బాధతో చెబుతున్నాను. ఉదయం రోశయ్య గారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులు విలువైన ఆస్తులు, వాటిలో ప్రభుత్వ కార్యాలయాలు ఏవిధంగా ఏర్పాటు చేస్తామని అంటే, సెక్రటేరియట్ కూడా విలువైన ఆస్తే కదా దాన్ని కూడా అమ్మేస్తారా? అని నేను అడిగానే తప్ప అందులో మరొక ఉద్దేశ్యమంటూ ఏదీ లేదు. ఆయన లేచి మరొక మాట అన్నారు. అది భావ్యం కాదు. అధ్యక్షా, మాకు రక్షణ కల్పించవలసిన బాధ్యత మీమీద వుంది. అన్ని రకాలుగా మేము మీకు గౌరవం ఇస్తాం . ఛైర్‌ను పూర్తిగా గౌరవిస్తూ ఏ విషయంలో కూడా అవమానం జరగకుండా చూస్తామని ఈ సందర్భంగా తెలియ జేస్తున్నాం .

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్) ః అధ్యక్షా, Speaker post is the highest and honourable post ..అని మేము పుస్తకాలలో చదువుకున్నాం . దాదాపుగా 150 మందిమి కొత్తగా ఎన్నికై ఈ శాసనసభకు వచ్చాం . ప్రధాన ప్రతిపక్షం అని చెప్పబడే తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు స్పీకర్‌గారిని ఏకవచనంతో సంభోదిస్తారని మేము అనుకోలేదు. శాసనసభకు సంబంధించి హైయస్ట్ పోస్టు అయిన స్పీకర్ గారిని ఉద్దేశించి మాట్లాడుతూ కించపరిచే విధంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదు. మేము తొమ్మిది రోజుల నుంచీ చూస్తున్నాం, జీరో అవర్ లేకుండా మాకు సంబంధించి అనేక మైన ప్రజా సమస్యల మీద మాట్లాడ డానికి అవకాశం లేకుండా వాళ్లు అడ్డుపడుతున్నారు, ప్రజలకు నష్టం కలిగిస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ గాని, ఇతర పక్షాలు గాని స్పీకర్‌గార్కి మంచి మర్యాద ఇవ్వాలని కోరుతున్నాను. మీరు ఇచ్చే రూలింగును గౌరవించాలి . Speaker's word is a law in the House కాబట్టి దాన్ని కూడా తూ.చా . తప్పకుండా పాటించాల్సిన అవసరం వుంది. కొత్త వాళ్లం వచ్చాం, శాసనసభ ఆవిధంగా ఉంటుందనుకున్నాం, లోపలికి వచ్చిన తర్వాత ఈవిధంగా ఉంటుందని అనుకోలేదు.

శ్రీమతి డి. కె. అరుణ(గద్వాల) ః అధ్యక్షా, మేము శాసనసభకు మొదటిసారిగా ఎన్నికయ్యాం . కొత్తగా ఎన్నికైన సభ్యులు ఈ సభలో సగం మంది వున్నారు. ఇక్కడ పరిస్థితి చూస్తుంటే, సీనియర్ సభ్యులనుంచి మేము నేర్చుకోవలసిందేమిటో అర్థం కాని పరిస్థితుల్లో కొత్త సభ్యులం ఉన్నాం . సభలో ప్రజల సమస్యలు చర్చించాలా, లేక సభను అడ్డుకోవాలా – వీటిలో ఏమి నేర్చుకోవాలో అర్థం కాని పరిస్థితుల్లో వున్నాం . గత సమావేశాలలో గాని, ఈ బడ్జెటు సెషన్‌లో గాని చూస్తున్నాం, ప్రజా సమస్యలపై చర్చించడానికి అవకాశం లేకుండా అడ్డుపడే విధంగా ప్రధాన ప్రతిపక్షం వ్యవహరించింది. కొత్త సభ్యులమైన మాకు ప్రజా సమస్యలపై చర్చించడానికి అవకాశమే రాకుండా చేస్తున్నారు. సభను హుందాతనంగా నడుపుకోవాలేగాని ఈవిధంగా వ్యవహరించడం సమంజసం కాదు. వాళ్లు ఎన్నో సార్లు దురుసుగా ప్రవర్తించి సభా మర్యాదలను మంట కలిపారు. మొదటి సారిగా మాట్లాడడానికి నాకు ఇప్పుడు అవకాశం వచ్చింది. సభలో ఉన్న వారందరూ గౌరవించవలసిన వ్యక్తి అయిన సభాధ్యక్షుణ్ణి ఏకవచనంతో సంభోదించి అవమాన పరచడం చాలా దారుణం . సీనియర్ సభ్యులు చాలా మంది ఈ సభలో వున్నారు. వారు ఏ పార్టీకి చెందిన వారైనా సరే, వారి నుంచి కొత్త సభ్యులు నేర్చుకునే విధంగా , ఎన్నో విషయాలను వారి నుంచి కొత్త సభ్యులు తెలుసుకునే విధంగా ప్రవర్తించాలని, ఆ విధంగా వ్యవహరిస్తూ ఈ సభా హుందా తనాన్ని కాపాడ వలసిన బాధ్యత వారి పైన కూడా వుందని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, మీరు హుందాగా వ్యవహరిస్తూనే, సమయాన్ని బట్టి కఠినంగా వ్యవహరించవలసిన అవసరం కూడా వుంది. మీరు మొన్న తెలుగుదేశం పార్టీ సభ్యులను సస్పెండ్ చేశారు, వారితోబాటు ఆ పార్టీ సభ్యులైన నాగం జనా

ర్ధన్ రెడ్డి గార్ని కూడా  సస్పెండ్ చేయడం జరిగింది.   పదిరోజుల వరకు వారిని హౌస్ నుంచి సస్పెండ్ చేసినా వెంటనే మరుసటి రోజు ఆ సస్పెన్షన్‌ను మీరు  ఎత్తేయడం జరిగింది.

ఉ.11.00

ఎంతోమంది ప్రజలు అడిగారు.  ఆ వ్యక్తి అసెంబ్లీ సమావేశం జరిగేటప్పుడు  చాలా గందరగోళం సృష్టిస్తున్నాడు.  పది రోజులు సస్పెండ్ చేశారు.  ఆ సస్పెన్షన్‌ను  ఎందుకు ఎత్తి వేశారని అడిగారు.  అతని మీద కఠినంగా వ్యవహరించవలసిన అవసరం ఉంది.  సభను హుందాగా జరిపేలా  చూడాలని కోరుతూ  సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎల్. రాజారావు(పాడేరు): అధ్యక్షా, సభా సమయం వృధా అవుతున్న విషయం మనందరికీ తెలుసు.  సభా సమయం వృధా కాకుండా ఇప్పుడున్న సభ నిర్వహణకు సంబంధించి నిబంధనలు ఏమున్నాయో , ఆ విధంగా అమలు పరిస్తే  సభా కార్యక్రమాలు సజావుగా నడవడానికి అవకాశం ఉంటుంది.  వాటిని పరిశీలించి  సభా సమయాన్ని  అనవసరంగా వృధా చేసిన వారిని మీ యొక్క  విచక్షణాధికారాలు ఉపయోగించి , వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.  పాలక పక్షం వారు మాట్లాడేటప్పుడు ప్రతిపక్షం వారు, ప్రతిపక్షం వారు మాట్లాడేటప్పుడు పాలక పక్షం వారు హేళన చేసే పద్ధ ఉంది.  అది సరైన సాంప్రదాయం కాదు.  అటువంటి పరిస్థితిని సరిదిద్దాలని కోరుతున్నాను.  పోడియం దగ్గరకు వచ్చి గౌరవ స్పీకరు మొహం మీద చేతులు  పెట్టి, టచ్ అయ్యే విధంగా  కొంతమంది సభ్యులు ప్రవర్తిస్తున్నారు.  ఈ విషయాలను ప్రజలు చూస్తున్నారు. చాలామంది ఫోన్లు చేసి అడుగుతున్నారు.   చట్టసభా  లేక చేపల మార్కెటా? అని అడుగుతున్నారు.  చేపల బజారు కంటే హీనంగా దిగజారిపోయిందని అంటున్నారు.  ఇటువంటి పరిస్థితిలో మార్పు తీసుకురావాలని మా పార్టీ తరపున  కోరుతున్నాను.

శ్రీ సి.నర్సిరెడ్డి (మక్తల్): అధ్యక్షా, ఈ శాసనసభ అత్యున్నతమైనది.   8 కోట్ల జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్న సభ్యులు ఈ సభలో ఉంటున్నారు.  8 కోట్ల ప్రజానీకం యొక్క మాటను వినిపించడానికి కేవలం 294 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు.  ఈ సభ యొక్క ప్రాముఖ్యత  ఏమిటో అందరికీ తెలుసు.  ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు.  ఈ సభ హుందాతనాన్ని  మర్యాదను కాపాడవలసిన బాధ్యత అందరికీ ఉంది. ఈ సభ మర్యాదను కాపాడకపోతే మనకు కూడా మర్యాద ఉండదని అందరూ గమనించాలని మనవి చేస్తున్నాను.  ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని  దేశాన్ని తీర్చి దిద్దేవారని, మనకు కావలసిన విధానాలు రూపొందిస్తారని మనలను ఇక్కడికి పంపిస్తారు.  వాటిని మరచిపోయి మన ఇష్టానుసారంగా ఒకరొకరు పోటీ పడుతూ   ఆలోచన లేకుండా మాట్లాడితే   ప్రజల మీద మర్యాద లేకుండా అవుతుంది.   ఈ విషయాన్ని గమనించాలని మనవి చేస్తున్నాను.  ప్రతిపక్షంలో ఉండే వారు కాని అధికారంలో ఉండే వారు కాని మాట్లాడేటప్పుడు ఒకటి  జ్ఞాపకం ఉంచుకోవాలి.  అంటే మనమంతా రాజకీయ  నాయకులము.  రాజకీయ నాయకులకు  మర్యాద లేకుండా పోయినప్పుడు ప్రజల కోరికలను తీర్చలేమని తెలియ చేస్తున్నాను.  ఈ సభను మర్యాద పూర్వకంగా నడిపించుకోవాలి.   సభలో   ప్రజల సమస్యలు పరిష్కారం కావాలి.   మనం జనాభాను దృష్టిలో ఉంచుకోవడం లేదు.  ఏది ఇష్టం వస్తే  అది మాట్లాడుతున్నాము.  ప్రజల సమస్యలు కూడా చర్చించే  అవకాశం ఉంది.  స్పీకర్ తప్పకుండా అనుమతించే అవకాశం ఉంది.   దానికి కొన్ని రూల్సు, కొన్ని పద్ధతులున్నాయి.   అవలంబించే పద్ధతి ద్వారా ముందుకు సాగిపోతే అన్ని కార్యక్రమాలు ముందుకు సాగుతాయి.   లేకపోతే సవ్యంగా సాగవు.   సభకు మర్యాద ఉండదని మనవి చేస్తున్నాను.   సభాపతి ఎవరున్నారో ఆ సభాపతి మర్యాదను కాపాడలేకపోతే ఈ సభకే మర్యాద లేదు.  ఈ సభ నడవదు.  సభ  నడవనప్పుడు  సభ ఉండి  ఏమి లాభం?   ఒకవేళ మన కోరిక సభాపతి, ప్రభుత్వం తీర్చలేనప్పుడు మన మాటలు విననప్పుడు  మనం ప్రొటెస్ట్ చేసే అవకాశం ఉంది మనకు.   దానిని కాదని ప్రవర్తిస్తే సమంజసం కాదు.  అంగీకార యోగ్యంగా ఉండదని మనందరం గమనించాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎన్.జనార్థన్ రెడ్డిః అధ్యక్షా, నిన్న మీరు ఒక నిర్ణయం తీసుకున్నారు. లెజిస్లేటివ్ పార్టీ మినిస్టరుగారు మూవ్ చేశారు. సభ ఆమోదించిందన్న విషయం అందరికీ తెలుసు. దీనిని తప్పు పట్టడం ఇగ్నోరెన్సు అనాలో ఏమో తెలియదు. మీరంటే అపారమైన గౌరవము. మేము ఎన్నడూ మిమ్ములను కించపరచాలనో, ఛెయిర్‌ను అనాలనో కాదు. నేను మొట్టమొదటిసారిగా అసెంబ్లీకి రాలేదు. మీరున్నన్ని సార్లు నేను కూడా అసెంబ్లీలో ఉన్నాను. నాకు కూడా బాధ అయింది. సస్పెండుకు గురి కావడం నాకు చాలా బాధ అనిపించింది. ఎవరైనా సస్పెన్షన్‌కు గురి కావాలని అనుకుంటారా? మా శాసన సభ్యుడు చనిపోతే బాధగా ఉందంటే గౌరవనీయులైన రోశయ్యగారు రెచ్చగొట్టే విధంగా ఇంత లావున్నావు నీకేమి వస్తుందంటే ఇదేమైనా గౌరవమా? రికార్డులో ఉంది సర్ నేను బాధ పడుతున్నాను. ఇటువంటి ఇగ్నోరెన్సుతో మాట్లాడే మాటలు మరల మాట్లాడవద్దని శ్రీమతి అరుణగారికి మనవి చేస్తున్నాను.

శ్రీమతి గల్లా అరుణ (చంద్రగిరి)ః అధ్యక్షా, ఇంతకుముందు సభలో స్పీకర్‌ను అమ్మా అని రాజశేఖర్ రెడ్డిగారు అంటే అప్పుడు చంద్రబాబు నాయుడుగారు తప్పు పట్టారు. ఆరోజున నేను కూడా మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా గౌరవ సభ్యులు ప్రతిపక్ష నాయకులు, ముఖ్యమంత్రిగారు , నేను రాయలసీమ నుండి వచ్చిన వారమే. రాయలసీమలో ఆడవాళ్లను అమ్మా అని, మగవాళ్లను అన్నా అనడం సాంప్రదాయం . అమ్మా అనేది సమాజంలో ఒక గౌరవ ప్రదమైన పదం . అసలు దూడ పుట్టగానే అమ్మా అని అరుస్తుంది. ఏ భాషలో అయినా మా అనే పదం వస్తుంది. అమ్మా అనడంలో తప్పు లేదు. దాని గురించి లాస్ట్ టైమ్ సభలో నేను ఉన్నాను కాబట్టి నేను కూడా మాట్లాడాను. ఇంతకుముందు మేము సభలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, ఇప్పటి ప్రతిపక్ష నాయకులు మేమెంత మాట్లాడినా ప్రజా సమస్యల గురించి ఏది మాట్లాడినా ప్రజలందరూ చూస్తున్నారు, ప్రజలందరూ చూస్తున్నారని, సమస్యల గురించి మాట్లాడాలని చెప్పేవారు. కాని వారు ఒక్కరోజు కూడా సభ జరగనివ్వడం లేదు. ప్రజలందరూ ఇప్పుడు కూడా చూస్తున్నారు. మేము కూడా పొద్దున నుండి వచ్చి ఇక్కడ కూర్చుంటున్నాము. మా మహిళల మనోభావాలు చెప్పుకునే పరిస్థితి కల్పించాలి. ఈ సభను మర్యాదగా జరుపుకోవాలి. సమస్యలను చర్చించుకోవాలి. తొమ్మిదేళ్లు ఏదయితే చెప్పారో ప్రజలందరూ చూస్తున్నారని అన్నారు. ఈ రోజు కూడా అదే గుర్తు పెట్టుకొని ఈ సమస్యల పట్ల గౌరవం ఉంచాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.
ఉ.11.10

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) ః అధ్యక్షా, అనుకోకుండా శాసన సభలో శాసన సభ మర్యాదల గురించి, నీతి నియమాల గురించి చిన్న చర్చ జరిగినందుకు ఒకందుకు సంతోషముగా వుంది కాని సందర్భాన్ని పరిశీలిస్తే ఇవాళ, ఈ పూట వివిధ రాజకీయ పక్షాలు, వ్యక్తులందరి అభిప్రాయాలు తీసుకోవలసిన సన్నివేశం, సందర్భాన్ని పరిశీలిస్తే ఇది ఒక విధంగా అనుచితమనే అభిప్రాయమును నేను వెలిబుచ్చుతూ మీ దృష్టిని ఆకర్షిస్తున్నాను. మర్యాదలు, నిబంధనలు, నిబంధనల ప్రకారం వ్యవహరించేటటువంటి పద్ధతి, మర్యాదలను ఆచరణలో పెట్టే బాధ్యత ప్రతిపక్ష నాయకులు, సభా నాయకులు, అన్ని పార్టీల నాయకులు, అంతకంటే తక్కువ బాధ్యత లేనటువంటి, ఇంకా అధికంగా బాధ్యత వున్నటువంటి అధ్యక్షులు, అందరమూ కలసి తమ తమ స్థానాలలో శక్తియుక్తులు పూర్తిగా ఉపయోగించి మర్యాదలను పెంచి, ఈ సభా గౌరవాన్ని పెంచి, మన చర్చల స్థాయిని ఉన్నత స్థాయికి లేవనెత్తి, ఈ దేశంలో మనమందరమూ కూడా ప్రజాస్వామ్యానికి నూతన విలువలను సమకూర్చి, ఆ విధంగా కృతార్థులం కావడమనేది మనందరి కర్తవ్యం. ఈ కర్తవ్య నిర్వహణలో ప్రజల సమస్యలను చాలా స్పష్టముగా తీసుకువచ్చి చర్చించి పరిష్కరించే ప్రయత్నాలు చేయడం మనందరి విధి. ఆ కర్తవ్య నిర్వహణలో ఈనాడు జరిగిన చర్చలు ఒక విధంగా దోహదకారిగా వున్నాయి. ఎథిక్స్ కమిటీ వుందా? అని ఒక మిత్రుడు అన్నారు. ఎథిక్స్ కమిటీ వుండి ఏమి చేయాలో తోచకుండా రెండు, మూడు పర్యాయములు సమావేశమై, ఈ సందర్భముగా మనం చేయగలిగింది ఏమిటి? ఎలా చేస్తే బాగుంటుంది? అనేటటువంటి ప్రాతిపదిక, ప్రాథమిక చర్చలలో నిమగ్నమై వున్న సందర్భములో ఈ రోజు మనం ఇవన్నీ చూస్తున్నాము.

అధ్యక్షా, అఖిలపక్ష అభిప్రాయాలు తెలుసుకొని సభాధ్యక్షులు ఒక జటిల సమస్య పైన వెలుతురు ప్రసరించడానికి సలహాలు తీసుకుంటారు. ఎథిక్స్ అనేవి కాని, మర్యాదలు అనేవి కాని వేదికపైన సభలో అన్ని పక్షాల నాయకులు చర్చించి, నిర్ణయించగలిగే సబ్జెక్ట్ కానే కాదు. నేను ఇలా అంటున్నందుకు మీరు బాధపడకూడదు. ఇది ప్రతిపక్ష నాయకుడు ప్రశ్నోత్తరాల సమయంలో వాకౌట్ చేయడానికి ముందు, ప్రొటెస్ట్ చేయడానికి అనుమతి ఇవ్వమని కోరినప్పుడు తాము కొద్దిగా అసహనాన్ని ప్రదర్శించిన సందర్భములో వారు ఖచ్చితంగా ఈ అభిప్రాయాన్ని వినండి, ప్రశ్నోత్తరాల సమయం అయినప్పటికీ మేము ప్రొటెస్ట్ చేసే అధికారం వుందని చెప్పి వారు విన్నవించుకోవడం, మీరు దానిని అనుమతించడం, ఆ విధంగా ప్రొటెస్ట్ తెలుపుకోవడం, ఆ చర్చ సందర్భముగా సభా నాయకుడు ఇలా అధ్యక్షుల పైన అనుచితమైన వత్తిడి తెచ్చే విధం, ప్రతిపక్ష నాయకుడి విధానం బాగులేదని చెబుతూ, దీని పైన అభిప్రాయాలు తీసుకోండని వారు సలహా చెప్పడం, దానిని మీరు పాటిస్తూ అమలు పరచడం వంటి తీరు చూస్తుంటే ఇది కూడా సందర్భోచితం కాదు అని మనవి చేయడానికి బాధ పడుతున్నాను. ఏదేమైనా ఇంతమంది పెద్దలు, ఇంత మంది బాధ్యత కలిగిన వారు సభా నాయకులు, వివిధ ప్రతిపక్ష పార్టీల నాయకులు మరొక్కసారి సభ యొక్క రీతుల గురించి, సభా మర్యాదల గురించి తమ విలువైన అభిప్రాయాలు చెప్పి అధ్యక్షుల వారికి అనుబంధముగా, అధ్యక్షుల వారిని పూర్తిగా గౌరవించుకుంటూ, పీఠాన్ని గౌరవించుకుంటూ చర్చలను సమయోచితంగా, సమున్నత స్థాయికి లేవనెత్తుతామని వాగ్దానాలు చేసే సందర్భము కలగడం నాకు చాలా సంతోషముగా వుంది. ఈ సభా మర్యాదలను కాపాడడం మనందరి బాధ్యత. అధ్యక్షులతోబాటు అందరు వ్యక్తులమూ కూడా పరిణితి చెందవలసిన అవసరం వుంది. ఇప్పుడే కాళేశ్వరరావు గారి గురించి జ్ఞాపకం చేశారు. నేను వారితో మాట్లాడేటప్పుడు ఆ రోజులలో, 50వ దశకంలో వారు నాకు నేర్పిన పాఠం అదే. అందరమూ నేర్చుకుంటూ వున్నాము. అయితే ఆయన అప్పటికే ఎనభై సంవత్సరములు దాటినవారు. నేర్చుకోవాలని ఆయన అప్పుడే చెప్పారు. కాబట్టి ఈ మర్యాదలు, వ్యవహరించే పద్ధతులు, సమస్యల పైన అవగాహన నిత్య నూతనమైన విద్యార్థులుగా మనం అర్థం చేసుకుంటూ అభివృద్ధి చెందవలసిన అవసరం వుంది. ఏది ఏమైనప్పటికీ ఇవాళ ఈ చర్చ ఉపయుక్తముగా సమాప్తం అవుతున్నందుకు, దీని వలన మనమందరమూ కూడా ఒక గుణపాఠం నేర్చుకొని, ఎవరి స్థానంలో వారు, ఎవరి స్థాయిలో వారు మరింత ఉన్నతమైన దశకు చేరుకునే ప్రయత్నం చిత్తశుద్ధితో చేయాలని చెప్పి క్షమించుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఈనాడు మనమందరమూ కూడా సభలో ప్రవర్తించవలసిన తీరు గురించి, సభాపతి పట్ల చూపించవలసిన మర్యాద గురించి చర్చించుకోవలసి రావడమే దురదృష్టకరము. ఇది ఎవరికీ సంతోషకరమైన పరిణామం కాదు. కాకపోతే సభలో జరుగుతున్న సంఘటనలు, వీటి తీరుతెన్నులను చూచినప్పుడు ఇది అనివార్యంగా ఎక్కడో ఒక చోట దీనికి ఫుల్‌స్టాప్ పెట్టుకోవాలి, మనం మంచి సాంప్రదాయాన్ని ప్రోత్సహించుకోవాలి అనేటటువంటి భావనతో సభా నాయకులైనటువంటి ముఖ్యమంత్రి గారు ఒక సూచన చేశారు. అంతకు ముందు జరిగిన సంఘటన లేకపోతే నిన్నా, మొన్న జరిగిన సంఘటనలు బహుశా వీటన్నిటితో ప్రభావితమై వారు మాట్లాడిన మాట.

అధ్యక్షా, నేను ఒకటి మనవి చేస్తున్నాను. ప్రభుత్వ ప్రధాన బాధ్యత సభ నడుపుకోవడం. ప్రధాన ప్రతిపక్షం బాధ్యత కూడా సభను నడుపుకోడానికి కావలసినటువంటి తోడ్పాటు ఇవ్వడం. ప్రధాన ప్రతిపక్షం గాని, ప్రతిపక్షాలు చిన్నవైనా గాని, సంఖ్యా బలంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం చేసేటటువంటి పనిలో లేదా ప్రజలకు మేలు చేసే సందర్భములలో తప్పిదాలు గాని, పొరపాట్లు గాని వాంఛితంగా మోసాలు గాని, పొరపాట్లు గాని వుంటే ఎత్తి చూపించే గురుతర బాధ్యత అందరి కంటే ఎక్కువగా వారికి వుంటుంది. ఆ బాధ్యతా నిర్వహణకు అనుసరించే పద్ధతులు కూడా నాగరికముగా వుండాలని మాత్రమే నా విన్నపం. ఎవరు ఏమి మాట్లాడినా పాలక పక్షము నుండి మీకు అభ్యంతరం చేప్పే దానికి వీలు లేదు, చెప్పము కూడా. నిబంధనల ప్రకారం చేయమని కోరుతున్నాను. అంతే తప్ప మీరు ఏ ప్రశ్ననూ లేవనెత్తవద్దు అని గాని, దానికి లిమిటేషన్స్ పెట్టడం గాని, మరొకటి, మరొకటి గాని మా అభిప్రాయం ఎంత మాత్రం లేదు. సందర్భవశాత్తు మిత్రులు కిషన్ రెడ్డి గారు శాసన మండలి గురించి మాట్లాడారు. అధ్యక్షా, శాసన మండలి ఒక చిన్న కాంపాక్ట్‌గా వుండేది. తొంభయి మందితో నేను శాసన మండలి సభ్యుడిగా పని

చేసే అవకాశం కలిగింది. మంత్రిగా పనిచేసే అవకాశం కలిగింది. ప్రతిపక్ష నాయకుడిగా వుండి పనిచేసే అవకాశం కలిగింది. కాని నేను ఒక్కడిని కాదు. అది నా ప్రత్యేకత కాదు. అక్కడి చర్చల తీరు ఎంతో హుందాతనముగా వుండేది. శాసన సభలో సమావేశములు జరుగుతున్నప్పుడు అనేక మంది పెద్దలు శాసన మండలికి వచ్చి అక్కడి చర్చలు వింటూ వున్న సందర్భాలు కూడా వున్నాయి. అయితే అధ్యక్షా, అక్కడ విషయాల గురించి చాలా తీవ్రంగా మాట్లాడుకున్నా ఏదో సరసంగా కలిసిపోయిందని కాదు. సమస్య వచ్చినప్పుడు ప్రభుత్వాన్ని ప్రతిపక్షం గాని, ప్రతిపక్షం చేసిన లోపాలు ఏమైనా వుంటే ప్రభుత్వ పక్షం నుండి గాని ఇలా తీవ్రమైనటువంటి భాషలో ప్రజాస్వామిక పద్ధతిలో హద్దులకు లోబడి పోడియం దగ్గరకు వెళ్లి గాని, ఛైర్ మీద కూడా వెళ్లి గాని, అప్పటికి ఇంకా ఇటువంటివి రాలేదు. ఆ రోజులు వేరుగా వుండేవి. వారి స్థానాలలో వారు కూర్చొని చాలా తీవ్రంగా మాట్లాడుకున్న సందర్భాలు వున్నాయి. ఇటీవల మన రాష్ట్రం ఒక్కటే అని నేను అనుకోవడం లేదు. దురదృష్టవశాత్తూ చట్ట సభలలో, పార్లమెంట్‌తో ప్రారంభించి శాసన సభలలో ఇంకా జరుగుతున్నాయి. నా విజ్ఞాపన ఏమిటంటే మన సభ్యులందరికీ, తోటివారందరికీ కూడా మనకంటే అనుచితమైనటువంటి వాతావరణంలో వున్నటువంటి ఏదో ఒక రాష్ట్రముతో పెట్టుకొని మనం వారి కంటే మెరుగ్గా వున్నామనే భావన కాకుండా వుండాలి. మన సభలో గతంలో ఎందరో పెద్దలు ఈ సభలో పనిచేసిన వారు వున్నారు. స్వర్గీయులైనటువంటి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య గారు గాని, శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు గాని, శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య గారు గాని, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు గాని, శ్రీ తరిమెళ్ల నాగిరెడ్డి గారు గాని, శ్రీ గౌతు లచ్చన్న గారు గాని వారందరూ కూడా ప్రభుత్వానికి వంత పాడినటువంటి వారు కాదే.

ఉ.11.20

తప్పును నిశితంగా విమర్శించినటువంటి వారే! విషయాన్ని జోడించి మాట్లాడినటువంటి వారే! ప్రభుత్వాన్ని ముప్పతిప్పలు పెట్టినటువంటి సంధర్భాలు కూడా అనేకం నేను చూచాను, ఇక్కడున్నటువంటి పెద్దలు కూడా చూచారు. కనుక మాట్లాడేటువంటి సంధర్భాలలో మనకుగా మనం ఎన్నుకోవాలి. ఆ పద్ధతులలో నడుచుకోవాలి. నాకు సంబంధించి ముందు ఒక మాట చెప్పాలి. నేను కూడా అనేక సంధర్భాలలో కొంచెం కఠినంగానో, పరుషంగానో తీవ్రంగానో, ప్రతిపక్షం వారు మాట్లాడినటువంటి మాటల మీద స్పందిస్తూ వచ్చాను. దానికి ఒక్కటే కారణం. అలా మాట్లాడాలని కాదు కాని వారికి తెలుసున్నటువంటి భాషలో మాట్లాడవలసిన దురవస్థతో అప్పుడప్పుడూ మాట్లాడవలసి వస్తుంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఇప్పుడు ఈ హౌస్‌లో దేని గురించి మాట్లాడుతున్నాం, హౌస్‌లో హుందాతనాన్ని ఎట్లా తేవాలని ఆలోచిస్తున్నాము. రోశయ్య గారి కంటే ఎక్కువ వయసు ఎవరికుందో నాకు తెలియదు. బాధ్యతలలో, వయస్సులో , అనుభవంలో కూడా ఎక్కువగా రోశయ్య గారు ఉన్నారు. వారే రెచ్చగొట్టే పరిస్థితిని, హుందాతనాన్ని తగ్గించే పరిస్థితిని తేవడం మంచిది కాదని రోశయ్య గారికి చెబుతున్నాను. ఒక వేళ అపోజిషన్ పార్టీ తొందర పడినా పెద్ద మనిషిగా అందరికి చెప్పాలి తప్ప మీరు ఒకటంటే నేను పదంటాను అంటాను అనడం మంచిది కాదు. సబ్జెక్ట్‌కి రిలవెంట్‌గా మాట్లాడాలని, హుందాగా మాట్లాడాలని కోరుతున్నాను. ఇప్పటికే రెండు గంటలు మాట్లాడాము. ఈరోజు సమయం ఉంటుంది, సబ్జెక్ట్ మీద మాట్లాడదామనుకున్నాము. సమయం మాత్రం అయిపోతుంది. కాబట్టి దయచేసి దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు మాట్లాడిన ప్రతి మాటని నేను గౌరవప్రదంగా అంగీకరిస్తున్నాను. ఈ సలహా నాకు మంచిదే. నేను తొందర పడకూడదనే మాట చెప్పారు, నాకు కూడా అలాగే ఉంది. ప్రతిపక్ష నాయకులుగా వారు చెప్పిన సలహాలను ఆమోదిస్తున్నాను. నేను కూడా ఒక చిన్న సలహా చెబుతాను. వారి పక్కన కూర్చున్నటువంటి వారు ఎదుటి వారు మాట్లాడుతున్నప్పుడు సహించేటువంటి దోరణి లేకుండా, అడ్డగోలుగా ప్రతి మాటకు లెగుస్తుంటే, వారు సర్దుబాటు చెయ్యాలా అక్కర లేదా, కూర్చోమని చెప్పాలా వద్దా?

(అంతరాయం)

వారు మాట్లాడుతున్నప్పుడు మేము ఎంత ఓపిగ్గా విన్నాము! అంతే కాదు.....

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఒక్కటే! ఎవరైనా కాని అరచినప్పుడు కొంచెం మీరు కంట్రోల్ చేస్తే చాలా వరకు కంట్రోల్ అవుతారు. ఇప్పుడు రోశయ్య గారు మాట్లాడారు. చాలా సందర్భాలలో రామకృష్ణుడు గారు ఉన్నప్పుడు మినిస్టర్లను కూడా పుల్ అప్ చేశారు. ఈరోజు హౌస్‌లో అందరు ఫ్లోర్ లీడర్స్ ఉన్నారు. మేమందరం ఎట్లా మాట్లాడాము, మెంబర్స్ ఎట్లా మాట్లాడారు? రోశయ్య గారు ఎట్లా మాట్లాడారు? సభను నిర్వహించవలసిన మంత్రిగా, బాధ్యత కలిగిన మంత్రిగా వారు ఈ విధంగా మాట్లాడడం మంచిది కాదు. రియల్‌గా మీరు ఎక్కువ మాట్లాడితే, ప్రొటెస్ట్ చేసి బయటకు పోదామనుకున్నాము. ఈ విధంగా మాట్లాడడం కరెక్ట్ కాదు. దయచేసి, హుందాను కాపాడుదాము.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మాకేమి భేషజాలు లేవు. మేమైనా తప్పు మాట్లాడి ఉంటే నేను వెంటనే విత్‌డ్రా చేసుకోడానికి తయారుగా ఉన్నాము. నాకేమి అభ్యంతరం లేదు. మనుషులం, పొరపాటు చేస్తే పొరపాటు చేసామని చెప్పడానికి తయారుగా ఉన్నాము. నేను ఒక్కటే కోరుతున్నాను. నేను ఇప్పుడు మాట్లాడుతున్నాను, మాట్లాడుతున్నప్పుడు మీ (చంద్రబాబునాయుడు) వెనుక వైపు నుండి ఆ విధంగా మాట్లాడితే, అడ్డగిస్తే, ఇది మంచి గౌరవమా? అది ఒక్కటే అడుగుతున్నాను. నేను మనవి చేసేది ఒక్కటే, మనము ఏవో బ్యాడ్ examples తీసుకొని అక్కడ ఇట్లా ఉన్నాయి, ఇక్కడ ఇట్లా ఉన్నాయి అనేది కాకుండా సభా సాంప్రదాయాలను గౌరవిస్తూ సభాపతి పట్ల ఉండవలసిన గౌరవాన్ని ఇనుమడింపచేసుకుంటూ, కార్యక్రమాన్ని నడుపుకుందాము, ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ఏ అంశాన్ని లేవనెత్తినా నిబంధనలకు అనుగుణంగా జవాబు చెప్పడానికి మేము తయారుగా ఉన్నాము.

(అంతరాయం)

బాబు గారు! ఇప్పుడే కదా, నాకు హితవు చెప్పారు. వాళ్లు మీ మాట కూడా వినడం లేదు. నేను కోరేదేమిటంటే, ఒక నూతన అధ్యాయ్యాన్ని తెరుచుకుందాము. O.K., అందరం మాట్లాడుకుందాము. ఒక సవ్యమైన రీతిలో కార్యక్రమాన్ని నడుపుకుందామనే భావన అందరికీ ఉన్నప్పుడు ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభిద్దాము. హుందాగా నడుచుకోడానికి, మన నియమ నిబంధనలకు లోబడి నడుచుకోడానికి ఎవరికి ఎంత టైం ఇస్తే, ఆ టైంలో మనం చర్చను ముగించుకోడానికి అంగీకరిస్తే, గౌరవప్రదంగా ఉంటుంది. దయచేసి ఆలోచించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

MR. SPEAKER: With this, I am closing the issue.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, మొత్తం మీద ఒక మంచి చర్చ జరిగిందని నేను అనుకుంటున్నాను. ఇది ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడానికి తప్పకుండా పనికొస్తుంది. ఒక చిన్న విషయం చెప్పాలి. నా కంటే వయస్సులో నాలుగైదు సంవత్సరాలు పెద్ద వారు అనుకుంట! He is a Post Graduate Doctor. గత ముప్పై ఏళ్లుగా స్టేట్స్‌లో ఉంటున్నారు. He is an NRI. నిన్న ఆయన నాతో మాట్లాడుతూ.. a special compliment to you (Speaker). ఆయన అన్నాడు, నాకు సురేష్ రెడ్డి గారంటే ఎవరో తెలియదు, లాస్ట్ 2 డేస్ నుండి చూస్తున్నాను. The way he was tolerating , all that it was going on in the House .. My special compliments to him at any given point of time, please convey to him అని ఆయన నన్ను రిక్వస్ట్ చేశారు. ఆయనంతగా ఆయన అన్నాడు. ఆయనే ఆ మాట అన్నాడండే, I should give special compliment to you and I will pass this compliment to you.

అధ్యక్షా, ముఖ్యమంత్రిగా చంద్రబాబు గారు పది సంవత్సరాలుండి, 9 సంవత్సరాల తరువాత కూడా ఎప్పుడు, ఏదొచ్చినా కూడా ఆయన ఇక్కడుండి మమ్మల్ని .. అంతకు ముందు అంటే, 94 కంటే ముందు, ఏవైనా సమస్యల గురించి మాట్లాడుతూ, మీరు ఆ రోజు చేసిన సమస్య వల్లే ఈ 9 సంవత్సరాలు నుండి ఈ విధంగానే ఉందని చాలా సార్లు మాట్లాడారు. కావాలంటే, I only request him to verify the records. 9 సంవత్సరాల ముందే కాదు, కాంగ్రెస్ పార్టీ ముప్ఫై సంవత్సరాలు రాజ్యం చేసింది కాబట్టే ఇవ్వాల్టికి ఈ రాష్ట్రం ఇట్లా ఉందని చెప్పి. వారే కాదు, యనమల రామకృష్ణుడు గారు కూడా చాలా సార్లు ఇక్కడ అక్కడ కూర్చొని మాట్లాడారు. దయచేసి గుర్తుచేసుకోవాలి. I don't want to raise any controversy in this. ఇంతకు ముందు చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, మాకు చాలా బాధలు వచ్చినప్పుడే మేము రియాక్ట్ అయి మాట్లాడుతున్నామని. ఆయనకు ఎందుకంత బాధ?

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఇదే మాదిరిగా చెబుతూ పోతే ప్రొవకేషన్ అవుతుంది తప్ప మరొకటి కాదు. ఇప్పుడు నేను ఆ విధంగా మాట్లాడదలచుకోలేదు. నా బాధను చెప్పాను. సత్యనారాయణ రావు గారు చెప్పారు, ఎందుకు అంత కోప్పడ్డావని? అది కోపం కాదు. నా జీవితంలో ఎప్పుడూ కోపం రాలేదు. ఎందుకొచ్చిందంటే, బయట మా వాళ్లను చంపేస్తున్నారు, లోపల నోళ్లు నొక్కేస్తున్నారు. అధికారం ఉంది కాబట్టి చంపుతామనే పరిస్థితికి మీరు వస్తున్నారు. ఆ డిబేట్‌ని దయచేసి తేవద్దు! ఈ హుందాతనాన్ని కాపాడుకోవాలంటే, ఏ సబ్జెక్ట్ అయితే ఉందో అక్కడ మాట్లాడుకుందాము, ఎందుకు ఈ విధంగా సతమతమవుతున్నాం, మానసికంగా, శారీరకంగా ఎంత క్షోభ పడుతున్నామో ఆ విషయాలు మాట్లాడుకుందాము, అది సెపరేట్ సబ్జెక్ట్ ఉంది. దానికి అబ్జెక్షన్ లేదు. హుందాతనం కాపాడాలనే పేరుతో మళ్లీ కాంట్రవర్సీ చేసే పరిస్థితులలో నేను లేను. నేను కాంట్రవర్సీ చెయ్యదలచుకోలేదు.

ఉ.11.30

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః నేను మాట పూర్తి చేయకుండానే వారు ఓవర్ రియాక్ట్ అయ్యారు. నేను అనేదేమంటే, వారు ఎందుకంత బాధ పడుతున్నారు. You have got responsible position in the democracy. You are Leader of Opposition. వారికి ప్రభుత్వం ద్వారా ఎక్కడ, ఏ విధమైన ఇబ్బంది ఉన్నా కానీ, వారికి సంబంధించినంత వరకూ వారి పార్టీకి సంబంధించినంత వరకూ, ప్రజలకు ఎక్కడ ఇబ్బంది వచ్చినా కూడాసరే. అడగడానికి వారికి హక్కు ఉంది. వారికి ఎందుకు అంత కోపమో, నేను ఏమి అన్నాను, అంత కోపం ఎందుకు?

( సభ్యులు శ్రీ ఇ. దయాకరరావు సభ నుండి బయటకు వెళుతుండగా )

చంద్రబాబునాయుడుగారిని ఎందుకు అంత కోపం అంటే వెనకున్న వారు లేచి వెళుతున్నారు. All that I am trying to say is that in democracy the Leader of Opposition has got special privilege and special position. ఎప్పుడైనా, వారికి సంబంధించిన వారికి కానీ, లేక ప్రజలకు సంబంధించి, లేక వారి పార్టీకి సంబంధించిన వారికి ఏ ఇబ్బంది వచ్చినా you have got a special privilege. We respect that privilege of yours. వారికి ఎప్పుడైనా, ఏ అవసరం ఉన్నా కూడా ఫోన్ తీసుకొని నాతో మాట్లాడమనండి. If I do not respond properly, you can find fault with me. నాకు ఏ విధమైన భేషజాలు లేవు. నేను ఈ మాట మాట్లాడినా ఆయన గారికి ఎందుకు కోపమో నాకు అర్థం కావడం లేదు. నేను మంచి మాట మాట్లాడినా వారికి ఎందుకు అంత బాధో. నాలుగు మాటలే. వారు సంవత్సర సంవత్సరాలు ఇక్కడ మాట్లాడుకునే మాటలు మేము విన్నాముకదా. అప్పుడు తమరు అటు వైపు కూర్చుని ఉన్నారు. ఒక్కో ఉపన్యాసం మూడు, నాలుగు, ఐదు, గంటలూ విన్నాము. మేము నాలుగు నిమిషాలు మాట్లాడితే వినే ఓపిక లేదుకదా? The Leader of the House has got special

privilege. ఏదయినా మేము మాట్లాడితే కొంచెం వినమనండి. అలా నేర్చుకుంటే సమస్య ఉండదుకదా. మేము మాట్లాడాలని నిలబడితే, మా మొఖాలు చూస్తున్నా వారు అంత బాధ పడడం ఎందుకో? ఇన్‌ఫ్యాక్ట్, వారుంటే బాగుంటుందని గవర్నర్ అడ్రస్‌కి రిప్లయి చెప్పేటప్పుడు అనుకున్నాను. అదే పనిగా కొన్ని కర్టసీస్ ఎస్టాబ్లిష్ చేయడం చాలా అవసరం. గవర్నర్స్ అడ్రస్ రోజున నేను దగ్గరకు వెళ్లి చేయి ఇస్తే కూడా, చేయి తీసుకోవడానికి షేక్‌హ్యాండ్ ఇవ్వడానికి కూడా ఆయన ఇబ్బంది పడ్డారు. మేము అంత అంటరానివారమా అధ్యక్షా? ఎటలీస్ట్ మేము చెప్పిన ప్రతీ మాట ప్రాపర్ పర్స్‌పెక్టివ్‌లో తీసుకోమని కోరుతున్నాను. అంతేకానీ, మరొకటి కాదు. ఒక రెండు విషయాలు మనవిచేయాలి. హౌజ్ ఉ.8.30 మొదలుపెడితే మ.1.30కి తప్పకుండా అడ్జర్న్ చేయండి. ఏదయినా ముఖ్యమైన ఇష్యూ వచ్చినప్పుడు you can continue it in the following day. మాకు ఏ విధమైన అభ్యంతరం లేదుకానీ, ఒకటిన్నర తరువాత హౌజ్ కంటిన్యూ చేయాలంటే, హౌజ్‌లో ఉన్న వారికి కూడా ఇబ్బంది కలుగుతుంది. చాలా మంది డయాబెటిక్ వారు, హైపర్‌టెన్సీస్‌వారు ఉంటారు. వారికంతా ఉండడానికి ఇబ్బంది అవుతుంది. హౌజ్ సీరియస్‌నెస్ కూడా పోతుంది. ఊరికే రెండు, మూడు, నాలుగు, ఐదు గంటల వరకూ అయితే కష్టమవుతుంది. దయచేసి హౌజ్ టైమింగ్స్ రెస్ట్రిక్షన్ చేయమని కోరుతున్నాను. ఒకటిన్నర తరువాత హౌజ్ పెట్టుకోవడం కష్టమవుతుంది. సిరియస్‌నెస్ కూడా పోతుంది. ఫస్ట్ టైమర్స్ చాలా మంది ఇదే చెబుతున్నారు. మీరు 50, 60 సంవత్సరాల వారు ఉన్నారు. దాదాపు నాలుగు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది సార్లు హౌజ్‌కి వచ్చిన వారున్నారు. మేము మొట్టమొదటిసారి వచ్చాము. మళ్లీ మళ్లీ మేము రావాలని అనుకుంటున్నాము. మాకు కొన్ని మంచి సాంప్రదాయాలు నేర్పండి, అవకాశం ఇవ్వండని అంటున్నారు. సీనియర్స్‌గా మనందరి బాధ్యతఅని చెబుతున్నారు. అందరూ కూడా చాలా సార్లు పార్లమెంట్‌లో, అసెంబ్లీలో ఇక్కడ ఉన్న వారంతా ఉన్నారు. It is the responsibility of all of us, especially seniors to give proper guidance to the junior Members. మొత్తం మీద ఈ రోజు డిస్‌కషన్ అయితే కొంత వాల్యూస్‌ని పెంపొందించే విధంగా ఉంది. Let us rise above party politics. పార్టీలు ఉంటాయి, పార్టీలు పోతాయి. అధికారాలు ఉంటాయి. అధికారాలు పోతాయి. కానీ వాల్యూస్ శాశ్వతంగా చరిత్రలో నిలబడేటట్లు మనందరి ప్రవర్తన ఉండాలని సవినయంగా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: ప్రధానంగా ఈ రోజు జరిగిన చర్చ సారాంశాన్ని చెప్పదలచాను. ఈసభలో ప్రధానంగా 143 కొత్త సభ్యులు ఉన్నారు. 10 రాజకీయ పార్టీలున్నాయి. అందరి ఉద్దేశ్యం కూడా లిస్టెడ్ ఎజెండా ప్రతిరోజూ పూర్తి అయితే అందరికి మాట్లాడే అవకాశం ఉంటుంది. అన్ని సబ్జక్ట్‌ని చర్చించడానికి వీలుంటుందనే ప్రధాన ఉద్దేశ్యంతో, అన్ని రాజకీయ పార్టీలు, లీడర్ ఆఫ్‌ది హౌజ్, లీడర్ ఆఫ్‌ది అపోజిషన్, ఫ్లోర్ లీడర్స్‌అంతా కూడా మాట్లాడి దాదాపు ఈ అభిప్రాయానికి వచ్చారు. Definitely, as far as the chair is concerned -- క్రిందటి ఏడెనిమిది నెలల్లో ది కాంపొజిషన్ ఆఫ్ ది హౌజ్ ఈ విధంగా ఉండింది. 143 కొత్త సభ్యులు, 10 పొలిటికల్ పార్టీస్. ఈ పీరియడ్‌లో అందరూ అన్నీ తెలుసుకోవాలి. అందరికి కొన్ని రూల్స్, రెగ్యులేషన్స్ అలవాటు పడాలనే ఒక మంచి ఉద్దేశ్యంతో కొంచెం లీనియన్స్‌అనేది, ఫ్లెక్సిబిలిటి అనేది అడాప్ట్ చేసి, Every body will come into the grew. అనే ఉద్దేశ్యంతో ఈ విధంగా అప్పుడప్పుడు క్వశ్చన్ అవర్‌ని ఎక్స్‌టెండ్ చేయడం జరిగింది. 304ని ఎక్స్‌టెండ్ చేయడం జరిగింది. అదే విధంగా అనుకున్నప్పుడు, మ.1.30 తరువాత నడిపించడం జరిగింది. But at the same time, all of us are well aware that chair is the supreme authority. ఉదయం లేచి మనం వచ్చి ఛైర్ ముందు గౌరవంగా తలవంచుతున్నామంటే, అది ఛైర్‌లో ఉన్న వ్యక్తికి కాదు. ఛైర్‌కి కాదు. ప్రధానంగా ఈ శాసన సభకు అంటే రాష్ట్ర ప్రజలకుఅనే విషయాన్ని దయచేసి అందరూ తెలుసుకోవలసిన విషయం. అదే ఉద్దేశ్యంతో మీ అందరి సహకారంతో ఈ సభను మనం నడుపుకుందాము. మనకు కొత్త పద్ధతులు లేవు. రూల్స్, రెగ్యులేషన్స్ ఉన్నాయి. వాటిలో ఆంబిగ్యుటి ఉన్నా, కన్వెన్షన్స్, ప్రాక్టీసెస్ ఉన్నాయి. ఇవి నాలుగూ అయిన తరువాత అతి ఇబ్బందికరమైన పరిస్థితులు, సమస్యలు ఎదుర్కొనేటప్పుడు, స్పీకర్ ఇన్‌హెరెంట్ పవర్స్‌కానీ, రెసిడ్యూయరి పవర్స్ యూజ్ చేయడానికి చట్టంలో, ఆ ప్రొవిషన్స్ ఉన్నాయి. As far as casting aspersions on the chair is concerned -- ఇవన్నీ కూడా వెల్ ఎస్టాబ్లిష్డ్ నార్మ్స్ . ఛైర్‌లో ఎవరున్నా, it is the responsibility of the person sitting in the chair to uphold the honour of the chair. So the primary

responsibility lies on the person sitting in the chair. అటువంటి సమయాల్లో అప్పుడప్పుడు కొంచెం ఛైర్ ప్రిస్టేజ్‌ని కాపాడడానికి కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకొన్నా, కొందరు సభ్యులకు బాధ కలిగినా, but definitely it is the responsibility of the chair -- ఇవి చట్టాలలో ఉన్నాయి. రూల్స్‌లో ఉన్నాయి. రూలింగ్స్‌లో కూడా ఉన్నాయి. No body can caste aspersions on the chair. దానికి ప్రదాన కారణం ఏమంటే, the person sitting in the chair is not in a position to defend himself and he cannot get into a debate with the Member. అందుకొరకు ఇటువంటి ప్రొవిషన్స్ మనకు ఇవ్వడం జరిగింది. తప్పకుండా మనం లిస్టెడ్ ఎజెండా పూర్తి చేయడానికి, దానిలో ప్రధానంగా క్వశ్చన్ అవర్, మిగతా క్వశ్చన్స్ అన్నీ కూడా రెగ్యులేట్ చేస్తూ, ఈ కార్యక్రమాన్ని మనం కొనసాగించడానికి అందరూ సహకరిస్తారనే విశ్వాసంతో ఉన్నాను. తప్పకుండా సహకరించాలని కోరుతూ ఈ రోజు మిగిలిన మూడు, నాలుగు క్వశ్చన్స్‌నీ, అలాగే ఎస్.ఎన్.క్యూస్‌ని అన్నీ కూడా I am postponing them to a later date.

{Interruptions from Devineni Rajashekhar}

I am postponing them to a later date and I will ensure that they are posted along with other postponed questions immediately.

Now, the House is adjourned for ten minutes tea break.

{Then the House adjourned at 11.39 for ten minutes tea break.}

**House re-assembled at 12.03 Noon**
**(Hon'ble Speaker in the Chair)**
**.....**

MR. SPEAKER: Now, Announcement to be made.

ప్రకటన
జనరల్ పర్పస్ కమిటీ సభ్యుల ఎంపిక

I am to announce to the House that I nominate the following Members to serve on the Committee on General Purposes:

MEMBERS

1. Sri K. Rosaiah, Minister for Finance and Legislative Affairs
2. Sri N. Kiran Kumar Reddy, Government Chief Whip
3. Sri N. Chandrababu Naidu, Leader of Opposition
4. Sri C. Narsi Reddy
5. Sri B. Veda Vyas
6. Smt. G. kuthuhalamma
7. Sri D. Sridhar Babu
8. Sri D. Narendra Kumar
9. Sri A. Govind Naik — Sl.Nos. 4 to 9 Panel of Chairmen
10. Sri Y. Ramakrishnudu, Chairman, Committee on Public Accounts
11. Sri B. Veda Vyas, Chairman, Committee on Estimates
12. Sri N. Uttam Kumar Reddy, Chairman, Committee on Public Undertakings
13. Sri Gade Venkat Reddy, Chairman, Committee of Privileges
14. Sri H. Appayya Dora, Chairman, Committee on Subordinate Legislation
15. Sri E. Prathap Reddy, Chairman, Committee on Government Assurances
16. Sri N. Subrahmanyam, Chairman, Committee on Welfare of Scheduled Castes
17. Sri M. Hanumantha Rao, Chairman, Committee on Welfare of Backward Classes
18. Sri Nadendla Manohar, Chairman, Committee on Library
19. Smt. V. Sunitha Laxma Reddy, Chairman, Committee on Welfare of Women and Children
20. Sri Syed Mohd. Ahmadullah, Chairman, Committee on Welfare of Minorities
21. Sri P. Sambasiva Raju, Chairman, Committee on Ethics
22. Sri Nomula Narasimhaiah, Floor Leader, CPI (M)
23. Sri Chada Venkat Reddy, Floor Leader, CPI
24. Sri Akbaruddin Owaisi, Floor Leader, MIM
25. Sri G. Kishan Reddy, Floor Leader,BJP
26. Sri Komireddi Ramulu, Floor Leader, Janata Party
27. Sri L. Raja Rao, Floor Leader, Bahujan Samaj Party
28. Smt. D.K.Aruna, Floor Leader, Samajwadi Party

I am also to announce that the Speaker shall be the ex-officio Chairman of the Committee."

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, వన్ క్లారిఫికేషన్. చాలా సంతోషం. జనరల్ పర్పస్ కమిటీ వేశారు. వెల్‌కమ్ చేస్తున్నాను. అయితే దీని టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సెస్ ఏమిటి? ఏ ఏ సబ్జెక్టుల మీద వేశారు? జనరల్ పర్పస్ కమిటీ from time to time ఇష్యూస్ వచ్చినపుడు వేస్తాము. ఏదైనా స్పెసిఫిక్ ఇష్యూ మీద అపాయింట్ చేశారా? లేకపోతే జనరల్‌గా అపాయింట్ చేశారా?

MR. SPEAKER: You are well-versed with the Committee on General Purposes. It has been constituted in view of the provision contained in our rules. I have announced on the Floor of the House that the General Purposes Committee would be constituted so that the proceedings can be monitored. The Committee functions as and when required. It will meet and look into the matters which are coming up before the House if the Speaker directs to the Committee.

Now let us go to 304.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## శ్రీ పరిటాల రవీంద్ర హత్య అనంతరం జరిగిన ప్రభుత్వ, ప్రైవేటు ఆస్థుల విధ్వంసం గురించి

(కొనసాగింపు)

శ్రీమతి డి.కె.అరుణ:- అధ్యక్షా, తోటి శాసన సభ్యులు పరిటాల రవీంద్ర హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. దోషులు ఎవరైనా కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి అని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అయితే అధ్యక్షా, ఈ హత్యకు కారణం పరిశీలిస్తే అనంతపురం జిల్లాలో ఎంతో కాలంగా అక్కడ కొనసాగుతున్న ఫ్యాక్షన్ రాజకీయాలు అని తెలుస్తున్నది. ఈ ఫ్యాక్షన్ రాజకీయాలలో ఆ ప్రాంతంలోని నలుగురి ఎమ్.ఎల్.ఏ లు ప్రాణాలు పోగొట్టుకున్నారు. చాలా మంది అమాయకుల ప్రాణాలు కూడా పోయాయి. ఎన్నో కుటుంబాల వారు అనాథలుగా రాయలసీమ ప్రాంతంలో మిగిలిపోతున్నారు. రాయలసీమలో ఇలాంటి హత్యలు సర్వసాధారణం అయిపోయాయి. ఏ పార్టీ అయినా ఇటువంటి హత్యలను తీవ్రంగా ఖండించవలసిందే. ప్రతిపక్ష నాయకులను అడుగుతున్నాను. గత తొమ్మిదిన్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన అపారమైన అనుభవం మీకు ఉంది. ఈ ప్రభుత్వం ఈ హత్య చేయించింది, ముఖ్యమంత్రి గారి కుమారునికి, దివాకర రెడ్డి గారికి ఈ హత్యతో సంబంధం ఉందీ అని నిరాధారామైన ఆరోపణలు చేయడం పద్ధతి కాదు. మీరు అధికారంలో ఉన్నప్పుడు నగరం నడిబొడ్డున, జూబ్లీహిల్స్‌లో పరిటాల రవీంద్ర గారి మీద కారు బాంబు దాడి జరిగింది. అధికారంలో మీరే ఉన్నారు. పూర్తి స్థాయిలో సెక్యూరిటి ఈ కల్పించడం జరిగింది. అయినప్పటికీ దాడి జరిగింది. అదృష్టవశాత్తు రవీంద్ర గారు బ్రతికి బయటపడ్డారు. కానీ 26 మంది అమాయకులు ఆ రోజున ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఆ రోజు జరిగిన పరిణామాలకు బాధ్యులు ఎవరు? ఆ బాధ్యత మీరు వహించారా? మహబూబ్‌నగర్ జిల్లాలో షాద్‌నగర్‌లో పట్టపగలు బస్‌స్టాండ్‌లో అతి కిరాతకంగా బస్‌లోనుంచి లాగి తరిమి తరిమి కొట్టి నరికి ఇద్దరు వ్యక్తులను చంపారు.

మ.12.10

ఆ రోజు ఆ హత్యలకు సంబంధం వున్న వారికి మంత్రిపదవులు యిచ్చి ఆదరించింది ఎవరు అధ్యక్షా? నేటి ముఖ్యమంత్రిగారి తండ్రిగారిని వారు అధికారంలో వున్నప్పుడు బాంబు దాడి జరిపి అతి దారుణంగా చంపుతే, అటువంటివారికి కార్పొరేషన్స్‌లో డైరెక్టర్ల పదవులు, మార్క్‌ఫెడ్ కమిటీ ఛైర్మెన్ పదవులు, పట్టణంలోని హాస్పిటల్స్‌లో మెడికల్ షాప్స్, సియం కాకపోయినా సియం పేరుతో పిలువబడే పొద్దుటూరువాసితో పార్ట్‌నర్‌షిప్ కలిపించి , కాంట్రాక్ట్స్ యిప్పించి హత్య చేసిన వారిని ప్రోత్సహించింది ఎవరో ప్రజలకు బాగా తెలుసు. కేవలం రాజకీయం చేయడం కోసం వ్యక్తిగత ఆరోపణలు చేయడం సమంజసం కాదు. హత్య జరిగిన 24 గంటల్లో ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో సిబిఐ ఎంక్వయిరీకి ఆదేశించింది. ఎంక్వయిరీ జరిగి దోషులెవరో

తెలనీయండి. ఎంక్వయిరీ తప్పుదోవ పట్టకుండా అందరం సహకరించవలసిన అవసరం వుంది. పరిటాల రవి గారి హత్యానంతర పరిణామాలు ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేశాయి. ఆనాడు బస్సులను కాల్చడం, బస్సులపై రాళ్లు రువ్వడం, బస్సులలో వున్న వారిని దించి నానా భీభత్సం సృష్టించడం జరిగింది. మేము రోడ్ల మీద పోతూ వున్నప్పుడు ప్రజల్లోని భయం మాకు కనిపించింది. సిటీలలో ట్రాఫిక్ జాం వల్ల తాము ఇళ్లకు చేరగలమా, లేదా అనే ఆందోళన వారిలో కనబడింది. టీవీ ఛానల్స్ ద్వారా పరిటాల రవి హత్య గురించి వచ్చిన వార్తలు చూడడం వల్ల ప్రజలలో విపరీతమైన భయాందోళనలు నెలకొన్నాయి అధ్యక్షా. ఆర్టిసి బస్సులను ధ్వంసం చేసినందుకు, కాల్చినందుకు, జరిగిన నష్టానికి రికవరీ చేయాలని కోరుతున్నాను. టివి ఛానల్స్‌లోని ప్రసారాలు చూస్తూ వుంటే చాలా బాధాకరంగా వుంది. సున్నితమైన అంశాలకు సంబంధించిన క్లిప్పింగ్స్ పదేపదే చూపడం వల్ల ప్రజల్లో ఒకరకమైన ఉద్వేగం కలిగేవిధంగా, రెచ్చగొట్టబడే విధంగా వున్నాయి. ఇటువంటి సున్నితమైన విషయాలు జరిగినప్పుడు ప్రజలను రెచ్చగొట్టే క్లిప్పింగ్స్, ఉద్రేకపరచే క్లిప్పింగ్స్ పదేపదే వేయవద్దని ఎలక్ట్రానిక్ మీడియాను కోరుతున్నాను. టివి ఛానల్స్ వారు ప్రజలను భయభ్రాంతులకు, ఆందోళనకు గురి చేయకుండా తగు శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. ఏది ఏమయినా ఫ్యాక్షన్ రాజకీయాలను అందరం ఖండించవలసిన అవసరం వుంది. ఫ్యాక్షన్ రాజకీయాలను రూపుమాపి శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడానికి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి, ప్రతిపక్షనాయకులు చంద్రబాబునాయుడు గారే కాకుండా ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం వుంది. ఫ్యాక్షన్ రాజకీయాలతో సంబంధం వున్నవారంతా కృషి చేయాలి. ఫ్యాక్షన్ రాజకీయాలను వీరంతా దూరంగా పెట్టివేయవలసిన అవసరం వుంది. ఫ్యాక్షన్ రాజకీయాలవల్ల ఎన్నో కుటుంబాలు నష్టపోవడమే కాకుండా ఆ కుటుంబాలలోని పిల్లలు అనాధలుగా మారుతున్న విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను. హత్యా రాజకీయాలతోసంబంధం వున్న వారిని వారు ఏ పార్టీకి చెందినవారైనా సరే రాజకీయాల నుండి బహిష్కరించాలని ఈ సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిటాల రవీంద్ర గారి హత్యకు కారకులైన వారిపై గట్టి చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతూ ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

•డాక్టర్ యస్. శైలజానాథ్(సింగనమల): అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు పరిటాల రవీంద్ర గారి హత్యానంతరం జరుగుతున్న చర్చ పరిశీలిద్దాము. అనంతపురం జిల్లా వారము, ప్రత్యక్షంగా దాన్ని చూసిన వారము, సంబంధం లేకున్నా సరే ఫ్యాక్షన్ రాజకీయాల వాడి, వేడి తగిలిన వారం మేమంతా . అధ్యక్షా, యిక్కడ కొన్ని విషయాలను నేను చెప్పదలచుకున్నాను. పరిటాల రవీంద్ర గారిని గురించి ఒక నెల కాలంలో అనేక మంది నాయకులు అనేక సందర్భాలలో , శాసనసభలో మాట్లాడిన, వెలిబుచ్చిన అభిప్రాయాలు యింతకుముందు మాకున్న అభిప్రాయాలను పునః పరిశీలించుకునే అవకాశాన్ని కలుగజేశాయి. కొంతమంది మాట్లాడుతూ పరిటాల రవిగారు విలక్షణమైన వ్యక్తి అని, వివాదాస్పదమైన నాయకుడని, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, అంతేకాదు జీవితమే పోరాటాల మయం చేసుకున్న పోరాటాల రవి అని, బడి గంటలు, గుడి గంటలు అతని పేరును స్మరిస్తూ వుంటాయని, అంతెందుకు ఎవరూ అర్థం చేసుకోలేని అనేకమైన మంచి లక్షణాలు అతనిలో వున్నాయని చెప్పడం సభలోను, బయట కూడా విన్నాము. సరిగా ఈ పాయింట్‌లోనే ఫ్యాక్షన్ రాజకీయాలు , ఫ్యాక్షన్ హత్యలు ఖచ్చితంగా ఆపబడాలి. ఈ ఫ్యాక్షన్ అనేది సమూలంగా నిర్మూలించబడాలని ఆలోచించుకున్నప్పుడు , దాని నిర్మూలనకే యావత్‌సభ్యుల యొక్క ఆవేదన, ఆందోళన, ఆవేశం అనుకున్నప్పుడు వాటి పూర్వాపరాలను కూడా పరిశీలించాలి అధ్యక్షా. ఇక్కడ స్పష్టంగా మరొక విషయం కూడా ' స్టేట్స్ స్పాన్సర్డ్ మర్డర్ ' అనే మాట మనముందుకు వచ్చింది. రాజ్యం చేయించింది అంటున్నారో, రాజకీయంగా అధికారంలో వున్నవారు చేయించారు అంటున్నారో తెలియదు గాని ' స్టేట్స్ స్పాన్సర్డ్ మర్డర్' అన్నప్పుడు ' రాజ్యం' రాజ్యం అంటే రాష్ట్ర ప్రభుత్వం అయినప్పుడు, రాష్ట్ర ప్రభుత్వమే ప్లాన్ చేసి చేయించింది అని పెద్ద ఎలిగేషన్ మన ముందుంది అధ్యక్షా. అధ్యక్షా, యిక్కడ పరిటాల రవి అనే శాసనసభ్యుడు ఫ్యాక్షన్ రంగం మీదకు వచ్చిన ఒక పాత్రగా మనం భావిస్తే , పరిటాల రవిగారు 1992లో అనుకుంటాను విప్లవ రాజకీయాల నుండి ప్రజా బాహుళ్యంలోకి, జన జీవన స్రవంతిలోకి వచ్చారని మనం చాలా సార్లు

---

• An asterisk before the name indicates confirmation by the Member.

చెప్పుకున్నాము. నాకు బాగా గుర్తుంది. పరిటాల రవీంద్ర గారు ఆనాటి రాజకీయ, సామాజిక పరిస్థితుల్లో ప్రత్యక్షంగా రాజకీయ రంగ ప్రవేశం చేసినప్పుడు మా జిల్లాలోని మేజర్ సెక్షన్ ఆఫ్ పీపుల్ మా జిల్లాను రక్షించడంకోసం ఒక వ్యక్తి రాజకీయంలోకి వచ్చారని సంతోషపడ్డారు. 1994 ఎన్నికల తరువాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటే ఆయన అనంతపురానికి వచ్చినప్పుడు మార్కెట్ యార్డ్ నుండి క్లాక్ టవర్ వరకు జనసముద్రము వుంది అధ్యక్షా. ఆరోజు చెప్పుకున్నాము బహుశా రామారావుగారికి కూడా యింత ఫాలోయింగ్ లేదేమో అని చెప్పుకున్నాము. కానీ వాస్తవానికి ఈరోజు ఏమి జరిగింది? ఒక జిల్లా ప్రజలు ఆశలు పెట్టుకున్న వ్యక్తిగా చెప్పబడుతున్న వ్యక్తి జిల్లాకు భారమా, లేక మంచివాడా, చెడ్డవాడా అని చర్చించుకునే విధంగా అతని జీవితం అంతమయ్యింది. నేను రవిగారి గుణగణాలను పొగడడం లేదు. చాలామంది చెప్పినట్లుగా గుడిగంటలు, బడిగంటల్లో అతని పేరు వినిపించినట్లుగానే పేల్చివేయబడిన జూనియర్ కళాశాలలో కూడా అతనిపేరు వినబడుతుంది అధ్యక్షా. మేము ఒక గొప్ప వ్యక్తిని, మంచి వ్యక్తిని తప్పుగా అర్థం చేసుకున్నామా అని పరిశీలించాము.

మ.12.20

బడుగు, బలహీన వర్గాలకు పిలిచి సీట్లు ఇచ్చిన వ్యక్తిగా అతన్ని కీర్తించారు. ఒక్క గోరంట్ల నియోజకవర్గం తప్ప, ఎక్కడా ఆ కంపోజిషన్ నాకు కనిపించలేదు. ఎన్నికల వ్యూహం, ఎన్నికల రాజకీయాలు తప్ప, నాకేమి కనిపించలేదు. అంతేకాదు, ఖచ్చితంగా ఇక్కడ మనమందరం, ప్రత్యేకంగా అనంతపురం జిల్లా వాసులు గుర్తించాలి. 1992 కు ముందు, ఎటువంటి నేర చరిత్ర లేకుండా, లేకపోతే ఎటువంటి,.....నేరం అనడం కరెక్టు కాదేమో ...ఎటువంటి చరిత్ర లేకుండా ప్రజా సేవ నిమిత్తం ఆయన రాజకీయాల్లోకి వచ్చాడా అని ఇక్కడ అందరూ ఆలోచించాలి. అంతకు మునుపే ఆయన ఒకసారి పోలీసు స్టేషన్‌లో కంప్లయిట్ చేస్తూ చెప్పారు. నాకు, గంగుల నారాయణరెడ్డిగారికి, ఆయన మద్ధతుదారుడైన సానె చెన్నారెడ్డి కుటుంబాల మధ్య కక్షలు ఉన్నాయని ఆయన స్పష్టంగా చెప్పుకున్నాడు. అంటే ఈ యొక్క చరిత్ర అక్కడే మొదలు కాలేదు. అంతకు ముందు నుండి ఉన్న విషయం మనమందరం గుర్తు తెచ్చుకోవాలి. పరిటాల శ్రీరాములుగారు, గంగుల నారాయణరెడ్డిగారు వివిధ రాజకీయ భేదాభిప్రాయలతో ప్రత్యర్థులుగా నిలిచారు. పరిటాల శ్రీరాములుగారిని దారుణంగా హత్య చేయడం జరిగింది. ఇప్పటికీ ఆయన అంటే మా జిల్లాలో అంతో, ఇంతో గౌరవం, గుర్తింపు ఉన్నాయి. అటు తరువాత జరిగిందేమిటి? ఆ గంగుల నారాయణరెడ్డిని వేటాడి, వేటాడి ఒక మంచి ఉదయాన చంపారు. ఆ చంపిన దాంట్లో రవిగారు ముద్దాయి. ఆయనతోపాటు ఇంకొద్ది మంది. అధ్యక్షా, ఇక్కడ జరుగుతున్న విషయం ఏమిటంటే, ప్రత్యక్షంగా తానే చెప్పినట్లుగా ఒక రెండు కుటుంబాల మధ్య ఉన్న ఆధిపత్యం అనండి, రాజకీయ ఆధిపత్యం అనండి, వర్గ ఆధిపత్యం అనండి ఏ మాట చెప్పినా ఒక ఆధిపత్యానికి ఇంకొక ఆధిపత్యానికి మధ్య జరిగిన ఒక పోరాటము ఇది. దీంట్లో అందరూ హతులయ్యారు. చెన్నారెడ్డిగారూ హతులయ్యారు. అంతకు ముందే నారాయణరెడ్డిగారు అయ్యారు. అటు తరువాత బహుశా, మధ్య యుగాల్లో చెప్పినట్లుగా ఋణ శేషం, శత్రు శేషం ఉండకూడదన్నట్లుగా, ఒక రోజు ఒక టి.వి.లో ఒక బాంబు పెట్టి ఒక కుటుంబాన్ని సమూలంగా, చివరగా, అత్తవారింటి నుండి పుట్టింటికి వచ్చిన ఆడపడచుతోసహా అంతా చనిపోయారు. చంపబడ్డారు. బాంబు వల్ల చనిపోయిన, దాని వెనుక ఎవరు ఉన్నారు అన్నది అందరికీ తెలిసిన విషయమే. ఇవన్నీ ఇక్కడ మనకు ఏమి చెపుతున్నాయి? ఈ సంఘటన మనకు ఏమి చెపుతున్నది ఇక్కడ? అధ్యక్షా, అనంతపురం జిల్లాలో అంతకు ముందు ఉన్న గ్రామ కక్షలు, రాజకీయ, వర్గ ఆధిపత్యం పోరులో అనేక మంది బలయ్యారు. ఆ క్రమంలోనే పరిటాల కుటుంబానికి గంగుల కుటుంబానికి, సానె కుటుంబాలకు మధ్య జరిగిన ఘర్షణల్లో అటు వైపు, ఇటు వైపు కూడా చనిపోయారు. అటు తరువాత రాజకీయ రంగ ప్రవేశం జరిగింది. శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. అధ్యక్షా, ఇక్కడినే అసలు విషయం మొదలవుతుంది. రాయలసీమ గ్రామాల్లో గ్రామ ఆధిపత్యాల కోసం, వర్గ ఆధిపత్యాల కోసం ఒకరి మీద ఒకరు దాడులు జరిగాయి. జరుగుతున్నాయి కూడా. దీనికి పార్టీలతో సంబంధం ఉండదు. ఈరోజు ఒక పార్టీలో ఉన్న వ్యక్తి, మరుసటి రోజు ఇంకొక పార్టీలోకి మారుతాడు. తన వర్గ ప్రయోజనాలకు భంగం కల్గిందనో, లేక తన ప్రయోజనాలకు భంగం కల్గితేనో, రాత్రికి రాత్రి చొక్కానో, జండానో మార్చేసిన సంఘటనలు కోకొల్లలు. మార్చకపోయినా, ఒక వ్యక్తి ఒక పార్టీలో పనిచేస్తున్నాడంటే, అతనికి ఆపోజిట్‌గా వేరే పార్టీలో పనిచేయడం సర్వసాధారణమైన విషయం. ముఠా కక్షల రీతి అది. కాని

1994 తరువాత జిల్లాలో ఏమి జరిగింది? గ్రామాలకు పరిమితమైన ముఠా కక్షలు వ్యవస్థీకృతం చేయబడ్డాయి. They are organised, they are equipped, they are armed. అధ్యక్షా, ఇక్కడ State sponsored murder or State sponsored atrocities అనే వ్యాఖ్యాన్ని ముందుకు తెచ్చుకుంటే, ఒక నేర చరిత్ర కల్గిన ఒక శాసనసభ్యుడి యొక్క నేర ప్రవృత్తి మరింత పెరగకుండా మారిన మనిషిగా ప్రజా సమూహంలోకి, పౌర సమాజంలోకి వచ్చిన అతన్ని అటు, ఇటు సరిదిద్దవలసిన బాధ్యత వారి మీద ఉంటుంది. ప్రత్యేకించి, ఆ నాయకులకు ఉంటుంది. ఏమి జరిగింది వాస్తవానికి? అనేక కారణాల రీత్యా, ఈ రోజు మనం గొప్పగా చెప్పుకోవచ్చు, కాని బయట ప్రజా బాహుళ్యాలు ఏమనుకుంటున్నాయో ఒకసారి ఆలోచించుకోవాలి. అధికారం కోసం, అధికార విస్తరణ కోసం, అధికారాన్ని స్థిరీకరించుకోవడం కోసం ఇటువంటి శక్తులను రాష్ట్రం నలుమూలలా పెంచి పోషించారు. అది గత ప్రభుత్వం వాళ్లకు బాగా తెలుసు....

(అధికార పక్షం నుండి చప్పట్లు )

అధ్యక్షా, పెనుగొండ శాసనసభ నియోజకవర్గానికి పరిమితమై, ధర్మవరానికి తగులుతున్న రెండు కుటుంబాల ఘర్షణల వేడి ఈరోజు జిల్లా నలుమూలలా ఉంది. దానిని అందరూ గమనించాలి. నేను ఎవరినీ విమర్శించడానికి మాట్లాడటం లేదు. ప్రజల యొక్క బాగోగుల కోసం, ప్రజాస్వామ్యం కోసం మాట్లాడుతున్నాను. నేను ఎవరినీ డిఫెండ్ కూడా చేయడం లేదు. 1994లో గెలిచిన తరువాత ఏమి జరిగింది ఇక్కడ? ఒక వికట్టాహాసం చేశారు. మీరు నమ్ముతారో నమ్మరో, ఆయన గెలిచి వచ్చిన తరువాత అనంతపురం జిల్లా మొత్తం పర్యటించారు. తాను స్వయంగా పోలీసు స్టేషన్‌లో కూర్చొని అధికారులు ఏమి చేయాలో శాసించారు. అది తాడిపత్రి అటు వైపు వాళ్లకు బాగా తెలుసు. అంతేకాదు, ప్రజాస్వామ్యం గురించి ఇక్కడ మనమందరం మాట్లాడుతున్నాము. కాని అక్కడ జరిగిన ఎన్నికల్లో ప్రజాస్వామ్యం నిట్టనిలువునా నరకబడింది. ఈ రోజు మాత్రం మంత్రివర్యులు దివాకర్‌రెడ్డి గురించి మాట్లాడుతున్నారు....

(అధ్యక్షస్థానంలో శ్రీ సి. నర్సిరెడ్డి ఉన్నారు )

అందరూ అతన్ని అత్యంత శక్తివంతులుగా అనుకుంటారు. కాని ఆనాడు తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల్లో, ఏ కారణం వల్లనో, బహుశా రెండు కారణాలనుకుంటున్నాను, ఒకటి ఎదురొస్తున్న ఒక మహాశక్తికి అడ్డం దిగలేకపోవచ్చు లేదా మొత్తం కాంగ్రెస్‌ను అతని ముందుకు తీసుకుని రాలేకపోవడం వల్లనో , లేకపోతే చేతకాకపోవడం వల్లనో స్పష్టంగా నాకు తెలియదు కాని, తాడిపత్రి మున్సిపల్ ఎలక్షన్‌లు అలా నడుచుకుంటూ పోయాయి.

ధర్మవరం నా పుట్టిన ఊరు. ధర్మవరం ఎంత ప్రశాంతంగా ఉండేదో ఇక్కడ చాలా మందికి తెలిసిన విషయమే. కాని ధర్మవరం నియోజకవర్గంలో ఏమి జరిగింది? కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్లు వేసిన వారి చేత నామినేషన్లు విత్‌డ్రా చేయించడమే కాకుండా, బజారులో వారిని ఊరేగించి, తమకు అనుకూలంగా ప్రచారం చేయించుకున్నారు....

(అధికార పక్ష సభ్యులు షేమ్ షేమ్ అన్నారు )

శ్రీ పి. కేశవ్ : ధర్మవరం ప్రశాంతంగా ఉందా? ఎందుకయ్యా అరుస్తారు?

డా. ఎస్. శైలజానాథ్ : వినాలి ...అనంతపురం మున్సిపాల్టీలో మెజార్టీ కౌన్సిలర్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్నప్పటికీ, తెలుగుదేశం పార్టీకి చెందిన వారు వైస్ ప్రెసిడెంట్ అయ్యారు. జిల్లాలో ఇటువంటి సంఘటనలు చాలా జరిగాయి. ఇక్కడే ట్విస్ట్ అంతా.

మ.12.30

ఒక పార్టీ అధినేత తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం ఎంత దూరం చెయ్యి చాపగలడో అంత దూరం చాపేరు.

అధ్యక్షా, దీని యొక్క నిశిత స్వరూపాన్ని, ఫ్యాక్షను వికృత స్వరూపాన్ని మీ ముందు ఉంచుతున్నాం. కౌటిల్యుడు అర్థశాస్త్రంలో ఒక మాటన్నాడు. రాజ్యం అంటే ఎట్లా ఉంటుందో డిస్క్రైబ్ చేశాడు. రాజు, మంత్రులు, సేనాపతి, గూఢచారి వ్యవస్థ, దానికి కావలసిన కోశాగారం వంటివి ఉంటాయి. సప్తాంగాలతో రాజ్యం ఉంటుందని అంటాడు. బహుశా ఒక ప్రత్యేక ప్రతిపత్తి కలిగిన రాజ్యాన్ని స్థాపించాలనుకున్నారేమో గాని, ఆ రోజున్న తెలుగుదేశం అధికారంలో ఒక ప్రత్యేక ప్రతిపత్తి కలిగిన రాజ్యం ఆవిష్కరించబడింది. రాజు గౌరవ శాసన సభ్యుడైతే అతని సలహాదారులు సైన్యాధిపతులుగా ఉన్నారక్కడ. బహుశా అవన్నీ కూడా ఎవరెవరికి రక్షణ కల్పించాలనేది తెలుగుదేశం పార్టీ నాయకులు సమర్పించిన లిస్టులో ఉన్నాయి. ఆ పేర్లు మచ్చుకి చమన్ సాబ్, షేక్ షావల్, పోతుల సురేష్‌గార్లు వంటివి ఇంకా చాలా ఉన్నాయి. మధుసూదన్ రెడ్డి వంటి పేర్లు న్నాయి. సైన్యాధిపతులతో శత్రు దుర్భేద్యమైన కోటలతో ఉంది. It is described in Koutilya's Artha Sastra. అన్ని పేపర్లూ ఘోషించాయి. మీరు కూడా చెప్పారు. అంత పటిష్టంగా ఉంది. అంత పటిష్టమైన కోట గోడలతో స్వంత సైన్యంతో ఎప్పుడూ నిండుగా ఉండే బొక్కసంతో ఉంది. చాలామంది నిరూపించండి అంటారు. నేను ఎమ్మెల్యే కాని క్రితం, ఇప్పుడు కూడా నవ్వుకుంటూ వుంటాను. రుజువులతో చేయడానికి ఇది మధ్య యుగమా? It is a democratic country. చెడ్డ చేసినా, మంచి కోసమే అని చెప్పాల్సిందే. ఉదాహరణకి, మద్యాన్ని ప్రవేశ పెట్టేటప్పుడు ఇది మీ కోసమే తిరిగి ప్రవేశ పెడుతున్నాం అంటారు.

అన్ని కాంట్రాక్టులూ, అది పెద్దదైనా, చిన్నదైనా సంబంధం లేదు. అన్ని ఆదాయ మార్గాలు, చివరకు ఆర్టీసీలో ఎ.ఎన్.ఎల్ దగ్గర నుంచి సిటీ కేబుల్, ఎటిపి ఛానల్స్ వరకూనూ. ఇన్ని ఎందుకు? పనికి ఆహార పథకంలో కాల్వల పూడికలలో ఎంత గోల్‌మాల్ జరిగిందో తెలియదా? రూ.32 లక్షల ఎస్టిమేట్‌కు 70 – 75 వేసి, వాళ్లను కొట్టి సంతకాలు తీసుకున్న పరిస్థితి. ఎందుకు చెప్పాలనుకుంటున్నానంటే, బొక్కసం సమృద్ధిగా ఉంచడం కోసం చేశారని. కౌటిల్యుడు అర్థ శాస్త్రం ఆ కాలంలో అర్థమయిందో లేదో గాని, ఆయన ఒక మాట చెప్పాడు, ఇది నా మాట కాదు. అవసరం అయితే దేవాలయంలోని ధనాన్ని కూడా సంగ్రహించవచ్చు, కాకపోతే తెలియకూడదు. అంటే తెలియకుండా ఆ పని చేయవచ్చును. తర్వాత దొరకలేదని చెప్పవచ్చు. ఇది అతని ధర్మం. అన్ని అవకాశాలూ పెట్టుకుని డబ్బులు సమృద్ధిగా పెట్టుకున్నారు. పెట్టుకోవడం హాస్యాస్పదమో, సిగ్గుచేటో నాకు తెలియదు. సుశిక్షితమైన గూఢచారి వ్యవస్థ. అందరు నాయకులూ చెప్పారు. కేంద్ర ఇంటెలిజెన్సులు గాని, రాష్ట్ర ఇంటెలిజెన్సులు గాని కనిపెట్టలేదు. ఊహించడానికి అవకాశం లేని విషయాలవి.

అధ్యక్షా, అతనికి అందిన వాటి గురించి ఒక ఉదాహరణ. పోలీసు శాఖలో అత్యంత రహస్య డాక్యుమెంట్సు ఈ గౌరవ శాసన సభ్యుని ఇంట్లో దొరికేయి. డిపార్టుమెంటు లోపల నుంచి వచ్చినపుడు కదలికలను కనిపెట్టడం పెద్ద కష్టం కాదు. బహుశా ఈ గూఢచారి వ్యవస్థకి కూడా దశ, దిశ నిర్దేశించాడు కౌటిల్యుడు. శత్రు రాజ్యంలో ప్రవేశించి, వాళ్ల బలహీనతలను కనుక్కోవాలి. తన గురించి ఏమనుకుంటున్నారో చెప్పాలి. అవసరమైతే ఆందోళనలు చేయాలి. అవసరం అనుకుంటే ప్రత్యర్థులను మట్టుబెట్టాలి. బహుశా ఇవన్నీ చక్కగా అమలు చేయబడిన జిల్లా అదే కావచ్చు. పిల్ల జాతులు, కొండ జాతులను ఉపయోగించి శత్రువులను చంపండి. ఆ క్రమంలోనే బహుశా ఆ ఊహ లోంచే ఆర్‌ఓసి పుట్టిందనుకుంటాను.

అధ్యక్షా, ఈ రోజు బహుశా స్టేట్ స్పాన్సర్డ్ కాకుంటే, హత్యలను బలపరచిన రాజకీయ నాయకులు. అదే అక్కడ ఖచ్చితంగా కనిపించేది. నల్లదండు, ఎర్ర దండు, ఆ పులులు, ఈ పులులు పేర్లతో రాష్ట్రం యావత్తు హత్యలు జరిగేయి. ఆర్‌ఓసి పేరుతో ఒక హిట్ లిస్టు ప్రకటించి, ఫలానా వాళ్లను చంపుతామని, మట్టుబెట్టేరు. బహశా చెబుతారు, అల్లా రాసి పెట్టాడు భూమి మీద నూకలని. అందుకే ఫకీరా అనే అతను మిగిలిపోయాడు. మొత్తం అందరినీ సమూలంగా లేకుండా చేశాడు.

సరిగ్గా ఇదే పాయింటులో ఒక పేరడాక్సు మీ ముందుకు తెస్తాను. గత 5 సంవత్సరాల కాలంలో రాష్ట్రం నలుమూలలా రక రకాల పేర్లతో రకరకాల రాజకీయ స్వభావాలకు చెందిన వారిని నేరస్థులను పోలీసులు ఎన్‌కౌంటర్ల పేరుతో చంపేరు. చివరకు నల్లా ఆది రెడ్డి వంటి అత్యంత ప్రముఖుడిని, పైగా పీపుల్సు వార్‌లో ప్రముఖుడిగా ఎంతో రక్షణ ఉన్న నాయకుడిని, మరో ముగ్గురిని చంపేరు. వెదికి వెదికి రక రకాల మార్గాలలో బెంగుళూరులో పులి అంజయ్య అనే అతన్ని చంపేరు. అలా వెదికి వెదికి మారు మూలల్లో ఉన్న వాళ్లను చంపిన, లేక చంపించిన, లేకపోతే ఎన్‌కౌంటర్ చేయించిన ఆ రోజున్న పోలీసు యంత్రాంగంలో ఒక్కరంటే ఒక్కరు లేరా? చివరకు వాళ్ల నాయకుడు వచ్చి లొంగిపోతే, మన వద్దకు వస్తే ప్రజలేమనుకుంటారో నని ఊళ్లో పెట్టిన బేనర్సు, బోర్డులు పీకించేసి అతని భార్యకి అలంపూరులో సీటిచ్చాం. ఏమిటిది అధ్యక్షా? ఏం చెప్పాలనుకుంటున్నారు మాకు? ప్రజల కోసం ఒక మాట. బాధాతప్త పరిస్థితులలో ఇంకో మాట చెప్పాలనుకుంటున్నారా?

పరిటాల రవి అంటే నాకు నిజంగా ప్రేమ, సానుభూతి ఉంది. ఒక రాజకీయ చదరంగంలో అతనికి ఉన్న బలహీనతలు, భావోద్వేగాలను క్యాష్ చేసుకుంటూ, ఒక పనిముట్టుగా వాడుకుని, తనకు వ్యతిరేకంగా ఉన్న రాజకీయ వర్గాలను ఊచకోత కోయించారు. ఇది సత్యం. దొరికిందే వాస్తవం అని, కనిపించేదే వాస్తవం అనుకుంటే తప్పు. వాస్తవాలు, సత్యాలు ఎప్పటికైనా నిరూపణ అవుతాయి. సత్యం ప్రజల నోళ్లలో నానుతూ వుంటుంది. ఒక లిస్టు ఉంది అధ్యక్షా. చాలా కాలం చదువుకున్నాం. ఒక 50 పేర్లు ఉంటాయి. అందులో 11 మంది కనిపించకుండా పోయారు. వంశీ అనే ఆయన ఓబుల్‌రెడ్డి హత్యలో సహాయం చేసిన వ్యక్తి. ఆయన ఎక్కడున్నాడో ఏమయ్యాడో ఎవరికీ తెలియదు. ఓబుల్‌రెడ్డి చనిపోయినప్పటి నుంచి కనిపించడం లేదు. ఏమిటిది అధ్యక్షా?

పాలకులకు ప్రమేయం లేదని అనుకోవాలి. ఒక వేళ మేము అనుకున్నట్లు రాజకీయ ఆధిపత్యం కోసం పరిటాల రవి ఒక ఇన్‌స్ట్రుమెంట్‌గా ఉపయోగపడి ఉంటే పదునైన ఒక ఆయుధంగా వాళ్లు ఉపయోగించుకుంటే ఏం చెప్పాలి అధ్యక్షా? పరిటాల రవి గురించి వద్దు. ఆయన నేర చరిత్ర ఏమిటో ఆయన చేసిన గొప్ప పనులు ఏమిటో జగద్విదితమే. His life is open book today. అధ్యక్షా, ఇక్కడ నేను కోరేది ఒక్కటే.
మ . 12 . 40

ఎవరైనా సరే ఫ్యాక్షన్ రాజకీయాలలో వేలు పెడుతుంటే, అలాగే తొంగి చూస్తుంటే, వారిని వారించాల్సిన బాధ్యత , ఆ వైపు పోకుండా చూడాల్సిన బాధ్యత ఖచ్చితంగా ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం, ప్రజలపట్ల నికరమైన ప్రేమ ఉన్న రాజకీయపార్టీలు, నాయకులు చేయాలి . సంఘటనకు వస్తే నేను కారణాలు మాట్లాడడం లేదు . కారణం అందరికీ తెలుసు . ఒక గౌరవ శాసనసభ్యుడు చెప్పారు . 26వ తేదీ లోపల నాకు ముహూర్తం పెట్టారని . ఇంకొక గౌరవ శాసనసభ్యుడు పేపర్లో చూశాను, ఒక పోలీస్ ఆఫీసర్ ఫోన్లో మాట్లాడుతుంటే విన్నాను అన్నారు . ఇక్కడ ఎవరికైనా 11 గంటలకు, 12 గంటలకు ప్రమాదం ఉందంటే మనమంతా ఏమి చేస్తాము ? యాడికి పోవద్దన్నా, ఇక్కడే కూర్చో అని చెబుతాము . ఎందుకో నాకు అర్థం కాలేదు . అసలు రానన్న వ్యక్తిని ముందురోజు అందరితో పోతానని చెప్పి, క్యాన్సిల్ చేసుకున్న వ్యక్తిని అక్కడకు పిలిపించారు . అక్కడకు వచ్చారు . కారణం నాకు తెలియదు . ఎంతసేపు సమస్య ఒకే యాంగిల్‌లో చూస్తారా ? సమస్యను అన్ని కోణాల నుండి తరచి చూడవలసి ఉంది . దటీజ్..... అధ్యక్షా, ఒక 20 మంది, వివిధ హోదాలలో ఉన్న వాళ్ల సెక్యూరిటీ ........

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ హౌస్‌లో జరిగేది చూస్తుంటే, అవన్నీ విషయాలు చెబుతూ, ఆయన చెడ్డవాడు కాబట్టి చంపాము అనేది ఒకటి . రెండవది ఏదైతే ఆఫీసుకు పిలిపించారు అంటే మేము పిలిపించి చంపించామనేది ఒకటి, ఇలా కన్‌సిస్టెన్సీ లేకుండా ఉదయం ముఖ్యమంత్రిగారు మాట్లాడారు, ఎందుకు మీరు బాధ

పడుతున్నారని అంటే , ఇందుకే బాధపడుతున్నాము . ఒక ముఖ్యమంత్రిగా, ★★ [**] ఏ విధంగా ఈ రాష్ట్రంలో హత్యలు జరగకుండా కాపాడాలనేది చూడాల్సింది పోయి, కావాలని ★★ కాబట్టి ఓపెన్‌గా చంపాము అని చెప్పాము . ఇన్ని మాట్లాడుతున్నారు . చట్టం తనపని తాను చేసుకుని పోవాలి . ఒక్క కేసుకూడా ప్రూవ్ కాలేదు . ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాము . మీరు వచ్చి 9 మాసాలు అయింది . అతనిపైన కేసులు ఉంటే అతను చెప్పాడు, నేను చెప్పాను, ఏమన్నా కేసులు ఉంటే పిడి క్రింద బుక్ చేయమని చెప్పాము . ప్రివెంటివ్ డిటెక్షన్ క్రింద బుక్‌చేస్తే జైలు నుండి తప్పించుకుంటారని, కావాలని నిరాయుధుణ్ణిచేసి ఆయనను చంపడమే కాకుండా అనంతపూర్‌లో 47 మందిని హత్యలు చేశారు . ఒక ముఖ్యమంత్రిగా, ఒక సభా నాయకుడుగా వీటిని ప్రోత్సహించడమే కాకుండా దీనిని బట్టి అర్థం అవుతున్నది . ముఖ్యమంత్రి ఆనందపడుతున్నారు . ★★ ఈ ముఖ్యమంత్రిగారికి ఏ మాత్రం ఆనందం ఉండే పరిస్థితి లేదు .

( అంతరాయం )

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: ఇంతకుముందే మాట్లాడాను . ఏ విధంగా మాట్లాడుకోవాలి, గౌరవం ఏ విధంగా పెంచాలి ? లీడరాఫ్ అపోజిషన్‌గా ఉండి ఈ విధంగా మాట్లాడవచ్చా సార్ ? అట్లా చెప్పాలంటే ★★ నువ్వు మాట్లాడుతున్నావా ? ★★ What nonsense he is talking? He has to withdraw his words. What is this? సార్ ఏదంటే అది మాట్లాడుకుంటే ఎలా ? అసెంబ్లీలో ఏదంటే అది మాట్లాడితే ఎట్లా ? Let him withdraw his words.

( అంతరాయం )

శ్రీ కె రోశయ్య : అధ్యక్షా, ఉదయం నుండి ఒక వాతావరణంలో చర్చ జరిగింది . గౌరవనీయుమైన సభ్యులు కొన్ని ఆరోపణలు చేస్తున్నారు . ఆరోపణలకు మీరు మాట్లాడేప్పుడు సమాధానం చెప్పడానికి ఎప్పుడూ ఆస్కారం ఉంటుంది . ప్రతిపక్ష నాయకులను ఒకటి కోరుతున్నాను . కనీసం మధ్యలో ఇంటర్‌వీన్ అయితే, డైరెక్ట్‌గా ముఖ్యమంత్రి, సభానాయకుడిని ప్రతి నిత్యం ★★ ఇంతకంటే హేయమైన, దారుణమైన, అప్రజాస్వామికమైన , ఆధార రహితమైన , నీచమైన ఆరోపణ మరొకటి ఉంటుందా ? మీరు నోటీసు ఇచ్చారా ? ఇదేనా పద్ధతి ? ప్రొద్దుటి నుండి మనం ఏమి మాట్లాడుతున్నాము . ఆ మాటను మీరు రికార్డుల నుండి తొలగించాలి . ఆ అభ్యంతరకరమైన వ్యాఖ్యలు దయచేసి తొలగించాలి . లేదు వారికి ఆలోచన ఉంటే వారే లేచి ఉపసంహరించుకుని మీరు మాట్లాడబోతున్న, మాట్లడేప్పుడు మాట్లాడండి . నోటీసు ఇవ్వండి . ప్రతిరోజు ★★ ఉండాలి అని కోరుకుంటుందే 9 ఏండ్లు ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన రోజులలో ఏ ★★ మీద కేసు పెట్టావు ? ఎందుకు పెట్టలేదు ? ★★ ఆరోపణలు మీరు ఒక్కరేనా చేయడం ? ఏమి పద్ధతి అధ్యక్షా ?

( అంతరాయం )

ఛైర్మన్ : ( శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడును ఉద్దేశించి ) ఏమండీ , మీరేమన్నా చెబుతారా ? మీరు ఆయన మాట్లాడేటప్పుడు ఏదో క్లారిఫికేషన్ కావాలని చెప్పారు . చెబితే మీకు నేను అవకాశం ఇచ్చాను . ఇస్తే మీరు ఆరోపణలు చేయడం సరైనది కాదు .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : మా బాధ చెప్పాము . నేను నోటీసు ఇచ్చాను .

ఛైర్మన్: మీరు బాధ ఉపన్యాసం చెప్పేటప్పుడు చెప్పవచ్చు . వారు మాట్లాడిన మాటకు క్లారిఫికేషన్ అడిగితే, మీరు పెద్దమనిషి అని అవకాశం ఇచ్చాను . ఇచ్చిన అవకాశం దుర్వినియోగం చేయవద్దు కదా ?

---

[**] Expunged as ordered by the Chair

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః చేయలేదు .

ఛైర్మన్ ః ఆయన మాట్లాడుతుంటే, దానిపైన అబ్జక్షన్ అంటే నేను మీకు అవకాశం ఇచ్చాను . అదే అవకాశంగా తీసుకుని మీరు నేరారోపణ, మీరు మాట్లాడేటప్పుడు చేయండి . కానీ, మీరు నేను ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి . దానిపై ఆక్షేపణ చెబుతామని అన్నారు . అది వదిలిపెట్టి నేరారోపణ చేయడం అనేది తగదు గదా ? అది న్యాయం కాదు గదా ? పద్ధతి కూడా కాదు .

( అంతరాయం )

మీరంతా కూర్చోండి . ఇది సరైన పద్ధతి కాదు . దీనిని రికార్డు నుండి తొలగిస్తున్నాను .

డాక్టర్ ఎస్ . శైలజానాథ్ ః అధ్యక్షా, నేను ఇంతవరకు ఏ కన్‌క్లూజన్‌కు రాలేదు . నేను మాట్లాడే మాటలు మధ్యలోనే ఉన్నాను . ఇక్కడ సభకు ఇంకొక విషయం చెప్పకూడదు అనుకున్నాను . కానీ తప్పడంలేదు . ఏదయినా ఒక అభిప్రాయానికి వచ్చేప్పుడు తాము సంపాదించుకున్న, ఆచరించుకున్న జ్ఞానాన్ని కలుపుకుని ఒక అభిప్రాయానికి వస్తారు . అదే మాటలుగా బయటకు వస్తాయి . ★★ లేకపోతే ఆ అనుభవం, జ్ఞాపకాలు ఇప్పుడు గుర్తుకు వస్తున్నాయేమో గానీ, లేకపోతే ఆ మాటలు మాట్లాడడం భావ్యం కాదు . ఇటీజ్ నాట్ రైట్ . బహుశా పెద్దలు మాలాంటి పిల్లలతో ఇటువంటి విషయాలు చెప్పించుకో కూడదు . నేను చెప్పిన పాయింట్ ఒకటే . రానని చెప్పినవ్యక్తి . అన్ని పేపర్లు ఘోషించాయి . ఈ రోజు వారి సతీమణి కూడా ఈ విషయం చెప్పింది . ఏ శక్తులు ఏ కారణాలు, అది ఏ కారణమైనా కానివ్వండి . ఏ శక్తులు లాక్కొని వచ్చాయి ? పోలీసులు పనిచేయలేదా ? ఒక కానిస్టేబుల్ చచ్చిపోయాడు . అతనిది ప్రాణం కాదా ? అతను కావాలని పోలీసు శాఖ ప్రతిష్ట పెంచడంకోసం స్వయంగా కాల్చుకుని చచ్చిపోయాడా ? కిరాతక హంతకులు సాగించిన మారణకాండలో చనిపోయారు . దానిని గుర్తించారా ? ఒక సాదా కానిస్టేబుల్ మరణం మరణం కాదా ? ఏది ఏమైనా పేపర్లో వచ్చింది . వార్తలు చాలా వచ్చాయి .

మ.12.50

దీని వెనక ఎవరు, ఏమిటి దాని గురించి నేను మాట్లాడను. ఇక్కడ ఆలోచించుకునే చెబుతున్నాను. ఏమయింది. తెలుగుదేశం పార్టీ ఆఫీస్ ఎంత ఉంటుంది. నాలుగు, ఐదు సెంట్లలో కట్టుబడి ఉంటుంది. నాకు తెలుసు. నేనూ చూశాను, నాది అదే ఊరు. అటు తిరుగుతూ ఉంటాను. 100,200 మంది కార్యకర్తలు కూర్చుని ఉంటే ఏ మాత్రమూ సంబంధం లేని దాదాపు 20 మంది కూర్చుంటే ఆ మాత్రం కనుక్కోలేరా? పైగా ఆ వ్యక్తి అత్యంత రిస్క్ ఉన్న వ్యక్తి.

( అంతరాయం )

ఈ రోజు ఏమి మాట్లాడుతున్నారు? పోలీసులను ప్రభుత్వం అడ్డగించిందా? వెంటనే ఎస్.పి స్పాట్‌కి పోతే ఎస్.పిని కొట్టారు. నేను ప్రభుత్వ డాక్టర్‌గా పని చేశాను. ఏ.ఐ.ఎం.ఎల్.సి కేస్ అయినా, పోస్ట్‌మార్టం చేస్తారు. ఇక్కడ ఎలా చేయాలో కూడా డిక్టేట్ చేశారు. ఆ రోజు పేపర్లు ఘోషించాయి. 10,12 బుల్లెట్స్ పడితే ఒక్క బుల్లెట్ వేశారని అన్నారు. ఇది ఏమిటి? చట్టం మీద గౌరవం లేకున్నా, పౌర సమాజం మీద గౌరవం ఉన్న వారు ఎవరయినా, నిందితులను పట్టుకోవాలని కోర్కె ఉన్న వారు మొదటి సమాచారాన్ని నాశనం చేయడానికి ప్రయత్నిస్తారా? మా దగ్గర సాక్ష్యం ఉందని అన్నారు. శివారెడ్డిగారి హత్యలో కూడా సాక్ష్యం ఉందని చెప్పారు. అప్పుడు కూడా ఇటువంటి క్లైమ్స్ వచ్చాయన్నారు. బహుశా, ఆ భావజాలం, పదజాలం తప్పు.

ఇందులో వాస్తవం ఉంటే, ఇప్పటికయినా పెట్టవచ్చు. మా ప్రభుత్వం రాజశేఖరరెడ్డిగారు 24 గంటల లోపే సి.బి.ఐ.,కి అప్పజెప్పారు. బహుశా సిబిఐ ఎంక్వయిరీ పట్ల వారికి ఉన్న కొన్ని ఆలోచనలు ఉండవచ్చు.

ఎందుకంటే, గుంటూరులో అప్పటి మాజీ మంత్రి ఇంట్లో బాంబ్ బ్లాస్ట్ అయి మనుషులు చనిపోయినప్పుడు సిబిఐ ఎంక్వయిరీ వేసి రిపోర్ట్ ఇచ్చినప్పుడు ఫర్దర్ Course లేకుండ చేశారు. కాబట్టి ఇది అలా అవుతుందనే వారు భయపడుతున్నారు. మా ప్రభుత్వం అటువంటి ప్రభుత్వం కాదు. చివర వరకూ కేసు కొనసాగుతుంది. నిందితులు ఎవరయినా, ఏ స్థాయి వారయినాసరే శిక్షించబడతారు. ఇవన్నికూడా ప్రక్కనపెడదాము. ఎఫ్ఐఆర్‌లో పేర్లు ఉంటే మా మంత్రిగారు రాజీనామా చేయాలా అధ్యక్షా? అరే, అదేమిటి? రామసుబ్బారెడ్డిగారు, షాద్‌నగర్‌లో ఇద్దరిని చంపారని మొదటి ముద్దాయిగా ఉంటే అందరూ గోల పెట్టి గోష పెట్టివిసుగెత్తారు. ఈ రోజు ఆయన జైలులో ఉన్నారు. నేరం నిరూపించబడింది. యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్నారు. అతనికి, ఏమీ భయపడవద్దు, నేను మీ వెనక ఉంటాను, మీకు అండగా ఉంటానుఅని చెప్పిన చరిత్ర వారికి లేదా, లేకపోతే వారు మర్చిపోతే గుర్తు తెచ్చుకోవాలని చెబుతున్నాను.

ఇది ఏమిటి? మన ఇంట్లో దొంగతనం అయితే దొంగ ఎవరని ఆలోచిస్తాము. ఇంట్లో పనిమనిషికి సంబంధమా, ఇంట్లోవారా లేదంటే, బయటవారాఅని ఆలోచిస్తాము. తెలుగుదేశం పార్టీ ఆఫీస్‌లో జరిగిన హత్య గురించి మాట్లాడుతున్నాను. ఎందుకంటే, ఈ రోజు చాలా మంది వాస్తవం చెప్పలేకపోవచ్చు. చెప్పడం సభ్యత కాకపోవచ్చు, లేకపోతే వారి రాజకీయ అవసరాలో, ఇంకోటో మాట్లాడించకుండా పోవచ్చు. కానీ ఏ ఒక్కరు కూడా ఆ శాసనసభ్యుడి పేరు ఊహించడానికి కూడా భయపడేవారు. ఖచ్చితంగా ఆయన సతీమణి ఆ మాటే చెప్పారు. కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీఅని కాదు. ఏ.పి.సి.ఎల్.సి., 1998లో ప్రచురించింది ఒక చిన్న ఐటెం చదువుతాను. మొత్తం కాదు. రెండు లైన్స్ మాత్రమే చదువుతాను. 1994 తరువాత పరిటాల రవి పేరు చెబితే జిల్లా మొత్తం గడగడలాడే పరిస్థితి ఏర్పడింది. ప్రత్యర్థులందరూ అంటే, ఎవరికీ ఎటువంటి మినహాయింపు లేది. ఈ పార్టీ, ఆ పార్టీ అని లేదు. ప్రత్యర్థులందరూ అతనికి జిల్లాను అప్పగించి ప్రక్కకు తప్పుకున్నారని చెప్పవచ్చని ఆ పత్రిక పేర్కొంది. ఇది అక్షర సత్యం. ఎవరయినా అప్పుడు మాట్లాడితే జిల్లా అవసరాలు దృష్టిలో పెట్టుకొనో, జిల్లా భవిష్యత్తు గురించో మాట్లాడేవారు కాదు.అటువంటి పరిస్థితులు ఉన్నాయి.

పరిటాల రవి మంత్రి అయి కర్నూలు బాయిస్ హై స్కూల్‌కి వచ్చిన రోజున దాదాపు 23 సంవత్సరాలు ఉంటాయి నాకు. అప్పుడు నేను పి.జి.యం.డి., చేస్తున్నాను. మేమంతా వారికి దండ కూడా వేసాము. మేము కూడా ఆ ప్రోగ్రామ్ అంతా చూసాము. కానీ మా బాధ అంతా, ఒక వ్యక్తి సమున్నత ఆశయాలతో రాజకీయాల్లో ప్రవేశిస్తే, అతని గతాన్ని, ఆవేశకావేశాలను ఉపయోగించుకొని ఒక రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోవడం కోసం అతనిని పనిముట్టుగా వాడి బలి చేశారని చెప్పడమే నా ఉద్దేశ్యం అధ్యక్షా. ఇంతకు ముందే నేను చెప్పాను. ఫ్యాక్షన్ రాజకీయాలు సమూలంగా పోవాలని అన్నాను. అనేక మంది హత్యల అనంతరం ఏ విధంగా బిహేవ్ చేశారో చెబుతున్నాను. ఒక నాయకుడు ఏమని మాట్లాడతారంటే, ఈ విధ్వంసం ఆగదు అంటారు, ఇంకొకరు ఏమన్నారంటే, అమ్మా, నువ్వు బొట్టూ, గిట్టూ తియ్యద్దు, నీకయిన గతే వారికీ పట్టే వరకు అని పేపర్లో రావడం జరిగింది. ఇంకొకరు ఏమంటారంటే, నీకు పులులు ఉన్నారు అంటారు. అంటే వారి పిల్లలను కూడా ప్రశాంతంగా ఉండనివ్వరా? నీకు పులులూ, సింహాలు ఉన్నారని మాట్లాడతారు. ఇంత ఎందుకు అధ్యక్షా, చివరకు ఇంకా ఏమీ కాకముందే, ఆమె అభ్యర్థి అవునా, కాదా అనే చర్చ కూడా అయింది. అది కూడా వదిలిపెట్టరు. ఇది ఏమిటి?

మా జిల్లాను ఏమి చేయాలనుకున్నారు? వారంతా కలిసి , ఇంతకుముందు గౌరవసభ్యులు చెప్పినట్లు మా జిల్లాను రక్తం త్రాగే జిల్లాగా, శవాల మీద నడిచిపోయే జిల్లాగా చిత్రీకరించాలని వారనుకుంటున్నారా? ఇదంతా ఏమిటి? చివరకు ఒక పెద్ద మనిషి ఒక అడుగు ముందుకువెళ్లి , చేతులు ఆడిస్తారు. ఇదంతా ఏమిటధ్యక్షా? దేని కోసం ?

( అంతరాయం )

కొన్ని గంటల పాటు వారు మాట్లాడితే మేము వినలేదా? వారు ఏదయినా చేయాలనుకుంటున్నారా? వారి అవసరాల కోసం ఇంతకుముందులాగే చక్రం తిప్పాలని అనుకుంటున్నారేమో? గంగుల సూరి, జైలులో నుండి చంపడం కోసం పథకం పన్నినట్లు పేపర్లలో వచ్చింది అందరూ మాట్లాడుతున్నారు.

దీనిలో ఉండే పాజిబిలిటీస్ గురించి మాట్లాడాను. ఆ జైలు మొన్నటివరకూ ఎవరి ఆధీనంలో ఉంది? కారు బాంబు బ్లాస్ట్‌గా మా జిల్లాలో చెలామణి అయింది. లేక ఫలానా వారి ఫాలోయర్స్‌అని కూడా చెపుతారు. చిన్న ఉదాహరణ చెబుతాను. బియ్యం ఎత్తివేసుకునేందుకు ఒక ట్రాన్స్‌పోర్ట్ టెండర్ ఉంది అది ఐదారు సంవత్సరాలు ఒకరికే పోతోంది. ఎవరో, కర్మకాలి, అదే పార్టీకి చెందిన వారు టెండర్ వేస్తే రిజిష్టర్డ్ కేస్ అన్నారు. వరదాపురం సూరి అతని అనుచరులపైన జరిగిన సంఘటన ఏమిటో గుర్తు తెచ్చుకుందాము. నేను చెప్పదలచుకున్నది ఒక్కటే. చిత్తశుద్ధి అనే మాట పదే పదే వాడబడుతోంది. చిత్తశుద్ధి ఉంటే, గత 9 సంవత్సరాల కాలంలో ఒక్క స్టెప్ అయినా వారు తీసుకున్నారా? నారాయణరెడ్డి హత్య కేసులో ఒక కలం పోటుతో అందరిపైన కేసులు ఎత్తివేశారు, ఇంక్లూడింగ్ రవి. కానీ ఒక్కరి పైన మాత్రం లోచర్ల విజయభాస్కర రెడ్డి తనకు అనుకూలంగా మారలేద ని ఆయన పైనే కేసు పెట్టారు. మొత్తం గ్రూప్ మర్డర్ చేస్తే మిగతావారు అమాయకులు, ఇతను ఏ 1 అక్యూజ్డ్ కాదు.
మ. 1.00

ఎ-1 నుంచి ఎ-7 కూడా పోయింది. ఎ-8 మాత్రం ఆపారు. ఏంటిది? అనేక క్రైమ్స్ నుంచి ఏ ఒక్కరిని, ఏ ఒక్కరిని అయినా అరెస్ట్ చేశారా? చివరకు జిల్లాలో ఎంత భయంకరమైన వాతావరణం ఉందంటే, కంప్లయింట్ ఉందా, నిరూపణ ఉందా అని చెప్పి కంప్లయింట్ ఇవ్వడానికి పోతే అంటారు. దానికి కూడా సాహసం లేని విపరీత పరిస్థితి ఆ జిల్లాలో ఉంది. కొడుకు మిస్ అయ్యాడు, అన్నదమ్ములు మిస్ అయ్యారు అని మొన్న, మొన్న భయంగా వచ్చి కంప్లెయింట్ చేశారు. ఏమిటిది? దాని గుణగణాలను చర్చించాలంటే నిజంగా నిజాయితీ వుండాలి. ఎవరి కుటుంబాల రాజకీయాల కోసమో జిల్లా ప్రజలు యావత్తూ బాధపడడం కరెక్ట్ కాదు. ఒక విషయం ఇక్కడ చెప్పాలి. కొంతమందికి బాధ కలుగవచ్చు.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

ఒక నానుడి వుంది. ఏమంటే వేటాడబడ్డ జంతువుల నుంచి చరిత్రకారుడు ఉద్భవించనంత కాలం వేటగాళ్లు కీర్తించబడతారు అని పెద్దలు అంటారు. ఆ క్రమంలోనే పెరుగు వెంకటేశ్వర్లు భార్య వార్తలో ఇచ్చింది. “ నా భర్తను వారి అనుచరులు చంపారు. నా భర్త అనుచరులు అయిన పాపానికి ఐదుగురిని పొట్టన పెట్టుకున్నారు. నా ఇంటికి వచ్చి నీవు వూరు వదలి పోకపోతే చంపుతాము అని బెదిరించారు. పారిపోయారు. ఆ రోజే డిసైడ్ చేసుకున్నాను. రవి చనిపోయే వరకూ బొట్టు తీయరాదని.” మొద్దు శీను దేవుడా? సరిగ్గా యాక్షన్ తీసుకొని వుంటే జరిగేదా? జనాన్ని అంత అసహ్యకరమైన యాంగిల్‌లోకి నెట్టి, అంతా కలసి, నేరస్థుడిని ఆరాధించే స్థాయికి తీసుకువెడతారా?

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

ఏమిటిది? అక్కడ చట్టం లేకుండా ఉంది. ఆ రకంగా నైతిక విలువల పతనానికి కారణం ఎవరు? ఇంతటితో ఈ విషయం ప్రక్కకు పెడదాము.

( అంతరాయం )

ఒకే ఒక విషయం సీరియస్‌గా చూడాలి. రాజ్యమనేది, రాజ్యంలో దండ నీతి అనేది ప్రజాబాహుళ్య సంక్షేమానికి ఉపయోగించాలని వారు భావించారు. అరిస్టాటిల్ అది నేచురల్‌గా అన్నా, హత్య ఆర్టిఫిషియల్‌గా అన్నా, రాజ్యం పరస్పర అవగాహనతో, సుఖ

సంతోషాలతో ఉండడానికి కేటాయించబడింది. అటువంటి రాజ్యంలో హత్యచేయించడం చాలా తీవ్రమైన విషయంగా పరిగణించాలి. ఒక సారి చెయ్యి చూపే ముందు మేము మా చిత్తశుద్ధిని నిరూపించుకున్నాము. అన్ని కేసుల నుంచి బయట పడ్డాము. అవినీతిపరమైన కేసుల మీద గోపాలరావు కమిషన్‌తో కూడా ఎంక్వయిరీ కూడా చేయించడం జరిగింది. సిబిఐక్త ఇవ్వడం జరిగింది. 9 సంవత్సరాల కాలంలో జరిగిన హత్యల పట్ల బాధ్యత వారు వహిస్తారా? కాబట్టి భేషజాలకు పోకుండా నిజంగా రాయలసీమ జిల్లాల పట్ల ప్రేమ ఉంటే, రాయలసీమ ఫ్యాక్షనిజం అంతం చెయ్యాలనే కోరిక ఉంటే నిజాయితీగా చర్చించండి. రాయలసీమ వారందరితో కలసి చర్చించండి.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఛైర్మన్ : దయచేసి ముగించండి.

డా. యన్. జనార్థన రెడ్డి : అధ్యక్షా...

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను మాట్లాడేది ఈ సబ్జెక్ట్‌కు సంబంధించినది కాదు. వాయిదా తీర్మానం ఇచ్చాము. ఒక దళిత బాలిక ఎక్సైజ్ అధికారుల కిరాతక చర్యల వల్ల ఆత్మహత్య చేసుకుంది. ప్రభుత్వం నుండి స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. ఇప్పట్లో ఈ చర్చ అయ్యేలా లేదు. ఈ స్టేట్‌మెంట్ రాకపోతే ప్రజల కోసం పని చేస్తున్నాం అనుకొనే మనం '' కోడెలు, కోడెలు కొట్లాటుకుంటే, క్రింద లేగల కాళ్లు విరిగినట్లు '' వుంది. ప్రభుత్వాన్ని ఒక మాట చెప్పమనండి.

ఛైర్మన్ : ఈ చర్చ పూర్తి కావాలి కదా.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా...

( అంతరాయం )

ఛైర్మన్ : శైలజానాధ్ గారూ ముగించండి.

డా. ఎస్. శైలజానాధ్ : అధ్యక్షా, నేను సభాపతి గౌరవాన్ని గుర్తిస్తాను, నేను ఆపేస్తాను ఇప్పుడే. కాని ఏమి చేయాలని అంటున్నానంటే రాజకీయ ఆలోచలనకు, కుటిల పన్నాగాలకు మా జిల్లాను బలి చెయ్యకండి. ఎవరైనా ఇటువైపు మొహం మళ్లిస్తే , చెయ్యి పెడితే వారిని సరిచేసే బాధ్యత అందరికీ వుంది. గ్రామస్థాయి నుంచి హైదరాబాద్ అమీర్‌పేట వరకు విస్తరించిన పెనుకొండ ఫ్యాక్షన్‌ను ఆనాటి ప్రభుత్వం ఆదిలోనే తుంచి వేస్తే ఇంత దూరం వచ్చేది కాదు. అంతే కాదు. అతని మరణానికి నైతిక బాధ్యత కూడా తెలుగుదేశం పార్టీ వారిదే అని చెబుతున్నాను. రాయలసీమ జిల్లా రక్తపాతం జిల్లా కాదు. కొన్ని సంసారాలు వుండవచ్చు కాక. రాయలసీమలో ప్రేమానురాగాలు, గౌరవం, నాగరికత వున్నవారు వున్నారని గుర్తుంచుకోవాలి. తెలుగు సినిమాలలో మాదిరిగా మమ్మల్ని చిత్రీకరించకండి. సరైన నిజాయితీ వుంటే, కలసి, కూర్చుని అవగాహనకు వద్దాము.. సరైన అవగాహన కల్పించాలి. ఫ్యాక్షనిజానికి నైతిక బాధ్యత మొత్తం తెలుగు దేశం పార్టీ అధినాయకులు తప్పించుకోలేరనే విషయం చెబుతూ ముగిస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, నర్సింహయ్యగారు చెప్పారు. నల్గొండ జిల్లాలో నిన్న ఆత్మహత్య చేసుకున్న సంఘటనకు సంబంధించి స్టేట్‌మెంట్ అడిగారు. హోం మంత్రిగారు రెడీగా ఉన్నారు. మీరు ఎప్పుడు ఇవ్వమంటే అప్పుడు ఇస్తారు.

శ్రీ చాడా వెంకట రెడ్డిః ఉదయం మంత్రిగారు చెప్పింది టీ బ్రేక్ తరువాత స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ)ః చర్చ జరుగుతుంటే మధ్యలో ఏమిటిది?

శ్రీ నోముల నర్సింహయ్యః రెండు నిమిషాలు ఇవ్వండి అధ్యక్షా .

డా. ఎన్. జనార్ధన రెడ్డిః అధ్యక్షా నాకు అవకాశమివ్వండి.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఇదేమిటండీ? టీ బ్రేక్ తరువాత ఇస్తామన్నారు. వారి మాట మీద వారికే విశ్వాసం లేకపోతే ఎట్లా? ఏం పద్ధతి? చెప్పే బాధ్యత ఆయనది. ఒక మాట చెప్పడానికి ఏమిటి? దళితుల ప్రాణాలు వేరు, పెద్దల ప్రాణాలు వేరా?

(తెలుగు దేశం పార్టీ నుండి అంతరాయం)

శ్రీ కె. రోశయ్య ః ఉదయం నర్సింహయ్య గారు ప్రస్తావిస్తూ నల్గొండ జిల్లాలో నిన్న ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురించి ప్రభుత్వం స్పష్టంగా చెబుతోంది. ప్రకటన ఎప్పుడు కావాలంటే అప్పుడు ఇవ్వడానికి హోం మినిష్టరు జానా రెడ్డి గారు సిద్ధముగా వున్నారు. టీ బ్రేక్ తరువాత స్టేట్ మెంట్ ఇస్తామని అన్నారు.

( అంతరాయం )

శ్రీ పి. కేశవ్ ః ఇక్కడ చర్చ జరుగుతుంటే మధ్యలో ఏమిటిది?

శ్రీ నోముల నర్సింహయ్యః రెండు నిమిషాలివ్వండి. టీ బ్రేక్ తరువాత స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు.

## హోంశాఖా మంత్రి గారి వివరణ

## నల్గొండ జిల్లా, పనగల్ గ్రామంలో అలకుంట్ల అరుణ ఆత్మహత్య గురించి

SRI K.JANA REDDY (MINISTER FOR HOME): On 23.2.2005 at about 11 Hrs., Sri Muzahid Siddique, Excise Inspector along with his staff raided the house of Sri Alakuntla Buchaiah, S/o Bikshamaiah, Vaddera caste, R/o Panagal village for conducting I.D. liquor trade. At that time, his daughter Alakuntla Aruna was alone in the house. The said Excise party allegedly misbehaved with Aruna, abused her in filthy language. But no I.D. liquor was found in the house.

**మ.1.10**

**Brief Note on suicidal death of Alakuntla Aruna, D/o Buchaiah, age 18 years, R/o. Panagal Village, Nalgonda District.**

SRI K. JANAREDDY : Sir, on 23-02-2005, at about 1100 hrs., Sri Mujahid Siddiqui, Excise Inspector along with his staff raided the house of Sri Alakunta Buchaiah, S/o. Bikshamaiah, Vaddera Caste, R/o. Panagal Village for conducting I.D. Liquor raids. At that time, his daughter Alakuntla Aruna was alone in the house. The said Excise Party allegedly misbehaved with Aruna, abused her in filthy language. On their search no I.D. liquor was found in the house. They caught her both hands from her back and dragged her from the house. When it was seen by the neighbourers and objected their acts and started agitation to leave the above said girl. On seeing the agitated mob, the excise officials left her and went away. Due to alleged misbehavior of Excise staff the said girl felt insulted and humiliated and committed suicide by hanging in her residence. At about 1600 hrs., her father returned to the house and found his daughter Aruna died by hanging in the house. About 150 persons of the village took the body of the deceased to the Nalgonda and placed in front of Excise Station. Some of the relatives of the deceased went into the Excise Office and ransacked the office furniture and also broken window glasses. They staged dharna in front of Excise Station and raised slogans against Excise officials by demanding suspension of the responsible officers immediately and also to pay ex-gratia to the deceased family. They also demanded that District Collector and Excise Superintendent must come to the spot. When dharna was continued, local political leaders of various parties participated in dharna. On receiving information, local police rushed to the spot and brought the situation under control. Local officials including local MLA Sri K.Venkat Reddy visited the place of dharna and assured to get ex-gratia to the parents of the deceased.

The District Collector announced : 1) Rs.50,000/- ex-gratia immediately, 2) Assured to take action against Excise Officials, 3) For Magisterial Enquiry. On the assurance given by the District officials, the agitators stopped dharna. On complaint of Alakuntla Buchaiah (father of the deceased), a case was registered against the officials of the Excise in Cr.No.42/2005 of Nalgonda Town. Similarly, a case in Cr.No.43/2005 U/s. 147, 148, 341, 353, 506, 427, 323, IPC r/w 3 of PDPP Act also registered on the complaint of excise officials against the agitators who attacked on excise station and caused injuries to the staff and also for damaging the public property. Further investigation is being done in both the cases.

(అంతరాయం)

ఛైర్మన్ :- ఆల్‌రెడీ ఒక అంశంపై చర్చ జరుగుతోంది. మీరు స్టేట్‌మెంట్ అడిగారు. దానిపై మళ్లీ వివరణలు అంటే ఎట్లా. తొలుత, జరుగుతున్న చర్చ పూర్తి అయ్యాక, స్టేట్‌మెంట్ గురించి అడిగితే బాగుండేది. జనార్ధనరెడ్డి గారు మీరు మాట్లడండి.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, పి.డి. యాక్టుని ప్రజలపై పెట్టారు. ఎక్స్‌గ్రేషియా కూడా రూ.50వేలని చెపుతున్నారు.

(అంతరాయం)

డా.ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, నిర్ణీత సమయం ప్రకారం సభ వాయిదాపడడానికి కేవలం 15 ని.ల సమయం మాత్రమే ఉంది. నేను ఒక గంట సేపు మాట్లాడదామని అనుకొంటున్నాను.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ సభ్యులు మ.2.30 వరకు మాట్లాడినా ఇబ్బంది ఏమీ లేదు. నా మనవి ఏమంటే, శవాన్ని తీసుకువచ్చి అక్కడ వేసినందుకు ప్రజలపై పి.డి . యాక్ట్ ని వినియోగించి కేసులు పెట్టమంటున్నారు. వివిధ పార్టీల వారు, ప్రజలు, మా పార్టీ మాజీ ఎమ్.ఎల్.ఏ. శ్రీ నంద్యాల నర్సింహారెడ్డి గారు, మా జిల్లాకార్యదర్శి సీతారాములు తో కలిసి వచ్చారు. మీ ఎక్సైజ్ సిబ్బంది ప్రజలను నాశనం చేస్తున్నారు. మేము ఉదయం వాయిదా తీర్మానం ఇచ్చాము. మీరు, జిల్లా కలక్టర్ ద్వారా రూ.50వేలు ఎక్స్‌గ్రేషియా 'ఆపద్బంధు' పథకం క్రింద ప్రకటించారు. అది ఎలాగైనా వస్తుంది. ప్రభుత్వం నుండి

ఎక్స్‌గ్రేషియా ఏమైనా ఇస్తున్నారా? ప్రజలపై పి.డి యాక్ట్ పెట్టడం ఎమిటి? సుపరిపాలన అంటే ఇది కాదు. మీరు ప్రజలపై పెట్టిన కేసులను విత్‌డ్రా చేసుకోవాలి. వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా చూడాలి. లేకపోతే, మేము యాజిటేషన్ చేసే పరిస్థితులు వస్తాయి. దయచేసి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి :- అధ్యక్షా, ఎక్సైజ్ అధికారులు ఆ అమ్మాయిని మానసికంగా వేధింపులకు గురి చేశారు. ఆవేదనతో ఆమె ఉరేసుకొని చనిపోయే పరిస్థితికి వచ్చింది. కాబట్టి, మీరు ఆ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. ఈ విషయమై ప్రభుత్వం నిర్ణయం ఏమిటి. మీరు ప్రజలపై పి.డి. యాక్టు క్రింద కేసులు పెట్టారు. వాటిని ఎత్తివేయాలి. ఎక్స్‌గ్రేషియా క్రింద ఒక లక్ష రూపాయలను ఇచ్చి బాధితురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను.

Akbaruddin owaisi : Sir, I request that concerned Excise Office should suspended immediately and Rs.2.00 lakhs exgratia should be paid to the family of the deceased. As Rs.50,000 is being paid from Apadbhandu Sechme, the remaining amount may be kindly provided by the Government in the form of Exgratia. I again request that concerned Excise Officer should be suspended immediately.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ఎవరైతే ఎక్సైజ్ అధికారులు, ఏ అమ్మాయి రెండు చేతులు పట్టుకొని గుంజుకు వచ్చి అవమాన పరిచారో, ఆమెకు మొన్ననే ఎంగేజ్‌మెంట్ జరిగింది. ఆమె జరిగిన అవమానాన్ని భరించలేక, మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్యకు పాల్పడింది. బాధితురాలి కుటుంబానికి ఒక లక్షరూపాయల ఎక్స్‌గ్రేషియా ఇప్పించి, ఈ సంఘటనతో సంబంధం ఉన్న వారిపై చర్య తీసుకొని, వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతున్నాను.

(అంతరాయం)

ఛైర్మన్ :- దయచేసి కూర్చోండి. జనార్ధనరెడ్డి గారు, మీరు మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారి నుండి స్పష్టమైన జవాబు రావాలి.

(అంతరాయం)

ఛైర్మన్ :- ప్రతి ఒక్కరూ లేచి మాట్లాడతానంటే ఎట్లా. కిషన్ రెడ్డి గారు మీరు కూర్చోండి. నోముల నర్సింహయ్య గారు ఒక్కరే మాట్లాడతానంటే నేను ఇంతకు ముందు అవకాశం ఇచ్చాను. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

మ. 1.20

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ఎక్సైజ్ ఆఫీసర్లు ఎవరయితే మామూళ్లు ఇస్తారో వారి మీద ఎటాక్ చేయరు. మిగిలిన వారిపై చేస్తారు. కాబట్టి ఆ విధంగా , ఈ రోజు అమాయకులైనటువంటి ఆ గిరిజన కుటుంబం మీద దాడి చేసి ఇంట్లో ఎవరూ లేని సమయంలో అమ్మాయిని తీసుకు వెళ్లి వేధించారని, ఆ అమ్మాయిని అవమానించారని, మంత్రి గారు చెప్పారు. అందుకు సంబంధించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి, ప్రాసిక్యూట్ చేయాలని, ఆ కుటుంబానికి సంబంధించిన వ్యక్తులకు సరైన విధంగా నష్టపరిహారం ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్) : అధ్యక్షా, జరిగిన సంఘటన పై తక్షణం చర్య తీసుకోవాలని మా పార్టీ తరఫున డిమాండు చేస్తున్నాను. ఎక్సైజ్ అధికారులు చేసిన అవమానం భరించలేక ఆ అమ్మాయి మరణించింది. ఈ సంఘటనలో ఉన్న అమ్మాయి. ఒక దళిత మహిళ , ఆ అమ్మాయి అవమానం భరించి లేక మరణించింది. ఆ కుటుంబం చాలా పేద కుటుంబం . వారికి ఖచ్చితంగా రూ. 2 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. అదే విధంగా అందుకు బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. అనవసరంగా కొందరిపై కేసులు బనాయించారు. వారిపై కేసులు తీసి వేయవలసిందిగా మేము డిమాండు చేస్తున్నాము.

శ్రీ మందాడి సత్య నారాయణ రెడ్డి (హన్మకొండ) : అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఎంతో ప్రజారంజకంగా పరిపాలించాలని అనుకున్నా కొంత మంది పోలీసు అధికారులు, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ వారి కారణంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తున్నది. అలాంటి వారిపై కేసులు పెట్టి వారిని శిక్షించాలి. మృతురాలి కుటుంబానికి రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను. గత ఆరు మాసాల క్రితం వరంగల్ జిల్లాలో పోలీసులు తప్పతాగి బార్ యజమానిని కాల్చి వేశారు. అందుకు ముఖ్యమంత్రి గారు చలించారు. ఆ పిల్లలు అనాధలు అయ్యారని బాధపడ్డారు. ఆ విషయం మన అందరికీ తెలుసు. ఆ ఫైల్ ఇప్పటికీ ఫుట్ బాల్ లాగా అటూ ఇటూ తిరుగుతున్నది. దానిని కూడా చూడాలని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రాములు : అధ్యక్షా, వెంటనే ప్రభుత్వం బాధిత కుటుంబం వారికి ఎక్స్ గ్రేషియా రూ. 2 లక్షలు చెల్లించాలి. బాలిక చనిపోవడానికి కారకులైన ఎక్సైజ్ అధికారులను ఇంతవరకూ సస్పెండ్ చేయకపోవడం విచారకరం . కొంత మంది పై అనవసరంగా కేసులు పెట్టారు. అలా పెట్టిన కేసులను ఎత్తివేయాలి. ఈ అమ్మాయి చావుకు బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలి. ప్రభుత్వం నుండి మంత్రి గారు స్వచ్ఛందంగా రూ . 50 వేలు ఇస్తున్నామని చెప్పారు. మేము అడగక ముందే ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వాల్సింది. ఆ కుటుంబానికి రూ. 50 వేలు ఇస్తామన్నారు. దాని కంటే ఎక్కువ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎల్. రాజారావు : ఈ రోజు ఇది ఒక నల్గొండకో, భద్రాచలానికో సంబంధించిన సమస్య కాదు. మొత్తం రాష్ట్రానికి సంబంధించిన సమస్య. వివాహితులైన స్త్రీల ఇళ్లలోకి, అందులోనూ స్త్రీలు ఒంటరిగా ఉన్న సమయంలో ఎక్సైజ్ అధికారులు చొరబడి చేయిపట్టుకున్న సందర్భాలు రాష్ట్రంలో చాలా ఉన్నాయి. ఈ స్టేషన్స్‌లో స్త్రీ పోలీసులు లేకుండా , స్త్రీలను స్టేషన్‌లో పెట్టడం చేయవచ్చా? మహిళా కానిస్టేబుల్స్‌ను ఆ స్టేషన్స్‌లో ఉండే విధంగా ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేయాలి. ఎక్సైజ్ అధికారులు మహిళా పోలీసులను స్టేషన్స్‌లో అప్పాయింట్ చేసుకోవాలి. ఒక అమ్మాయి ఒంటరిగా ఉన్నప్పుడు మహిళా కానిస్టేబుల్ కాకుండా ఇంకోరు ఇంట్లోకి పోయి చేయిపట్టుకోవడం , అవమానం చేయడంతో దానిని భరించలేని ఆ అమ్మాయి చనిపోవడం జరిగింది. ఈ చావుకు బాధ్యులైన పోలీసులను ప్రాసిక్యూట్ చేయాలి. బాధిత కుటుంబానికి రూ. 2 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరుతున్నాను.

శ్రీమతి డి.కె.అరుణ : అధ్యక్షా, నల్గొండ జిల్లాలో ఒక బాలికపై ఎక్సైజ్ అధికారులు చేసిన అమానుష ప్రవర్తనకు అవమానం పాలైన అమ్మాయి చనిపోవడం జరిగింది. ఆ అవమానానికి బాధ్యులైన ఎక్సైజ్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. ప్రాసిక్యూట్ చేయాలి. బాధిత కుటుంబం వారికి రూ. 2 లక్షలు ఎక్స్‌గ్రేషియాను ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఇల్లందు) : అధ్యక్షా, నిన్న ఈ ఎక్సైజ్ డిపార్టమెంట్ వారి ప్రవర్తన ద్వారా జరిగిన సంఘటన మాత్రమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా చాలా సంఘటనలు జరిగాయి. నిన్నటి ఈ సంఘటనకు పాల్పడిన , ఈ అమ్మాయి అరుణ చావుకు బాధ్యులైన ఎక్సైజ్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయడం, వారి మీద కేసులు పెట్టడం గురించి

ప్రభుత్వం ఆలోచించాలి. ఆ అమ్మాయి కుటుంబం చాలా పేద కుటుంబానికి చెందింది. అవమానానికి గురి కావడంతో ఆ అమ్మాయి చనిపోవడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం , మంత్రి గారు ఈ విషయంలో ఎటువంటి శషభిషలు లేకుండా రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ఈ సంఘటనకు కారకులైన వారిపై కేసుల పెట్టాలని, ఈ విషయమై ఆందోళన చేసిన వారిపైన అనవసరంగా కేసులు బనాయించడం జరిగింది. అలాంటి వారిపై కేసులు ఎత్తి వేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ వెంటనే స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరారు. వెంటనే వారు కోరినట్లుగా , అంటే రెండు గంటలలో అక్కడ జరిగినటువంటి విషయం మీకు అందజేశాము. అయినప్పటికీ వారందరూ, ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ఏదో వెంటనే చేయలేదు. స్పందించలేదు అనడం సరైనది కాదు. మెజిస్ట్రేరియల్ ఎంక్వయిరీకి ఆర్డరు చేశాం . కలెక్టరు పరిధిలో మాత్రం జనరాసిటీగా ఏర్పాటు చేశాము. ప్రభుత్వం ఇటువంటి పరిస్థితులలో చాలా సహృదయంతో వ్యవహరించడం, ఎక్స్‌గ్రేషియాలు ఇవ్వడం వంటి చర్యలు తీసుకోవడం అనేక సార్లు జరిగింది. ఇప్పుడు డిబేట్‌లోకి పోను, సభ్యులందరి ఆలోచనను, వారి అప్పీలును దృష్టిలో పెట్టుకుని రూ. 50 వేలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరిగింది. ఆపద్బంధు ఎక్స్‌గ్రేషియా సూసైడల్‌కు వర్తించదు. అందువల్ల ఈ ఎక్స్‌గ్రేషియా అందులో రాదు. సభ్యులందరూ దీనిని అర్థం చేసుకోవాలి. అయినప్పటికీ ఆ కుటుంబ పరిస్థితి దృష్ట్యా, సభ్యులందరి ఆలోచన దృష్ట్యా ఎక్స్‌గ్రేషియాను రూ. 1 లక్షగా ప్రభుత్వం ఇచ్చేందుకు వెంటనే ఏర్పాటు చేస్తుంది. ఎంక్వయిరీ ఏమైనా సరే సభ్యులందరి ఆలోచనలను దృష్టిలో పెట్టుకుని తర్వాత మెజిస్ట్రేషియల్ ఎంక్వయిరీ చేయడం జరుగుతుంది. మీరు చెప్పిన విషయాలన్నిటినీ దృష్టిలో పెట్టుకుని ఎక్సైజ్ అధికారులపై తగిన విధంగా, చట్ట ప్రకారం వెంటనే చర్య తీసుకుంటామని సభకు తెలియజేస్తున్నాను. నేను చెప్పేదానికి కూడా మీరు ఆగకపోతే ఎలాగండీ. ఆలస్యం అనుకుంటే ఎలా? కేసు తీసేస్తారా లేదా అనేది మీరే. ఆ తర్వాత మీరు , మేము కేసు పెడితే పెట్టామంటారు, పెట్టకపోతే పెట్టలేదంటారు. పెట్టమనేదీ మీరే, తీసి వేయమనేదీ మీరే. నేను చెప్పడానికి ముందే చెప్పడం ఆలస్యం చేశామని అనుకుంటున్నారు. ఏమి చేద్దాం చెప్పండి. రైట్. ఇంకా ఇంకో విషయంలో డిబేట్ కొనసాగుతుంది. నేను అప్పుడు అవకాశం తీసుకుని సభ్యులకు నా తరపునుంచి విషయం తెలిపేందుకు ప్రయత్నం చేస్తాను. కానీ ఈ విషయంలో ఈ పిడి యాక్టు అంటే ఇప్పుడు ప్రభుత్వం అధికారులపై దెబ్బకొట్టింది. వారు ఆవేశం, ఆవేదనతో ఉన్నారు. అందరూ జమయ్యారు. జరిగినటువంటి సంఘటనపై ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వ యాక్టు ప్రకారం చట్ట పరంగా యాక్టు చేయాలా లేదా? చేయకపోతే మీరేమంటారు ప్రభుత్వం విఫలమైంది అంటారు. అయినప్పటికీ జనరస్ చూపిస్తామని అంటున్నారు కాబట్టి, పిడి యాక్టు విషయంలో అక్కడ జరిగిన దానిని దృష్టిలో పెట్టుకుని , అనేక కేసులను, ఎలక్ట్రిసిటీ కేసులను తీసివేయండి, అక్కడి కేసులను పరిశీలిస్తామని సభకు తెలియజేస్తున్నాను.

డా. ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, దయచేసి అవతలి సభ్యులు కొంత మంది మాట్లాడారు.

ఛైర్మన్ : ఇప్పటికే సమయం మధ్యాహ్నం 1.30 గంటలు అయింది. హౌస్‌ను 1.30 తర్వాత కంటిన్యూ చేయాలంటే హౌస్‌లో అందరూ అగ్రీ కావాలి. భోజనానికి టైం అయిందని అంటున్నారు.
మీకు ఒక గంట సమయం కావాలంటున్నారు.

డా. ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు గౌరవ సభ్యులు శైలజానాథ్ గారు మాట్లాడింది చూస్తూ ఉంటే అది ఈ ప్రభుత్వం కన్ఫెషనల్ స్టేట్‌మెంట్‌లాగా ఉంది. ఈ హత్య మేమే చేశాము. ఏదో అతను చెడ్డవాడు అన్నట్లు మాట్లాడుతున్నారు. ఆ స్టేట్‌మెంట్ మొత్తం ........

ఛైర్మన్ : ఇప్పుడు 1.30 గంటల సమయం అయింది. అందరూ భోజనాల టైం అయింది అంటున్నారు. మీరు ఒక్క నిమిషంలో పూర్తి చేయాలండీ. మీరు ఒక గంట సమయం కావాలంటున్నారు.

డా. ఎన్. జనార్దన రెడ్డి : నన్ను మాట్లాడమని చెప్పారు. వెంటనే ఒక్క నిమిషంలో పూర్తి చేయాలంటున్నారు. కూర్చోమంటున్నారు.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు సమయం 1.30 గంటలు అయింది. వారు 1 గంట మాట్లాడతాను అంటున్నారు. ఇంకా కొందరు మాట్లాడతామంటారు. అంటే 3.00 గంటలవరకు సభను కంటిన్యూ చేయవలసి ఉంటుంది. తర్వాత నేను సమాధానం చెప్పాలి కదా.

( అంతరాయం )

మ.1.30

ఛైర్మన్: జనార్దనరెడ్డిగారు ఒక మాట వినండి, ఈ హౌస్ వినే మూడ్ లేదు మీకు న్యాయం జరగదని అనుకుంటాను నేను. కంటిన్యూ చేయాలంటే హౌస్ అగ్రి అయితే కంటిన్యూ చేస్తాము. మీకు గంట ఇవ్వడానికి నాకు అభ్యంతరం లేదు. కాని ఎవరు మూడ్‌లో లేరు, మీకు న్యాయం జరగదు. రేపు అయినా మీకు గంట టైము ఇస్తాము, మీకు జవాబు కావాలి, ఈ విషయం మీరు అర్థం చేసుకోండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇంకా మాట్లాడవలసినటువంటి వాళ్లు చాలా మంది ఉన్నారు. జనార్దనరెడ్డిగారు ఒక గంట కావాలని అన్నారు, మంత్రిగారు కూడా సమాధానం చెప్పవలసియున్నది. వారి సమాధానం కూడా వినాలి. ఇంతకు ముందే 1.30 ఎడ్జెర్న్ చేయమనే మాట స్పీకర్‌గారితో మనవి చేశాము. ఢిల్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీమతి షీలాదీక్షత్‌గారికి లంచ్ హోస్టు చేయడానికి ఏర్పాటు చేసుకొని పిలవడం జరిగింది. ఇది ప్రీ అరేంజ్డు ప్రోగ్రాము, 1.30కి ఎడ్జెర్న్ చేయమని కోరాము. రేపు మీరు మాట్లాడండి, మేము మిమ్ములను మాట్లాడనీయకుండా ఉడడం కాదు, 1.30 ఎడ్జెర్న్ చేయండి, రేపు కంటిన్యూ చేయండి.

CHAIRMAN: The House is adjourned to meet at 8.30 a.m., tomorrow Friday, the 25th February, 2005.

{Then the House adjourned at 1.33 p.m., to meet again at 8.30 a.m., tomorrow Friday, the 25th February, 2005}